ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం, 18 4-00
(100 అం, 12 నెలలు ,, 3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

Regd: A-394

ఉదయం న్యూస్ పేపర్ రీడర్స్ ఫైల్ కాపీ
110000

ఉచితం! 1961 టాగూర్ డైరీలను ఉచితం!!
కొనే ప్రతివారికి, మా ద్విపర్ణ క్యాలెండరు ఉచితంగా లభిస్తుంది
3 సైజులలో లభింప గలవు ప్రీమియర్ రు 2-25, బాడియం రు 1-40, పాకెట్ రు 1 25
లోకున ఎంపించే ఆర్డర్లపై మంచి కమిషన్ ఇవ్వబడుతుంది
టాగూర్ పబ్లిషింగ్ హౌస్
కాచిగూడ స్టేషను రోడ్, హైదరాబాద్
ఫోన్ 34212 తంతి పబ్లిషర్స్

సంపుటి: 1 సంచిక: 92 :: సికిందరాబాద్, 1-1-1961 ఆదివారం :: 8 పేజీలు: 10 నయాపైసలు

వ్యవసాయక దేశ పరిపుష్టికి నీటి వనరులు ప్రాణాధారాలు

వాటితోపాటు పరిశ్రమల అభివృద్ధికి కూడ ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఉద్ఘాటన

సాగు భూమిని గురించి శ్రీ వెంకటరామన్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 31

వ్యవసాయాధారకమైన దేశంలో వర్షాధారంతోపాటు, నీటి వనరుల సమగ్రాభివృద్ధి అత్యావశ్యకం. భారతదేశపారిశ్రామిక సంపదలో ప్రాంతీయంగా పెద్దపెద్దతేడాలుండడం సమర్థనీయంకాదు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంగా ఎక్కువ పరిశ్రమలను కేటాయించవలసిందని కేంద్రానికి నచ్చజెబుతున్నా'' మని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారతీయ ఇంజనీర్ల సంస్థ ఆంధ్రశాఖ 28 వ వార్షిక మహాసభలు ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విధంగా అన్నారు.

'భారత ప్రభుత్వం కూడ పారిశ్రామికంగా ప్రాంతీయ హెచ్చు తగ్గులను సంస్కరించాలని నిశ్చయించింది. హైదరాబాదు పరిసరాలలో పారిశ్రామిక విద్యుత్పరికరాల కర్మాగారానికి తీసికొన్న స్థలాలను చూడ్డానికి నివుల్ల సంఘాన్ని ఆహ్వానించాము. ఇతర వున్న శీతోష్ణ పరిస్థితి, ఇతర కారణాల దృష్ట్యా ఈ పరిశ్రమ ఇక్కడే నెలకొంటుందని భావించ[illegible]నని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఈ సంస్థకు నూతన సంవత్సరాన అధ్యక్షులుగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ నీటివనరుల శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ ఈ రాత్రి సమావేశానికి అధ్యక్షత వహించారు.

సభారంభంలో రిటైర్డు ఇంజనీరు శ్రీ డి. వి. రావు స్వాగతం తెలుపుతూ ఇంజనీరులను మరింత గౌరవ ప్రదంగా చూడాలని పాలనాధికారులుగాతీర్చుకోవాలనినువిదేశాలలో శిక్షణకు ఎక్కువ మందిని పంపుతూండాలని సూచించారు. "దేశ భవిష్యత్తును రూపొందించవలసిన యువక ఇంజనీర్లకు విదేశాలలో లభ్యమయ్యే ఆధునిక ఉన్నత శిక్షణాలన్ని లభింపజేయా" లని శ్రీరావు వివరించారు.

శ్రీ డి. వి. రావు "దేశంలో నీటి వనరులను మరింత శాస్త్రీయంగా నిర్మించాలి. ఉన్న వనరుల అభివృద్ధి, కొత్తవనరుల నిర్మాణం ఒకే మార్గాల ప్రకారం జరగా"లని సూచించారు.

విదేశాలలో శిక్షణకు షరతులు విధించాలి

ముఖ్య మంత్రి తమ ప్రారంభోపన్యాసంలో శ్రీ రావుచేసిన సూచనలను ప్రస్తావించి–పాలనా సంస్కరణల సంఘ నివేదిక దృష్ట్యా ఇంజనీరులను పాలనాధికారులుగా వినియోగించడం భావ్యంకాదని అభిప్రాయపడుతున్నామన్నారు. ఇంజనీర్లు అసాంకేతిక శాఖాధికారులుగానే ఎక్కువ పేరవేయగలరని, పాలనాధికారులు మరింత చురుకుగా పనిచేస్తే ఖర్చు లలో పొదుపు జరుగుతుందనికూడా ముఖ్యమంత్రి వివరించారు.

"విదేశాలకు పంపే ఇంజనీర్లు సకల పదుపాయాలూ ప్రభుత్వం నుంచి పొందిన తర్వాత తిరిగివచ్చి, కొద్ది కాలానికే వుద్యోగ విరమణ చేస్తున్నారు. మరికొందరు దీర్ఘ సెలవులమీద వెళుతున్నారు. అందువల్ల దేశానికి ప్రభుత్వపరంగా ఉపయోగపడడంలేదు. యీ స్థితిని సంస్కరించడానికి విదేశాలకు పంపే ప్రతి ఇంజనీరూ కనీసం 5 సంవత్సరాలైనా ప్రభుత్వోద్యోగం చేయాలనే నిబంధనలు విధించాలని ఆలోచిస్తు"న్నట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ 'ఏటేటా ఎక్కువమందిని విదేశాలకు పంపాలనే ప్రయత్నిస్తున్నాము. అయితే, రెండు, మూడేళ్ళ సర్వీసుమాత్రమే గలవారిని గాక, పదేళ్ళవరకు అనుభవం గలవారిని విదేశాలకు శిక్షణార్థం పంపడం మంచిదని భావిస్తున్నా"మన్నారు.

శ్రీ సంజీవయ్య "సామాన్య మానవుల జీవితాన్ని స్వయంపోషకం, సుఖవంతం చేయడానికి ప్రయత్నించ వలసిన బాధ్యత సామాన్య పౌరుల మీద కూడా వుంది. స్వాతంత్ర్యానంతరం ఇది అందరి బాధ్యతా అయింది. నీటివనరులను ఎక్కువ చేయడం ద్వారా ప్రభుత్వం, ఇంజనీర్లు; వ్యవసాయోత్పత్తులను పెంచడం ద్వారా రైతులు దేశంలోని పేదరికాన్ని పారద్రోలా"లని కూడా ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగారంభంలో ఈ ఇంజనీర్ల సంస్థ గతంలో నిర్వర్తించిన పాత్రను ప్రశంసించి, భవిష్యత్తులో మరింత దేశసేవ చేయగలదని ఆశించారు.

లావోస్‌పై ఐక్యశ్రద్ధ

అధికార్లతో సమాలోచనలు

వాషింగ్టన్, డిసెంబరు 31

అధ్యక్షుడు ఐసన్‌హోవర్ నేడు విదేశాంగ శాఖ రక్షణ శాఖల ఉన్నతధికార్లను వైట్ హౌస్‌లో సమావేశపరచి లావోస్ పరిస్థితి గురించి చర్చించారు.

అధ్యక్షులు లావోస్ పరిస్థితిని గురించి ఎప్పటికప్పుడు ఆ రెండు శాఖల ఉద్యోగులను, పంచమాంగ దళం ద్వారాను వర్తమానాలు అడిగి తెలుసు కుంటున్నారని వైట్ హౌస్ కార్యదర్శి శ్రీ జేమ్సు హాగర్టి తెలియజేశారు.

లావోస్ గురించి అధ్యక్షుడు చూపే శ్రద్ధను బట్టి అక్కడి పరిస్థితి ఎట్లావున్నది అర్థం చేసుకోవచ్చు. దాన్ని గురించి వేరే ప్రత్యేకంగా చెప్పనక్కర లేదని శ్రీ హాగర్టీ అన్నారు.

కేంద్ర లావోస్‌లో కమ్యూనిస్టుల్ల దాడి

వియన్‌టియేన్, లావోస్, డిసెంబర్ 31

ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు దళాలు అయుధాలతో కేంద్ర లావోస్ పాంతంపై దాడి చేసినట్లు లావోస్ ప్రభుత్వం రేడియో ద్వారా వెల్లడించింది.

తిరుగుబాటుదార్లకు రష్యా తోడ్పాటు

సైగాన్, డిసెంబరు 31

పథెట్‌లావో తిరుగుబాటుదార్లకు తోడ్పడేందుకురష్యన్ యుద్ధసామగ్రి, కమ్యూనిస్టు సైనికులను విమానాల్లో చేరవేస్తున్న ఉత్తర వియత్నాం విమాన కేంద్రాల రక్షణకు తీవ్ర చర్యలు తీసుకోవాలని త్రైరాజ్య సంస్థకు వియత్నాం రాయబారవర్గం విజ్ఞప్తి చేసింది.

వియత్‌మాన్ సైనిక దళాధిపతి ట్రాన్‌హుడక్‌ను వియన్‌టైన్ సమీపంలో లావోస్‌సైన్యాలుపట్టుకొన్నట్లు వియన్‌టియేన్ రేడియో చేసిన ప్రకటనను యీ రాయబార వర్గంవారు ఉదహరించారు.

రష్యా యుద్ధసామగ్రిని ఉపయోగించేందుకు హానోయ్‌నుంచి, ఒక సోవియట్ విమానంలో యీ అధికారిని పంపినట్లు. అతనితోపాటు మరో 60 మందికూడా వచ్చినట్లు ఆ ప్రకటనలో అన్నారు.

ఆస్తి వివరాల వెల్లడికి శ్రీ అల్లూరికి అభ్యంతరం లేదు

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 'సవాల్‌కు' పబ్లిక్‌వర్క్సు మంత్రి సమాధానం

హైదరాబాదు, డిసెంబరు 31

"శ్రీ సుబ్బారెడ్డి సవాలును అంగీకరించి 1952 వ సంవత్సరం లగాయతునా ఆస్తి వివరాలను, నా కుటుంబం లోనివారి ఆస్తి వివరాలను ఒక నిష్పాక్షిక అధికారి పరిశీలనకు నివేదించేందుకు నాకు ఎట్టి అభ్యంతరమూ లేదు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డివారి పట్ల కూడా అదే కొలబద్దను వర్తింపచేసుకుంటారని వారు చేసిన ఆరోపణలను ధృవపరచలేకపోతే పర్యవసానానికి వారు సిద్ధంగా వున్నారని ఆశిస్తున్నాను" అని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, విలేఖరులు మాజీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నెల్లూరునుంచి చేసిన ప్రకటనను, వారి దృష్టికి తేగా చెప్పారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రకటన పూర్తిపాఠం ఇలావుంది: "శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని చూచి జాలి పడుతున్నాను. ఆయన బెదిరిన్న వ్యక్తి. వా ప్రకటనల్లోగాని ప్రసంగాల్లోగాని అయనపేరు వెత్తలేదు. ప్రస్తా[illegible] పత్రికలలో కొన్ని తీవ్రమైన, అసత్యమైన ఆరోపణలు నాపై చేయబడినవి. అవి అసత్యములనినహజంగానేనువెంటనే ప్రకటించాను. ఆ ప్రకటన చూచి శ్రీ సుబ్బారెడ్డి 1952 వ సంవత్సరం నుంచీ నాఆస్తి వివరాలను, నా కుటుంబంలోని వారి ఆస్తి వివరాలనూ వెల్లడించమని సవాల్ చేశారు. స్వయంగా వారి సవాల్‌ను అంగీకరించి ఆస్తి వివరాలను నిష్పాక్షిక అధికార పరిశీలనకు నివేదించడానికి ఎలాంటి జంకూలేదు. ఆ అదే కొలబద్దను శ్రీ సుబ్బారెడ్డి తమకు కూడా వర్తింపచేసుకుంటారని, ఆరోపణలను నిరూపించలేక పోయినప్పుడు రాగల పరిస్థితులకు వారు సంసిద్ధులని ఆశిస్తున్నాను."

శ్రీ సత్యనారాయణ రాజు ఇంకా ఇలా అన్నారు: "సవాళ్లు ప్రతివాళ్లు సమస్యనూ పరిష్కరింపవని నిజమైన హృదయ పరివర్తన కావాలనే శ్రీ రెడ్డి చూపుతుంటే నేను వికిరవిస్తున్నాను. అయితే నేను ఒక ప్రకటన చేసినా, ఒకఉపన్యాసం చేసినా అది ఒకర్ని రెచ్చగొట్టడానికి కాదని అది కేవలం ఆత్మ సమర్థనకే నని ఆంధ్ర మహాజనులకు తెలుసును. అంతేగాదు. నేనావిధంగా ప్రకటించడానికి కారణం నా రాజకీయ శత్రువులు నాపై నిరాధారమైన ఆరోపణలు చేయడమే అనికూడా ఆంధ్ర ప్రజలకు తెలుసును."

లావోస్ సమస్య బారత ప్రభుత్వవైఖరి

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 31

లావోస్‌ను మరో కొరియాగా మార్చి తమ సైనిక లక్ష్యాలను నెరవేర్చుకోడానికి సామ్రాజ్య వాదులు, సీటో రాజ్యాలు చేస్తున్న కుట్రను ఆగ్నేయ ఆసియా సమైక్య సంఘ భారత శాఖ అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ తీవ్రంగా ఖండించింది.

లావోస్‌పై అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటుచేసి, అంతరంగికసమస్యను శాంతియుతంగా పరిష్కరించి; తటస్థ విధానంపై దేశంలో ఐకమత్యాన్ని నెలకొల్పటానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని సమర్థించింది.

కాంగోలో మొబుటూ ప్రాబల్యం తిరుగుముఖం పట్టినట్లే

స్టాన్లేవిల్లీ ప్రభుత్వ విజృంభణ, బెల్జియంలో ప్రభుత్వం పతనమయ్యేస్థితి కారణాలని అంచనా

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 31

దాదాపు మూడునెలలకాలం అవిచ్ఛిన్నంగా సాగిన కల్నల్ మొబుటూ నిరంకుశ పాలనా ప్రాబల్యం తిరుగుముఖం పట్టినట్లేనని రాజకీయ పరిశీలకులు ఉద్ఘాటిస్తున్నారు.

స్టాన్లేవిల్లీలో శ్రీ లుముంబా అనుచరుడు శ్రీ గిజెంగా నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం నానాటికి బలపడుతున్నది. వారి సర్వసేనాని శ్రీ లుండులా పరుసగా మొబుటూ అభిమానులను జయించి, ఎక్కువ భాగాన్ని తమ ప్రభుత్వాధ్వరంలోకి తెస్తున్నారు. కీవూరాష్ట్రం పూర్తిగా వశపడుతుంది. కాంగో కేంద్రాన్ని ధిక్కరించి స్వాతంత్ర్యం ప్రకటించుకున్న కటాంగామీదికి శ్రీలుండులా దండయాత్ర చేస్తున్నారు. బలూబా తగినసహాయంతో పోంజేను ఓడించి ఆ రాష్ట్రంలో బలూబాల ప్రభుత్వం స్థాపించి, తమ కేంద్ర ప్రభుత్వాధ్వర్యాన సమైక్యపరచాలనే ఆశారేఖ కనిపిస్తున్నది.

ఎన్నోసార్లు స్టాన్లేవిల్లీ ప్రభుత్వం పైదెబ్బ తీస్తానని ప్రకటించినా, కల్నల్ మొబుటూకు అది చేతకాలేదు, ఇందుకు కారణం అతనికి ఆయుధాలు, సైన్యాధికారులను నరఫరా చేస్తున్న బెల్జియం-నేరు మంత్రి మండలి పతనమయ్యే పరిస్థితిలో చిక్కుకోవడం కూడా నని అభిజ్ఞులు అంటున్నారు.

మొబుటూ ఆందోళన

ఇదిలా వుండగా తన ప్రాబల్యం తగ్గుతున్నదని శ్రీ మొబుటూ ఆందోళన పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి కూడా. ఆయన తన నివాస గృహం సమీపంలో ఒక చిన్న ఇల్లును నిర్మింపజేశాడు. స్టాన్లేవిల్లీలో సైనిక నిర్బంధంలో వున్న పాట్రిస్ లుముంబాను ఈ ఇంటికి మార్చుతారని వదంతి.

స్టాన్లేవిల్లీలోని సైనికులు శ్రీ లుముంబాపట్ల సుముఖంగా మాట్లాడుతున్నందున, ఆయన్ని అక్కడ వుంచడం తనకు శ్రేయంకాదని మొబుటూ భావిస్తున్నారట. పైగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రముఖులకు శ్రీ లుముంబాను ఎక్కువ వసతి సౌకర్యాలు గల ఈ ఇంటిలో చూపడం మంచిదని మొబుటూ ఈ ఎత్తు వేశారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

భారత-సింహళ సమస్యలపై సంప్రదింపులు

శ్రీమతి సిరిమావో ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 30

భారత సింహళ సమస్యలను గురించి సంప్రదింపులు జరపడానికి భారత ప్రధానిని సంప్రదించి ఒక కార్యక్రమాన్ని రూపొందించాలనుకుంటున్నట్లు సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

భారత దేశంలోని సింహళ హైకమీషనరు ఏర్పాటుచేసిన విందులో ఆమె పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ భారత ప్రధాని తమ దేశానికి వస్తే ఆయనను ఆహ్వానించడానికి తాము సర్వదా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

సంప్రదింపుల విషయమై ఆమె మరోసారి భారతదేశం సందర్శించే అవకాశం ఇప్పట్లో లేదనీ, తాను కేవలం యాత్రకే వచ్చానని ఇందులో ఏ విధమైన రాజకీయ కారణాలు లేవని స్పష్టం చేశారు.

కాంగోలోని ఐక్యరాజ్య సమితి సేనలనుండి తమ దళాలను ఉపసంహరించుకునే విషయాన్ని తాము పునరాలోచిస్తున్నామనీ, కాంగో సమస్యమీద సింహళ విధానం భారత విధానాన్ని పోలివుంటుందనీ ఆమె స్పష్టంచేశారు.

జనవరి 8 నుండి సింహళంలో ప్రతిపక్షాల వారు ఉద్యమం ప్రారంభించ బోతున్న విషయాన్ని ప్రస్తావించగా ఆమె అలాంటి ఉద్యమేమీ జరుగదనే తానాశిస్తున్నానని, ఇదే మంత ఆందోళన పడవలసిన విషయం కాదనీ అన్నారు.

"ఆయన శ్రేయస్సుకోరే ఆస్తి వివరాలు ప్రకటించమన్నా"

శ్రీ అల్లూరి ప్రకటనకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 31

శ్రీ అల్లూరి తనను దయతలచ వలసిన అవసరం లేదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజు ప్రకటనకు సమాధానంగా పేర్కొన్నారు.

'నా మంత్రి పదవి పోయిందని నాకేలాంటి బాధా లేదు, కనుక నేను గాయపడటం అన్న ప్రశ్నే లేదు, అన్నారు శ్రీ సుబ్బారెడ్డి.

తమ ఆస్తి వివరాలను ప్రస్తావిస్తూ శ్రీ సుబ్బారెడ్డి "మా తండ్రి నాకు వదలిపోయిన ఆస్తికన్నా ఇప్పుడు నా ఆస్తి విలువ రూ. 1,20,000 లు తగ్గింది. జాతీయోద్యమంలో చేరింతర్వాత 30 ఎకరాల మాగాణిని నేను విక్రయించుకోవలసి వచ్చింది. శ్రీఅల్లూరిసత్యనారాయణరాజు ఆస్తిని గురించి కొన్ని అపోహలు ఉన్నందువల్ల అనుమానాలను దూరం చేయడానికి తమ ఆస్తి వివరాలను ఆయన ప్రకటిస్తే బాగుంటుందని నేను సూచించాను. ప్రజల సందేహ నివృత్తి కావడానికి, అల్లూరిశ్రేయస్సు దృష్టితోనే నే నీసూచన చేశాను. ఆయన ఆస్తి సంపాదించుకున్నాడని నేను మాటమాత్రమైనా అనలేదు".

"కళాశాలను వదలిపెట్టి జాతీయోద్యమంలో దూకినప్పటినుంచీ నేను కాంగ్రెసువాదినే. ఎప్పటికీ కాంగ్రెసు వాదిగానే ఉంటాను. నేను కాంగ్రెసు వాదిగానే మరణిస్తానని హామీ ఇస్తున్నాను. నా జీవితంలో నేనెన్నడూ పార్టీలు పిరాయించలేదు. అన్నారు శ్రీ సుబ్బారెడ్డిగారు.

తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి రూ. 1000ల జరిమానా

న్యూఢిల్లీ, డిసెంబరు 31

జనాభా లెక్కల సేకరణ అధికారుల తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తారని, నేడు ఇక్కడ విడుదల చేసిన పత్రికాప్రకటన ద్వారా తెలుస్తోంది.

వివరాలు చెప్పకుండా తప్పించుకున్న వారుకూడా శిక్షార్హులని ఆ ప్రకటనలో ఉంది.

అలాగే తప్పుడు సమాచారం సృష్టించిన, తప్పుడు ప్రశ్నలు చేసిన అధికారికి కూడా వెయ్యిరూపాయిల వరకు జరిమానా కాని, 6 నెలలవరకు కారాగారశిక్షకాని విధిస్తారు.

కళావతి హత్యకేసు

ముద్దాయిల విడుదల

సూరత్, డిసెంబరు 31

20 ఏండ్ల దాది కళావతిని హత్య చేసిన నేరానికి నిర్బంధించ బడిన డాక్టర్ నావల్‌రాంను, అతనిభార్యను నేరం రుజువు కాలేదన్న కారణంగా జిల్లా న్యాయమూర్తి శ్రీ జె. యం. షేత్ విడుదల చేశారు. ఈ ముద్దాయి లిద్దరి వయస్సు 57 ఏండ్లు సూరత్‌లో వీరు ప్రముఖ వైద్యుడి.

మహారాష్ట్ర, మైసూరుల కోర్కెలకు మన నీటి వనరులు బలి కారాదు

"కృష్ణా గోదావరీ నదీజలాలలో తమకు పాటాను పెంచాలని మహారాష్ట్ర, మైసూరులు కోరుతున్నందువల్ల; ఆ కోర్కెలు ఫలించి ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల పథకాలు బలి అయ్యే శోచనీయస్థితి ఏర్పడరా"దని ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

"కృష్ణా, గోదావరులు అంతర్రాష్ట్రీయ మహానదులు, అవి వాటి ఉప నదులు మన రాష్ట్రం మధ్యగా జీవనాడుల్లా ప్రవహిస్తున్నాయి. పశ్చిమ కనుమల నుంచి 1,500 లక్షల ఎకరాల మనవుటడుగుల నీటిని మనుకు వస్తున్నాయి. భారతదేశంలో బ్రహ్మపుత్ర తప్ప మిగతా నదులన్నీ కలసి ప్రవహింపజేసే నీటిలో-ఈ రెండు నదుల నీరు 15 శాతం.

"ప్రస్తుతం ఈ నదుల నీటిలో 260 లక్షల ఎకరాల నీటినే ఆంధ్రలో ఉపయోగిస్తున్నాము. ఎగువ నున్న మైసూరు, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌లు, దిగువనున్న ఒరిస్సా కలసి మరొక 150 లక్షల ఎకరాల నీటిని ఉపయోగించుకుంటున్నాయి.

"మిగిలిన740లక్షలఎకరాలనీటిని జలదాహంతో అలమటిస్తున్న మన రాష్ట్రభూములకు మళ్ళించగలిగితే మనం, 160 లక్షల ఎకరాలభూమి కొత్తగా సాగులోకి వస్తుంది."

పోచంపాడ్

"గోదావరిపై పోచంపాడు వద్ద మధ్య తరహా ప్రాజెక్టు నిర్మాణం పని ఆరంభమయింది. ఇందుకు ప్రథమదశలో రూ. 15.25 కోట్లు ఖర్చు అవుతుంది. దాదాపు 3.6లక్షల ఎకరాలు సాగవుతాయి. దీనివల్ల తెలంగాణకెక్కువ లాభం చేకూరుతుంది. ఈ పథకం పూర్తయినప్పుడు తెలంగాణాలోని 5 జిలాలలో మొత్తం 20 లక్షల ఎకరాలు సాగవుతుం"దని శ్రీ వెంకట్రామన్ వివరించారు.

"మానవుని ప్రాథమికావసరం ఆహారం. నాణ్యమైనదిగాలేనిదే ఏ మానవుడూ ఎక్కువకాలం జీవించలేడు. అలాంటి ఆహారోత్పత్తికి నీటి వనరులు ముఖ్యాధారాలు, వర్షపు నీటిని మానవోపయోగానికి నిల్వచేసి, మళ్లించి, ప్రవహింపజేయడమే నీటివనరుల పని, అందునా వరి, గోధుమ, చెఱకువంటి పంటలకు నీటిపనరుల అవసరమెంతటిదో వేరుగా నొక్కి చెప్పవలసిన దేనని శ్రీ వెంకటరామన్ వివరించారు.

"ప్రస్తుతం మన రాష్ట్రంలో సగటున ప్రతివ్యక్తికి కనీసావసరాలకు లోటులేకుండా వుండాలంటే తలకు అరయకరం మాగాణిభూమి వుండాలి. కాని ప్రస్తుతం సాగులో వున్న భూమి దామాషా ప్రకారం తలకు 22 సెంట్లు మాత్రమే. అంటే మనం జనాభా పెరగదని భావించినా మన రాష్ట్రం సేద్యపుభూమిని రెట్టింపు చేయవలసి వుంటుంది. మనకున్న జలాధారాల నన్నిటినీ సక్రమంగా వినియోగించేస్తోమతు లభించినపుడు ఇది సాధ్యమవుతుం"దని శ్రీ వెంకటరామన్ వివరించారు.

ఈ విధంగా నీటివనరులు అభివృద్ధి చేసుకోవడానికి ఒక బృహత్పణాళిక రచించుకోవాలని ఆయన ఉద్బోధించారు. ఆయన ఇంజనీర్ల పవిత్ర బాధ్యతలను, పాలనా విధానాలను గురించి వివరించారు.

అమ్మాన్‌లో 4 గురికి ఉరిశిక్ష

అమ్మాన్, డిసెంబరు 31

గత ఆగస్టులో జోర్డాన్ ప్రధాన మంత్రి కార్యాలయంవద్ద జరిగిన ప్రేలుడులో ప్రధాని, మరో పదకొండు మంది మరణించారు.

ఈ ప్రేలుడుకు కారకులైన వారిని 11 మందికి ఉరిశిక్షలు విధించింది ప్రభుత్వం వారిలో 7గురు తప్పించుకొని జోర్డాన్‌నుంచి పరారయినారు.

మిగిలిన నలుగురిని నేడు అమ్మాన్‌లో ఉరితీశారు.

ఈ ఉరిశిక్షను బహిరంగంగా నడి వీధిలో ప్రజల సమక్షంలో అమలు చేశారు.

మా పోషకులందరకు
శుభప్రదమైన, సంతోషదాయకమైన నూతన సంవత్సరాన్ని ఆకాంక్షిస్తున్నాము
డిఫయన్స్ ఆటొమొబైల్స్, హైదరాబాద్-సికిందరాబాద్
హైదరాబాద్ ఆటొసర్వీస్—సికిందరాబాద్
ప్రొప్రయిటర్స్: చందులాల్ మెహతా అండ్ కో (ప్రయివేట్) లిమిటెడ్
బొంబాయి-4

మా కాంట్రాక్టర్లు, పోషకుల కోరికపై
తగ్గింపు అమ్మకం
14-1-1961 సంక్రాంతివరకు పొడిగించబడింది
త్వరపడండి! వృథాచేయకండి!!
6 1/4 నుంచి 25 శాతంవరకు తగ్గింపు
బనారస్, కంచి, కొల్లెగాల్, ధర్మవరం, బెంగుళూరు, సిల్కు, మైసూరు, కటాన్, షిఫాన్ చీరలు, ఇతర అన్నిరకాల నేత చీరలు,
మీ అభిరుచికి తగినట్లుగా ఆధునిక డిజైన్లలో సరసమైన ధరలకు లభింపగలవు.
బి. వెంకయ్య
కింగ్స్‌వే, (ఫోన్: 6848) సికిందరాబాద్.

శుభాకాంక్షలు

మా పాఠకులకు ప్రకటన కర్తలకు సూతన సంవత్సరం సర్వవిధాలా సంతోషదాయకము సుఖప్రదము అగుగాక

నూతన సంవత్సరంనుంచి ఆంధ్ర మహాజనులకు ఇప్పటి కంటె హెచ్చుగా సేవచేయగలమని ఆశిస్తున్నాము. అరు పేజీలతో సమగ్రమైన వార్తా పత్రికను అందజేసి మీ ఆదరాభిమానాలకు పాత్రమగుచున్నాము.

వ్యవస్థాపకులు
ఆంధ్రభూమి

పంచాంగం

ఆదివారం

1, జనవరి 1961

శ్రీ శార్వరి సం॥ర పుష్యబహుళ పౌర్ణమి తెల్లవారు జామున 4-36 వరకు. ఆరుద్ర పూర్తి. వర్జ్యం పగలు 8.12 మొదలు 4-59 వరకు. అరుద్ర దర్శనం.

ఇంగ్లీషు సంవత్సరాది.

వ్యాపారస్తులకు:- మా రెక్కటు ఐందు.

రైతులకు:- వరిహద్దు వర్దు బాట్లకు ధాన్యం నిల్వ చేయుటకు. వ్యవసాయపు అభివృద్ధులకు అధికారులతో సంప్రదించుటకు మంచిది. నూతన పనులు ప్రారంభించుటకు అనుకూలము కాదు.

మంచి చెడ్డలు :- పుణ్యకార్యాలకు, పెద్దల దర్శనమునకు, నూతన పరిచయాలకు, వినోదకాలక్షేపముకు, మంచిది. గృహముల మార్పులకు, ప్రయాణాలకు, అర్థిక లావాదేవీలకు ప్రతికూలము.

అదృష్ట సంఖ్యలు :- 8-1-0

ఆంధ్రభూమి

ఆదివారం, డిసెంబరు 1, 1961

భారత—సింహళ స్నేహ సంబంధాలు

బ్రిటు బర్మా, అటు సింహళం భారత దేశం పరాధీనంగా వున్న రోజుల్లో కూడా, భారత దేశానికి భౌగోళికంగానే గాక, సంస్కృతికంగా కూడా బాలా సన్నిహితంగా వుంటున్నవి. ఈ రెండు దేశాలకూ భారతీయులు "వలస"వెళ్ళి, ఆ దేశాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేశారు.

బర్మా, సింహళ, భారత దేశాలు ఒకే సామ్రాజ్యంలో వలస దేశాలుగా వున్నందు వల్ల, ఈ మూడు దేశాలూ ఇంచు మించు ఒకే సమయంలో స్వతంత్రం అవడం వల్ల ఈ ప్రభుత్వాల అలోచనలు దాదాపు ఒకేవిధంగా వుంటున్నవి. ఆగ్నేయాసియాలో శాంతి సంరక్షణకు ఈమూడు రాజ్యాల సఖ్యత ఎంతగానో తోడ్పడుతున్నది. మతాధారంగా పాకిస్తాన్ ఏర్పడి వుండని పక్షంలో బర్మా, సింహళ, భారత దేశాలు స్వతంత్ర రాజ్య ప్రతిపత్తితోనే ఒక సమితిగా ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధిని సాధించ గలిగి వుండేవి.

సింహళ-భారత దేశాల సఖ్యత అవిచ్ఛిన్నమైనది. సింహళంలోని భారతీయుల సమస్య అప్పుడప్పుడు అపశృతులు పలికినా, ఈ సఖ్యతకు భంగం కలగలేదు. బర్మా విషయంలోనూ ఇదే పరిస్థితి. కనుకనే బర్మా, సింహళ ప్రధాన మంత్రులు భారత దేశాన్ని స్వదేశంగా గాకపోయినా అత్యంత సన్నిహిత దేశంగా భావిస్తున్నారు.

సింహళం ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే బుద్ధ క్షేత్రాల సందర్శనకే వచ్చినా, ఆమె ఆగమనం వల్ల, ఆమె భారత దేశ పర్యటన వల్ల భారత- సింహళ సంబంధాలు మరింత దృఢమైనవి. సింహళంలోని భారతీయులు ఈ పరిణామాలనుగ్రహించి, గుర్తించి వ్యవహరింప వలసి వుంటుంది. సింహళంలోని భారతీయుల హక్కుల సంరక్షణోద్యమం ఈ రెండు దేశాల స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయరాదు. సింహళ ప్రభుత్వం కూడా కొద్ది సౌకర్యాలు కలిగించినందు వల్ల దేశీయులకు కొంత అసౌకర్యం కలిగినా, ఇరు పక్షాల త్యాగం రెండు దేశాల సమైక్యతకు దోహదం చేయగలదని గ్రహించాలి.

శ్రీమతి సిరిమావో బండారు నాయకే సమర్థురాలు. తన పదవీ కాలంలో సింహళ భారతీయుల సమస్యలను పరిష్కరించ గలననే విశ్వాసం ఆమెకున్నది. భారత రాజధానిలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చేసిన విందులో సింహళ ప్రధాని ప్రసంగం ఆమె కార్యదక్షతకు నిదర్శనం. భారత ప్రధాన మంత్రి చెప్పినట్లు రెండు దేశాల స్నేహ సంబంధాలు, వివిధ సమస్యల పరిష్కారానికి ఈ దేశాలు అవలంబిస్తున్న పద్ధతులు ఇతర ప్రపంచానికి కూడా అనుసరణీయములు.

శ్రీమతి బండారనాయకే నాయకత్వాన సింహళం సిరిసంపదల తోనే గాక, శాంతి సౌఖ్యాలతో విలసిల్ల గలదని, వర్ధిల్ల గలదని భారతీయులు ఆశిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజల స్వాగతం ఈ ఆకాంక్షనే వెల్లడించింది.

ఆదివాసుల కళలూ, వృత్తులూ

రచన
అజిత్ ముఖర్జీ

భారత ఆదివాసుల కళా సంప్రదాయం ఎంతో మనసంపన్నమైనది. యీ నాటికి సజీవంగా వుంటూ ఉత్తమ కళాఖండాలను సమర్పిస్తోంది. వారి కళారీతులుగాక, వారి ఉత్సవాలూ, అల్లవాట్లూ, సమ్మకాలూ, భారత సంప్రదాయానికి ఎంతో సన్నిహితంగా వున్నాయి. చరిత్రకు పూర్వం నుంచీ నేటివరకూ వారు యీ సంప్రదాయాన్ని పోషిస్తూనే వున్నారు. కళారీతుల వైరుధ్యానికి దోహదం కూరుస్తూనే వున్నారు.

భారతీయ సంస్కృతికి ఆదివాసులు చాలా దోహదమే చేశారు. కాని యీనాడు వారు అంటీ అంటనట్టుగా వున్నారంటే, అందుకు కారణం అననుకూల రాజకీయ, సాంఘిక పరిస్థితులే. ఆనాటినుంచీ వారు సన్నిహితంగావుంటూ, దేశపు సాంఘిక మత సిద్ధాంతాలను ప్రభావితం చేస్తూనే వున్నారు. వారి వ్యక్తిత్వం ప్రముఖమైనది. జీవిత లక్ష్యాలు ఒకటే.

సమకాలీన ఆదివాసుల జీవితంలో వైవిధ్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వారి కార్యకలాపాల (మత, సాంఘిక, ఆర్థిక) వారి వృత్తులలోనే గాక, నృత్య, సంగీత, నాటక రూపాలలో కూడా వ్యక్తమవుతూ వుంటాయి. అందువల్ల, ప్రతీ ఆదివాసి, కళాకారుడే గాక, మంచి వృత్తి పనివాడు కూడాను.

వివాహ సందర్భంలోనూ, కువ్వమార్పులకాలంలోనూ, అంత్యక్రియల సందర్భంలోనూ వారుచేసే నృత్యాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి. వారి వస్త్ర వాహనాలలోనూ, పాత్ర సంపత్తులలోనూ కూడా వారికళా తృష్ణ వ్యక్తమవుతుంది. ఆదివాసుల కళలూ, వృత్తులలో ముఖ్యంగా చెప్పుకోదగినవి వస్త్రాల తయారీ, వెదురు, పేము, కొయ్యపని, దంతపు పని, కామువని, వారి కుమ్మరి పరిశ్రమ, లోహపరిశ్రమ, నగల తయారీ పరిమితంగానే కనిపిస్తోంది ఇళ్ళలో వాడుకునే కంచు సామగ్రికి వాడు ఇతర వృత్తి పనివారిపై ఆధారపడవలసిందే. గ్రామీణుల వాడకానికి తయారు చేసే సామగ్రికీ, ఆదివాసుల వాడకానికి తయారు చేసే సామగ్రికీ రూపాలలో భిన్నత్వం కనిపిస్తుంది.

బెంగాలులో మలులూ, థ్రోక్రాలూ, బీహారులో ఘంగుర్‌గారా, బస్టర్‌లో ఘసియాలూ-అని వ్యవహరించబడే వారి సందర్భంలో పై విషయం స్పష్టంగా నిరూపితమవుతోంది. ఆశ్చర్య కరమైన విషయమేమిటంటే చరిత్రకు పూర్వపు యుగంలో భారత దేశంలో అమలులో వున్న కంచుపోత పద్ధతిని వారిప్పటికీ అనుసరిస్తున్నారు.

ఆదివాసులలో ఉత్పత్తి దారే వాడకందారుకూడాను. కుటుంబంలో ప్రతి ఒక్కరూ వృత్తిపనిలో నిమగ్నమవుతారు. అంటే ఇల్లే ఒక చిన్న కార్ఖానా అన్నమాట. పిన్నలేమి-వృద్ధులేమి అందరూ వారి ఆసక్తులను బట్టి, శక్తి సామర్థ్యాలను బట్టి తలో పనిచేస్తూ వుంటారు. బృంద కృషి ఫలితమే వారు సృష్టించే మూర్తులు.

ఆదివాసుల కళల లక్ష్యం సౌందర్య సృష్టికాదు. పాతకాలపు సంప్రదాయాల హద్దులు దాటరాదని గట్టి నిబంధన. ప్రతీభావనకూ ఒక అర్థం స్థిరపరచబడింది. అందుకే, పక్షుల బొమ్మలు చెక్కబడిన భీల్ ద్వారాలు అంత నిరాడంబరంగా కనిపిస్తాయి.

ఆదివాసుల కళారూపాలలో చాలా భాగం వారి ఆధ్యాత్మికానుభవ ఫలితాలే. వాటి అంతరార్థాలు మనకు స్పష్టంగా అవగాహన కావు.

ఆదివాసులు చెప్పుకునే పురాణగాథలూ, కట్టు కథలూ వారి కళలో ప్రముఖ భాగం. మన గ్రామాల్లో కుమ్మరివారు కుండలపై పెద్దపులులు చెక్కవచ్చు. దానికేమీ అర్థం లేకపోవచ్చు. కాని ఆదివాసి వృత్తి పనివాడు కాండపై పెద్దపులులు చెక్కరంటే దానికి ఆధారం ఒక పురాణగాథో, కట్టు కథో అయి వుంటుంది పశ్చిమ భారత దేశంలో రాణి పరాజ్ ప్రాంతంలో ఆదివాస స్త్రీలు ఎర్రమట్టితో బొమ్మలు చేస్తారు. ఇవి అతి ప్రాచీన కాలం నాటి రూపాలు. యీమధ్య పశ్చిమబెంగాలు హరినారాయణపూర్‌లో కూడా ఇట్టి కళా రూపాలే దొరికాయి. శతాబ్దాలుగా ఆదివాసి కళలు పరిరక్షించబడుతూ వచ్చాయనడానికి ఇది ప్రబల నిదర్శనం. వంశ పారంపర్యంగా ఆ కళా సంప్రదాయాలు ఆదివాస కుటుంబాలకునంక్రమిస్తూ వచ్చాయి

ఆదివాసుల కళానంప్రదాయంలో భారీ యెత్తున ఉత్పత్తి సాగడానికి అవకాశం లేదు. పని నిర్వహించడంలో కాలం ప్రసక్తే లేదు. ఒక పక్షం నేయడానికి అరునెలలు కూడా పట్టవచ్చు. అయినా, ఆదివాసి చేత పని వారిని (చాలా మంది స్త్రీలే) ఇదేమీ బాధించదు.

భారత దేశంలో ప్రాచీన కాలంలో వాడుకలో వున్న అకర్షణీయమైన వస్త్రాల రకాలను యీ నాటికి తోడాలూ, బోండాలూ, నవరలూ, గోడాబారూ, నాగాలూ ఉత్పత్తి చేస్తూనే ఉన్నారు. తెలుపు, ఎరుపు, నలుపు, ఆకుపచ్చ వంటి స్వచ్ఛమైన రంగు లంటే నాగాలకు ప్రీతి.

భర్హత్, సాంచీ, పోధ్‌గయ, భజ, కార్లే, అజంతా, ఖజూరహో మొదలైన శిల్పాలలో, నేటి ఆదివాసుల (భీలుల, మురియాల, గోండాలూ, బైగాలూ) కళా రూపాల ప్రకృతులను రేఖా మాత్రంగా నైనా కనిపిస్తాయి. వీరంతా అనాదిగా ఆ ప్రాంతాలలోనే నివసించేవారు. మరియాలు నిర్మించిన దేవాలయ ద్వారాలకూ, భర్హూట్ సాంచీస్థూపాలద్వారాలకూ సామ్యం వుండడం గమనార్హం.

మనం ఏనాడో పోగొట్టుకొని విన్నరించిన కళా సంపదను ఆదివాసులు ఈనాటికి భద్ర పరచుకుని పోషిస్తున్నారు. ఇంత అద్భుతమైన ఆదివాస కళా సంపద ఈనాటికీ అజ్ఞాతంగానే వుండి పోయింది. మనుష్య శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపి, ఎన్నో కొత్త విషయాలు ప్రకటిస్తున్నారు. వారి కళా వైవుణ్యం పని వాడితనాలను గురించి కూడా ఇంకా ఎంతో తెలుసుకోవలసి వుంది.

శాసనసభల్లో ప్రజా సోషలిస్టులు

రాబోయేఎన్నికలలో రెండింతలు కాగలదని ఆశాభావం

భువనేశ్వర్, డిసెంబర్ 31

రాబోయే ఎన్నికలలో, రాష్ట్ర శాసనసభలలోను, పార్లమెంటులోను ప్రజా సోషలిస్టు పార్టీ బలం రెండింతలు కాగలదనే ఆశాభావాన్ని పార్టీ కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే నిన్న ఇక్కడ వెల్లడించారు.

నిన్నటినుంచీ ఇక్కడ యీ పార్టీ మహాసభ ప్రారంభమయింది. ఇది మూడు రోజులు జరుగుతుంది. పార్టీ కార్యకలాపాలను సమీక్ష చేస్తూ శ్రీ గోరే పైవిధంగా అన్నారు.

లంచగొండి గుమస్తా అరెస్టు

గుంటూరు, డిసెంబరు 30

గుంటూరు శాశ్వత రహదార్ల ఇనస్పెక్టరు కార్యాలయం గుమాస్తా, ఒక కూలీదగ్గరనుండి 5 రూపాయలు లంచం పుచ్చుకుంటూండగా గత వారం ప్రత్యేక పోలీసులు పట్టుకున్నారు.

చతుర్విధ పురుషార్థాలు అభ్యుదయ హ్యూమనిజం

జనసంఘం లక్ష్యాలు

లక్నో, డిసెంబరు 31

చతుర్విధ పురుషార్థాలపై ఆధారపడిన అర్థిక విధానం ప్రాతి పదికగా అభ్యుదయ హ్యూమనిజాన్ని సాధించడమే తమ లక్ష్యమని జన సంఘ కార్యవర్గం నిన్న, తనఅర్థిక విధానం మీద చేసిన తీర్మానంలో పేర్కొన్నది. భారత పౌరులందరికీ కనీస జీవిత ప్రమాణంతో ఉద్యోగ హామీ ఉండాలన్నారు.

కేంద్రీకరణ ద్వారా ఉత్పత్తి పెంచాలనీ, కేంద్రీకృత ఉత్పత్తిని మాత్రం కొన్ని ప్రాథమిక దేశ రక్షణ పరిశ్రమలలో సాగించాలనీ కూడా వారి తీర్మానంలో ఉదహరించారు.

నాగతిరుగుబాటు నాయకుడు ఫిజో

మైకేల్‌స్కాట్- నెహ్రూ సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబరు 31

బ్రిటిష్ మత గురువు శ్రీ మైకేల్ స్కాట్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని 30 నిమిషాలు సంప్రతించారు.

ప్రస్తుతం లండన్‌లో ఉన్న నాగా తిరుగుబాటు నాయకుడు ఫిజో మరుంటి, నాగా ప్రాంతంలోని పరిస్థితిని గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్‌లో మైకేల్‌స్కాట్‌గృహంలో నాగా తిరుగుబాటు నాయకుడు ఫిజో నివశిస్తున్నారు.

సాహిత్య సార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

కవి సార్వభౌమ, కళాప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి దివి కేగడంతో ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఒక మహోజ్వల శకం సమాప్తమైంది. తొంభై నాలుగు సంవత్సరాలు జీవించి రెండు వందల పాతిక సద్గ్రంథాలను ఆంధ్ర సరస్వతికి సమర్పించారంటే వారి భావ సంపద, భాషా సంపద, రచనాశక్తి, సామర్థ్యం అక్షయం అని విదిత మైంది. వారు కవి సార్వభౌములే గాదు; వారు సాహిత్య సార్వభౌములు. రాజ రాజ నరేంద్రునినాటి రాజమహేంద్ర వరాన్ని పునరుద్ధరించినారు.

సృష్టి, స్థితి, లయ శక్తులు మూడింటిని మూర్తీభవింప చేసుకున్న వారు శ్రీ పాద కృష్ణ మూర్తి శాస్త్రి గారు. భారతం, భాగవతం, రామాయణం మన సంస్కృతిని, సంప్రదాయాన్ని తీర్చి దిద్దిన మహర్గ్రంథాలు. ఆంధ్ర మహా భారతం మూడు చేతుల మీద పూర్తి అయితే ఈ మూడు గ్రంథాలు ఒక్క చేతి మీదుగా మనకు లభించడం మన అదృష్టం.

శ్రీ శాస్త్రి గారు ముక్కోపి అనికొందరంటారు. అందువల్లనే కావచ్చును. వారి రచన అంత నిశితంగా వుంటుంది. పంచ పాండవుల స్వభావాలు కృష్ణ మూర్తి శాస్త్రి గారిలో గూడు కట్టుకొని వున్నవి; వారి ప్రతిభ, పాండిత్యం గురించి వ్రాయటమే కాదు, వ్రాయసంకల్పించడం సాహసం. వారిని ఆస్థాన కవిగా ఎన్నిక చేసిన ఆంధ్ర ప్రభుత్వం వారిని గౌరవించలేదు. ప్రభుత్వం కొంత గౌరవాన్ని ఆర్జించుకున్నది. శ్రీ వెంకటశాస్త్రి గారి అనంతరం ఆ పదవిని స్వీకరించడానికి అంగీకరించడంలో వారి "హృదయ వైశాల్యం" వ్యక్తమైంది.

శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి గారు ధన్యజీవులు. వారు గ్రంథ కర్త గాక, గ్రంథాలయ కర్త. రెండు వందలకు పైబడియున్న వారి గ్రంథాలే ఒక చక్కని గ్రంథాలయం. ఆంధ్ర ప్రభుత్వ ఆస్థాన కవికి స్మారక చిహ్నం ఏర్పాటు సు ఆలోచింపవచ్చును. కొందరుప్రముఖులు అప్పుడే కొన్ని సూచనలు చేశారు. రాజ మహేంద్రవరంలోని వారి నివాసాన్ని స్వాధీనం చేసుకొని, కృష్ణమూర్తి శాస్త్రి గారికి స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి గారు జీవించి యుండగా పొందని గౌరవంసమ్మానంలేదు.

వారికికనకాభిషేకం జరిగింది. వారికి గండపెండేరం తొడిగారు. గజారోహణోత్సవం చేశారు. వారికి తగ్గ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం సులభం గాదు. ఏది సముచితమైన స్మారక చిహ్నం అని నిర్ణయించడం అంత సులభం గాదు. ప్రభుత్వ ప్రతినిధులు రాజకీయ వేత్తలు గాక, సాహిత్య వేత్తలు విచారించి సముచితమైన స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయవలసి వుంటుంది.

"ఆస్థాన కవి అస్తమయం" వల్ల ఏర్పడిన లోటు తీరదు. ప్రభుత్వం మరొకర్ని ఆస్థాన కవిగా నియమించ వచ్చును. కాని ఆంధ్రసాహిత్య ప్రపంచం కృష్ణ మూర్తి శాస్త్రి గారు దివి కేగడం వల్ల వెలితిపడింది. అది భర్తీ కాదు. కాదని నిస్పృహ చెందడం వారిని గౌరవించడం గాదు. అందుకు విచారణ చేయడం అందరివిధి.

బెల్జియం సమ్మెలో కొత్త పరిణామాలు

కార్మికులకూ పోలీసులకూ ఘర్షణ

బ్రస్సెల్స్, డిసెంబరు 31

నిన్న సమ్మె పరిస్థితిలో కొత్తగా మళ్ళీ దౌర్జన్యాలు చెలరేగాయి. ఉద్యోగస్థులైన సమ్మెదార్లు పోలీసులపై రాళ్ళు రువ్వారు. ఈ ధాటికి తట్టుకోలేక పోలీసులు ఖైదీలను విడిపించవలసి వచ్చింది. పోలీసులు ఆత్మసంరక్షణార్థం ఒక దుకాణంలోకి పరుగెత్తిపోయారు.

పోలీసులు గాలిలోకి తుపాకులు ప్రేల్చినట్లుగా తెలుస్తున్నది.

ఒక పోలీసు ముఖంపై రక్తం కారుతుండగా ఒక హోటలులోకి పారిపోయాడు. అతనిని తరువాత ఆస్పత్రికి చేర్చారు. 11 రోజుల నుంచీ సాగుతున్న సమ్మెలో ఇదే మొదటి సంఘటన. ఒక స్త్రీకూడా గాయపడింది.

విమాన నర్సిను నిర్వహణ భవనంవద్ద వీధిపోరాటం జరిగింది. వేలాది ప్రదర్శకులపై పోలీసులు అగ్నిమాపక యంత్రాలను ప్రయోగించారు.

మాన్స్‌లో 2500 మంది ప్రదర్శకులు రైల్వే స్టేషనునుంచి ప్రదర్శన ప్రారంభించారు.

ప్రతిపక్ష సోషలిస్టు పార్టీ కార్యాలయంవద్ద వందలాది సమ్మెదార్లు గుమిగూడారు. బొడయిన్‌రాజు కాథలిక్ లిబరల్ ప్రభుత్వంలో సంప్రతింపులు ప్రారంభించిన సమయంలోనే యీ సంఘటన జరిగింది.

విరుద్ధ ప్రకటనలు

కొన్నికొన్ని పరిశ్రమలలో సమ్మెలు విరమించుకొని, కార్మికులు పనిలోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలలో అన్నారు. సోషలిస్టులు సమ్మె ఇంకా ప్రబలుతున్నదంటున్నారు. నిన్న 15 వేలమంది సమ్మెదార్లు బ్రస్సెల్స్‌నగర వీధులనుండా యీలలువేస్తూ, కార్లను బోల్తావడేస్తూ, కిటికీలు బద్దలుకొడుతూ ప్రభుత్వాన్ని రాజీనామా చేయమని నినాదాలిస్తూ సాగిపోయారు.

దక్షిణ ప్రాంతంలో ఉన్న గనులు, ఉక్కు కర్మాగారాలు, ఫాక్టరీలు మొదలైన వాటిల్లో సమ్మె పూర్తిగా సాగుతున్నది. నిన్న సమ్మెదార్లు, పనిలోకి పోయేవారిని అడ్డగించి, రాకపోకల సౌకర్యాలను విచ్ఛిన్నం చేశారు.

సైనిక శాసనం

ప్రభుత్వ పొదుపు ఉద్యమానికి వ్యతిరేకంగా సోషలిస్టులు లేవదీసిన ఉద్యమం కమ్యూనిస్టు రహస్య కేంద్రాల నుంచి ప్రారంభమైనదని ప్రధాని అన్నారు. ప్రభుత్వం యీ ఆందోళనకు లొంగిపోయి తొలగిపోదన్నారు.

ప్రభుత్వం రాజు తిరిగిరావాలనీ కోరనూలేదు, వారు పదవినందుకు వ్యతిరేకించనూలేదు అని కూడా ప్రధాని అన్నారు. సైనిక శాసనాన్ని ప్రకటించే విషయమై ప్రశ్నించగా, బెల్జియం శాసనాలప్రకారం అది అసంభవమన్నారు.

బ్రస్సెల్స్‌కు పశ్చిమంగా 50 మైళ్ళ దూరంలో ఉన్న చార్లెరాయవద్ద 20 వేలమంది ప్రదర్శనలు చేశారు.

దేశమంతటా మంగళవారంనాడు సాధారణసమ్మెను ఏర్పాటు చేయమని కమ్యూనిస్టుపార్టీ సోషలిస్టులను కోరింది. అనాడు పార్లమెంటు సమావేశమవుతుంది. నిన్న కాల్పులలో చనిపోయిన వాన్‌డెర్ స్ట్రాఫెనుకు సానుభూతిగా దేశమంతటా ఒక నిమిషం మౌనంగా ఉండాలన్నారు.

30 ఏళ్ళ రాజు బాడోయిన్, డోనా ఫాబియోలాల వివాహాన్ని వార్తా చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఒక సినిమా హాలుపై సమ్మెదార్లు రాళ్ళురువ్వారు. పోలీసులు గాలిలోకి తుపాకులు ప్రేల్చారు.

అంతకుపూర్వం అనగా యీ సంఘటనలకు క్రితంరోజున ఒక వీధి బస్సుపై తుపాకుగుండ్లు ప్రేల్చారు. ఇది ఎవరు చేసిందీ తెలియదు. బస్సుకు ప్రక్కగా రెండు గుండు రంధ్రాలయినవి.

మరో బస్సుమీద రాళ్ళురువ్వారు. ఒక విద్యుత్ యంత్రం పని ప్రారంభించగా సమ్మెదార్లు దానిపై దాడి చేసి గలాటా చేశారు. విద్యుత్ యంత్రాగారం కిటికీలు బద్దలుకొట్టారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి ప్రదర్శకులను చెదరకొట్టారు.

ట్రాంబేలో మరొక అణుశక్తి కేంద్రం

:(o):

ప్రధానిచే ప్రారంభోత్సవం

బొంబాయి, డిసెంబరు 31

ట్రాంబే సమీపాన భారత ప్రభుత్వం నిర్మించిన "అప్సర" కంటేడుగా, కెనడా ప్రభుత్వ సహాయంతో నిర్మించిన మరొక అణుశక్తి కేంద్రానికి జనవరి 16 వ తేదీన ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

జనవరి 19 వ తేదీన లక్ష్యరాజ్య సమితి తాలూకా విజ్ఞాన శాస్త్ర సలహా సంఘం, ఉన్నత కార్యదర్శి శ్రీదాగ్ హామర్ షెల్డు అధ్యక్షతను ఇక్కడ సమావేశమౌతుంది.

తర్వాత రెండు రోజులు అణుశక్తిపై అంతర్జాతీయ శాస్త్ర వేత్తల సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో కెనడా, ఫ్రాన్సు, రష్యా, అమెరికా, బ్రిటన్‌ల శాస్త్రజ్ఞులు ప్రత్యేక వ్యాసాలు చదువుతారు.

లావోస్ ప్రాంతంపై కమ్యూనిస్టుల విజృంభణ

పారిస్, డిసెంబరు 31

ఉత్తరవుయన్నా కమ్యూనిస్టు సైన్యాల దళాలు అనేకం లావోస్ ప్రాంతంపై దాడిచేసినట్లు వియన్‌టియేన్ రేడియో ప్రతి అరగంటకు ప్రసారాలు చేస్తున్నట్లు నిన్నరాత్రి ఫ్రెంచి రేడియో వ్యాఖ్యానించింది.

తమకున్న సైన్యాన్నిటిని ఆప్రాంతానికి కమ్యూనిస్టులు తరలించినట్లు, లావోస్ ఏకీకృతను కాపాడేందుకు సైన్యరాజ్యాలన్నీ సహకరించాలని లావోస్ ప్రభుత్వం సజ్జపై చేయనున్నట్లు వియన్‌జుయేన్ రేడియో ప్రసారాలలో అన్నారు.

అత్యంత గాఢతరమైన సింహళ భారత మైత్రి

ప్రపంచశాంతికి దోహదకారి కాగలదని ఉభయ దేశాల ప్రధానుల ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 30

సింహళ, భారత దేశాలమధ్య అనుస్రుతంగా వస్తున్న సాంస్కృతిక తదితర సంబంధాల ప్రాధాన్యాన్ని ఉభయదేశాల ప్రధాన మంత్రులు నేడు నొక్కి చెప్పారు. యీ సంబంధాలు మరింత దృఢతరం అయి, ఉభయ దేశాల బాంధవ్యాన్ని మరింత సన్నిహితం చేయడంతో పాటు అంతర్జాతీయ సమన్వయ పరిష్కారానికి, ప్రపంచ శాంతికి దోహదకారి కాగలవని వారాశించారు.

సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకేగౌరవార్థం భారత ప్రధాని రాష్ట్రపతి భవనంలో నేడు జరిపిన విందులో వీరీ విషయాలను పేర్కొన్నారు.

యీ విందుకు శ్రీమతి బండారనాయకే కూతుర్లిద్దరు సునేత్ర, చంద్రికలతోబాటు 75 మంది ప్రముఖులు హాజరైనారు. వీరిలో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, కామన్వెల్తు సంబంధాల బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ డంకన్ సాండిస్, శ్రీమతి ఇందిరా గాంధి, రక్షణమంత్రి కృష్ణమేనన్ ప్రభృతులున్నారు.

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో శ్రీమతి బండారనాయకేకు సింహళ ప్రధానమంత్రిగానే కాక భారత ప్రజలకు సన్నిహితుడైన శ్రీ బండారనాయకే పతిగా కూడా స్వాగతం చెప్పారు. భారత దేశం నుండి సింహళానికి వ్యాపించిన బుద్ధుని బోధనలను పేర్కొంటూ ప్రధానమంత్రి ఉభయ దేశాలమైత్రి ఎంత గాఢతరమైందో వివరించారు.

హైదరాబాదు, డిసెంబరు 30

ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని, వెనుకబడ్డ తరగతుల కేటాయింపులను హర్షించి నందు కు అభినందిస్తూ తీర్మానించింది.

బందిపోటు దొంగ లఖన్ అంతం

పోలీసులకు అతని ముఠాకు జరిగిన ఘర్షణలో ఒక అధికారికూడా మరణం

భోపాల్, డిసెంబరు 31

మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ ప్రాంతాలలో తన బందిపోటు దుశ్చర్యలతో ప్రజలను గడగడ లాడించిన లఖన్, నిన్న పోలీసు కాల్పులకు గురై మరణించాడు.

భిండ్ జిల్లాలోని దేవ్‌రా గ్రామ సమీపాన దేశాలి నది కయ్యలలో లఖన్ ముఠాకు, పోలీసులకు ఘర్షణ జరిగినప్పుడు ఇది సంభవించింది. మధ్యప్రదేశ్ ప్రత్యేక పోలీసుదళం అధికారి శ్రీరాం అస్రార్ సింగ్ కూడా కాల్పులలో మరణించారు.

లఖన్ వయసు 35. అతని పేరు వింటేనే పై మూడురాష్ట్రాల ప్రజలూ హడలిపోయేవారు. అతన్ని పట్టిన వారికి రు. 25,000 బహుమతి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

"లఖన్ ఆచూకీతెలిసి ప్రత్యేక పోలీసుదళం వెళ్ళి దేవ్‌రానుంచి వెన్నంటి తరిమారు. 45 నిమిషాల సేపు నది పంపులలో. కయ్యలలో పోరుజరిగింది. పరస్పరం తుపాకులు కాల్చడంలో బందిపోటు నాయకుడు లఖన్, పోలీసుదళనాయకుడు శ్రీ సింగ్ మరణించా" రని ఉపమంత్రి శ్రీ దీక్షిత్ ప్రకటించారు.

బాంగ్‌కాక్, డిసెంబరు 30

వరి లోయలుక్కిరం రస్సా నిర్మిత హెలికాప్టర్‌లో ఉత్తర థాయిలాండ్‌లో జరిగిన ఉత్తర వియత్నాం ఉన్నత సైనికాధికారిని పోలీసులు హతమార్చినట్లు తెలుస్తున్నది.

కివూపై దాడికి మొబుటూ కొత్త ఎత్తు

:(o):

రువాండా ఉరుండీ కుండి దాడిచేయటానికి సమితి అటకాయింపు

లియోపాల్డ్‌విల్లి, డిసెంబరు 31

ఉరుండీలో తన సైన్యాలను దించేందుకు, కల్నల్ మొబుటూ, నిన్న సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్‌ను, అధికార పూర్వకంగా అనుమతి కోరాడు. ఉరుండి సమితి ధర్మకర్తృత్వ పరిపాలనలో ఉన్న రువాండా ఉరుండీకి దక్షిణ భాగంలో ఉన్నది.

సమితి ధర్మ కర్తృత్వ పాలనలో ఏ ప్రాంతంలోకి విదేశీ సైన్యాలను పంపే వీలులేదని హామర్‌షెల్డు సమాధాన మిచ్చినచ్చునని అభిజ్ఞ వర్గాలలో అన్నారు.

కివూరాజధాని అయిన బుకవులోకి ప్రవేశించడం అసాధ్యమనిమొబుటూ భావించాడు. జనరల్ లుండువా దళాలు ఆ ప్రాంతంలో గట్టి రక్షణ ఏర్పాటు చేశాయి. లుండులా, లుమంబా సైన్యాల సేనాపతి అందువల్ల కల్నల్ మొబుటూ, రువాండా ఉరుండీ దక్షిణ భాగంలో తన సైన్యాలను దించటానికి భావిస్తున్నట్లు పరిశీలకులు భావించారు.

బెల్జియన్ విమాన గాలిగుమ్మట దళాలను, రువాండా ఉరుండీ, కివూ రాష్ట్రాల మధ్య సరిహద్దులోకి సమీకరిస్తున్నట్లు లియోపాల్డ్ విల్లికి చేరగానే, సమితి సైన్యాలలో పని చేస్తున్న నైగీరియా దళాలు, రువాండా ఉరుండి కివూ రాష్ట్రాల మధ్య ఉన్న పొంగుగా వంతనపై దిగి స్థావరాలు ఏర్పాటు చేసుకొన్నాయి.

బెల్జియన్ గాలిగుమ్మట దళాలు నిన్న ఒక కాంగోసైనికుడిపై వంతెన మీదుగా కాల్పులు చేశాయి. కాని నైగీరియా సేనలు అతనిని సురక్షితంగా కాపాడాయి. కివూపై రువాండా ఉరుండీ మీదుగా మొబుటూ దాడి చేయటానికి సమితి సైన్యాలు అంగీకరించవనే తెలిపోయింది.

పారిశ్రామిక ఇంజనీర్లకై ప్రత్యేక శిక్షణ కేంద్రం

బొంబాయిలో నెలకొల్పనున్నట్లు శ్రీ మనూభాయ్‌షా ప్రకటన

ఎర్నాకులం, డిసెంబరు 31

పరిశ్రమలలో పనిచేసే ఇంజనీర్లకు ఉన్నత శిక్షణ నివ్వడానికి కేంద్ర ప్రభుత్వం బొంబాయిలో ఒక కేంద్ర విద్యాలయాన్ని నెలకొల్పుతుందని శ్రీ మనూభాయ్‌షా నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ స

ఆంధ్రభూమి
ఆదివారం 1-1-1961

నన్నయ, ఎఱ్ఱన కవితా రీతులు

ఊహ పోహలు, గిరి గీతలు తగునా?

2. నన్నయ సంబోధనను సామాన్యముగా వాక్యం మొదలుగానీ విపరగానీ ఉంచువారు ఈ నా మాటను కాదనడానికై వారు తంటాలు పడి వ్రాసిన వ్యతిరేకపు టుదాహరణలతో శాస్త్రిగార్కి భారతం లేకము కూడా అర్థంకాలేదనీ అంతే కాక అసలు సంస్కృతం తెలుగు కూడా ఏమీ తెలియదనీ చారంతట వారే తెల్పుకొన్నారు. వారిచ్చిన ఉదాహరణలు వారన్నట్లుగా, వాక్యమధ్యంలో లేవనీ మా మాటప్రకారమే వాక్యపు టాద్యన్తములలోనే ఉన్నవని నిరూపించడంలో వారి ప్రజ్ఞాప్రభావం, పాండిత్య ప్రభావం గూడా బైటపడతవి.

1. "ఇట్టి లోక విరుద్ధంపు వరము వడయ నమరవరద! యొల్ల" (ఆది పర్వము. 7 అ 242 ప)

2. ఇట్టి వరంబు ఇందీవరదళ నేత్ర! యిచ్చితిని దయతోతన్ (డిలో. 7. 244) ఈ రెండుచోట్లా "వాక్యమధ్యంలో సంబోధన ఉంది"ని శాస్త్రిగారుదాహరించారు. మొత్తం పద్యాలు వ్రాసినేనే గాని వీని విషయం స్పష్టం గాదు. అట్లాచేస్తాం.

1. సతికి నొక్కరుండ పతికాక మొండును బతులు పలువురగుట కతలగలదె? లోకమాత! యిట్టి లోక విరుద్ధంపు వరము వడయన్ అమరవరద! యొల్ల. ఇది ఇక్కడ మొత్తం పద్యం. "సాలాయనే ఇంద్రసేన రుద్రునితో— తనకు పురమివ్వ వచ్చినపు డంటున్నదిది. ఇంతకు పూర్వం. ఆమె తపస్సు చేసి మెచ్చి రుద్రుడు "నీకు బేహస్తరంబున నీవు రు పతులగుదువు" అని వరమిచ్చెను. ఈ వరము, ఆమెకు కొని తెచ్చుకొన్న తద్దినమైంది. అదెట్లో ఆమె చెప్పుతున్నది.

"ఎక్కడైనా, సతికి- పతివ్రతకు, ఒక్కడె మగడు. అనేక మంది మగలగుదా! కథలలోనైనా వుందా? ఓ లోకనాథా?- లోకాలన్నీ నిన్ను ప్రార్థిస్తుంటే నేను నిన్ను ప్రార్థించాను. నీవు లోకానికి నాథుడవు- లోకం నడవడిని దిద్ది తీర్చవలసిన వాడవు. అట్టి నీ మండి యిట్టి లోక విరుద్ధమైన వరమును వడయన్- పొందను. లోకం అంతా లోకాను గుణంబన వరాలను నీ వల్ల పొందుతుంటే నేను ఇట్టి లోకవిరుద్ధం బన వరాన్ని పొందుతానా?

నిషేధ వ్యయం

ఓ అమరవరదా! ఒల్లన్ - ఇష్ట పడను. అని యర్థము. ఈ నిషేధ ద్వయం వల్ల శివుడిచ్చిన పంచపత్నీత్వమునందు తనకున్న అసహ్యాన్ని దృఢంగా స్పష్టపరచింది ఆమె రెండు నిషేధాలు వక్తవ్యాన్ని దృఢపరుస్తవికదా! "వద్దు-వద్దు" ఇత్యాదులుదాహరణాలు. "వడయనొల్లన్"అని అన్వయించుకొని మధ్యలో సంబోధన భ్రాన్తివడ్డారు శాస్త్రిగారు. అది భట్టారకుని శైలికాదు.

ఇంతవరకూగూడా శాస్త్రివారివద్దతి ప్రకారం "అమరవరద" అని సంబోధన అనే భావాన్ని ఆదరించి సహాధానించాం. నిజానికి ఇక్కడ "వడయ నమర, అని వాక్యం ముగింపు. వరద! అనేదే సంబోధన" "అమరవరద" అనేదానికేమీ ప్రయోజనమూ లేదు. అంతేకాక స్థలాన్తరంలో (-వరదుడు పాడ్యశౌర్య విభవంబున జాతని ధైర్యశక్తికిన్- అరణ్యపర్వం) కేవలం "వరదుడు" అనే రుద్రుడిని పేర్కొన్నాడు. "వరద" అంటే ప్రకృతంలో పార్థక్యం కూడా వుంది. "వరదస్తు సమర్థకః" అనే నిఘంటు ప్రకారం ఓ సర్వ సమర్థుడా! ఒల్లన్ - నేనిష్టపడను. అంటే నీవు సర్వసమర్థుడవు కనుక ఎటువంటి లోకవిరుద్ధపు వరాలనైనా ఇస్తావు కాని నే నొల్లను సుమీ అని. కాగా లోకవిరుద్ధంపు వరము వడయనమరన్- పొందుటకు తగియుండను. అని ఇపుడు సంబోధన అనలు వాక్యమధ్యపు ప్రసంగంలోకే రాదు. ఈ "అమర" అనే పదం నన్నయ మరొకచోట కూడా వాడాడు.

క్షమయంద చిత్తంబు నిల్పి నిర్గత కల్మషబుద్ధి గ్రమమున ధర్మువునందు వర్తిల్లు కరుణాత్ము నిన్ను నమర భర్మంబు రక్షించు ప్రీతితోనను శత్రులందు నమబుద్ధి సల్పంగ జనుచె నీకు నజాత శత్రుండ కాగా. ప్రకృత స్థలాల్లో అర్థం ఈ నిరూపించినట్టే చెప్పవలెను.

అపుడు "వడయనొల్లన్" అని "ఒల్లన్" అనుదాని కర్మాదికముతో కలిపియే ప్రయోగించు టతని యలవాటు ఉదాహరిస్తాం గమనించండి

అది 2. 149 "సంతానంబు వడయను నొల్లకున్నవాడు"

2. 157. "ఓయొద్ద మంత నొల్లా

3 117. "దానిం బాలికాని కుడుపు నొల్లనన్"

3 148 "పిసు వృక్షపు పుష్పపు పురంబు పొరనొల్ల"

3. 150. "ఈ వృక్షపుపట్టు పురంబేను జూడనొల్ల"

4. 70. "యొక్కగి యొకగనొల్లని"

4 97. "శకునుల పలుకులు సేరొన నొల్లక"

కాగా "ఒల్లన్"అనుదానికి "వరము వడయుట" కర్మకాదు అని స్పష్టము. అపుడిచటి యర్థమిట్టు - "వరమును నీ వద్దనుండి పొందడను" ఏల? "ఒల్లన్" ఇష్టపడను గనుక. ఈ క్రియను సామాన్యముగా వ్యవహితముగాను ఒంటరిగాను ఉపయోగించుటయే లోకములోని యాచరణ లందు గూడా కన్పడుతుంది. చూడండి. పిల్లల పాటలలో "ఇంకాంతనొమ్మిస్తా" "ఒల్లనంటే ఒల్లను" మొదటి చరణం వకరంటే రెండో చరణం ఇంకొకరంటారు. "నా కొద్దంటే ఒద్దు" ఇటువంటి చోట్లల్లో అయిష్టమే ఆ క్రియకు అర్థము. కర్మ ప్రసిద్ధమై కాని అవివక్షితమై కాని ఉంటుంది. సంస్కృతంలో

సవిశేషద్యోతన

వర్తతి"కిమల్లే. అంటేనేనొల్లనుఅయిదు గురు మగలను నేనిచ్చవడను గనుక ఇట్టి లోకవిరుద్ధం వరము నేను పొందను అని హేతు హేతుమద్భావంతో వాక్యార్థం సాగనిస్తుంది. ఒకే విషయాన్ని సవిశేషంగా ద్యోతన చేయదలిస్తే ఒకసారికి రెండుసార్లు చెప్పడం సహజమూ, ఆవశ్యకమూ కూడాను చూడండి.

1."ఒల్లనినతి, నొల్లని పతి నొలని చెలికానివిరువనొల్లనివాడే2గొల్లండు కాక భువిలో గొల్లండుస్ గొల్ల తగునె గుణమున సుమతి."

[ఇంకొక విశేషం గూడా ఇక్కడ వున్నట్టుగా అవుతుంది. కేవలంగా వ్యవహితంగా వున్న "ఒల్లన్" అనేది "ఇష్టంకాదు" అనే అర్థాన్నిచెప్తుంది.]

సామాన్యముగా "ఒల్లన్" అనుక్రియ స్నేహమును "అంగీకరించనను నర్థములోనే తెలుగులో వాడుకలోనున్నది "అతడామె నొల్లడు" "ఆమె యితని నొల్లదు" అని ఇందాకటి పాటతోకూడా "ఒల్లను" అనగా అతనితో చెలిమిని - భాగ్య భర్తృస్నేహమును అంగీకరింపను అనియే అర్థము "ఒల్లనినతి నొల్లనిపతి" అను నుమతీ శతకపు పద్యమును గూడా గమనింపుడు ఇటకర్మలోక ప్రసిద్ధము గనుకనే ఈ క్రియ సకర్మకమైనను అకర్మముగా సామాన్యముగా ప్రయోగింపబడును 'ఇల్లు కురుస్తున్నది' అన్నట్లు అకర్మకమగునప్పుడువిడిగా ప్రయుక్తమగును ఈప్రయోగవైచిత్ర్యమును గమనించునది కాగా ఇట

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి విమర్శకు శ్రీ వేదాల తిరువేంగళాచారి ప్రతి విమర్శ

(గత సంచిక తరువాయి)

'ఒల్లన్' అనగా అయిదుగురు పతులతోడి భార్యాభర్తృ సంబంధ దూషణ పలికిని అంగీకరింపను. కనుక "ఇట్టి లోకవిరుద్ధంపు వరము వడయనమరన్"అనియన్నదానికి చెప్పవలెను.

అపుడు "వడయనొల్లన్" అని "ఒల్లన్" అనుదాని కర్మాదికముతో కలిపియే ప్రయోగించు టతని యలవాటు ఉదాహరిస్తాం గమనించండి

అది 2. 149 "సంతానంబు వడయను నొల్లకున్నవాడు"

2. 157. "ఓయొద్ద మంత నొల్లా

3 117. "దానిం బాలికాని కుడుపు నొల్లనన్"

3 148 "పిసు వృక్షపు పుష్పపు పురంబు పొరనొల్ల"

3. 150. "ఈ వృక్షపుపట్టు పురంబేను జూడనొల్ల"

4. 70. "యొక్కగి యొకగనొల్లని"

4 97. "శకునుల పలుకులు సేరొన నొల్లక"

కాగా "ఒల్లన్"అనుదానికి "వరము వడయుట" కర్మకాదు అని స్పష్టము. అపుడిచటి యర్థమిట్టు - "వరమును నీ వద్దనుండి పొందడను" ఏల? "ఒల్లన్" ఇష్టపడను గనుక. ఈ క్రియను సామాన్యముగా వ్యవహితముగాను ఒంటరిగాను ఉపయోగించుటయే లోకములోని యాచరణ లందు గూడా కన్పడుతుంది. చూడండి. పిల్లల పాటలలో "ఇంకాంతనొమ్మిస్తా" "ఒల్లనంటే ఒల్లను" మొదటి చరణం వకరంటే రెండో చరణం ఇంకొకరంటారు. "నా కొద్దంటే ఒద్దు" ఇటువంటి చోట్లల్లో అయిష్టమే ఆ క్రియకు అర్థము. కర్మ ప్రసిద్ధమై కాని అవివక్షితమై కాని ఉంటుంది. సంస్కృతంలో

సవిశేషద్యోతన

వర్తతి"కిమల్లే. అంటేనేనొల్లనుఅయిదుగురు మగలను నేనిచ్చవడను గనుక ఇట్టి లోకవిరుద్ధం వరము నేను పొందను అని హేతు హేతుమద్భావంతో వాక్యార్థం సాగనిస్తుంది. ఒకే విషయాన్ని సవిశేషంగా ద్యోతన చేయదలిస్తే ఒకసారికి రెండుసార్లు చెప్పడం సహజమూ, ఆవశ్యకమూ కూడాను చూడండి.

1."ఒల్లనినతి, నొల్లని పతి నొలని చెలికానివిరువనొల్లనివాడే2గొల్లండు కాక భువిలో గొల్లండుస్ గొల్ల తగునె గుణమున సుమతి."

[ఇంకొక విశేషం గూడా ఇక్కడ వున్నట్టుగా అవుతుంది. కేవలంగా వ్యవహితంగా వున్న "ఒల్లన్" అనేది "ఇష్టంకాదు" అనే అర్థాన్నిచెప్తుంది.]

ఇక శాస్త్రిగారి ప్రకారంగా "వడయ నొల్లన్" అని అన్వయిస్తే పంచపత్నీత్వమ్మీద ఆమెకుండే అసహ్యభావం ఇంత గట్టిగా స్పష్టం కాబోదు. ఇంత గట్టిగా ఆమె తన అసహ్యాన్ని స్పష్టపరచడంకన్నదే రుద్రుడు దాన్నితొలగించాలనని వరం యిస్తే విశిష్టతాన్ని చూడండి ప్రధానపరచి. అంతటి గొప్పవరాలను నీకివ్వడం నీమీద నాకుండే దయతోనే సుమా! నీవు అంగీకరించ నక్కరం నా దయను నిరాకరించడమే అవుతుందని వ్యక్తం చేస్తాను. ఈ క్రింది పద్యం వినండి.

1.నావచనంబునన నీకర్యోవురు పతులందు ధర్మ మెడయక యుండుస్

2.గావున నిట్టి వరంబు,ఇందీవరదళ నేత్ర! యిచ్చితిని దయతోతన్.

"ఇట్టి వరంబు" అని ప్రథమాన్త పదంతో ఒక వాక్యమూ, దయకు ప్రాధాన్యం వ్యక్త పరుస్తూ రెండవ వాక్యమున్నూ వెనుకటి పద్యానికి. "సతికి నొక్కరుండ పతి కాక" యనే దానికి అనుగుణమైన జవాబుగానే ఏర్పడినది. "ఇట్టి లోక విరుద్ధంపు వరము వడయన్"అని పరమునకు ఈప్సితత మత్వాన్ని—ద్వితీయా విభక్తిద్యోత్యాన్ని నిరాకరిస్తూ "తథాయుక్తం చా నిప్సితం" అన్న దాన్ని "ఒల్లన్"అనే రెండవ వాక్యంతో తెల్పింది నాలాయని. మొదటి వాక్యంలో నిరాకరింప బడిన, వరముయొక్క ఈప్సిత తమత్వం చేత ఏర్పడ్డ ప్రాధాన్యాన్ని స్థిరపరుస్తూ"ఇట్టిలోకవిరుద్ధంపు వరము" అనే దానికి (ఇన్ద్రసేన మాటకు) ప్రత్యాఖ్యానంగా "ధర్మ మెడయక యుండున్" గావున "నిట్టి వరము" అని ప్రథమాన్తంతో వరపు ప్రాధాన్యాన్ని వాక్యార్థం చేశాడు. "ఒల్లన్"అనే రెండవ దానికై విరుద్ధమైనా కూడా నీకు వైశిష్ట్యాన్ని, అనురూప్యాన్ని ("ఇందీవరదళ నేత్ర" పదాన్ని బాగా విచారించుకోవాలి) గమనించి నేను ఇచ్చాను. ఈ యివ్వడం నా దయనుమీ! అని జవాబు చెప్పాడు సంస్కృతంలో "నీ వైదుసాయలు పతికావలె నని యడిగితివి. అందుకై నే నిచ్చితి నన్నాడు రుద్రుడు" తెనుగులో "అభావరహస్యాన్వయంతూడాఇందీవరదళనేత్ర"లో వ్యంగ్య మధురం చేశాడు నన్నయ'! ఈ రకపు వైశిష్ట్యాన్ని తన కవితలో గమనించపలెనని "సారమతిం కవిస్తుల ప్రసన్న కథాకవితార్థ యుక్తి లోనారని పేలన" వలె నన్నాడు మామూలు వాళ్ళకే ఇది గహనం అయితే ఇక "కవిస్తులు" ంకు? "సారమతి" ఎందు లోనారయడం" ఎందుకు? మామూలు వాంత్లకు ఇది "దుర్గ్రహం". కనుకనే నన్నయ భట్టారకుడు ఆంధ్ర భువనోపజీవ్యుడైనాడు అంతంత వాణ్ణి "ఆంధ్ర కవిత్వవిశారదుండు, విద్యాదయితుండు" అని కవి బ్రహ్మ తిక్కన అగ్గిస్తాడా? సరి అదట్లా వుంచండి శాస్త్రిగారూ! ఇప్పుడు కూతురత్నవిచిట్లు మాటాడ దగునా?" అని ఇపుడు సంబోధన లెక్కడున్నయో బోధ పరచుకోండి శాస్త్రిగారూ! "ఈ పలుకులు పలుకం దగునే" అని మీ అర్థం చేయదగదు. ఏమంటే "నీకు దగునే పలుకన్" అనే ఒక వాక్యంతోనే పని తీరిపోతుంది. కాగా వెనుకటి వాక్యం "యీ పలుకుల తరుణీ!" అనేది వ్యర్థమవుతుంది. మాట స్వరూపంలో విశిష్టత లేనపుడు "పలుకులు పలుకన్" అని పునరుక్త వామనాచార్యుడు చెప్పినట్లు "ఏకారం" అనే దోషంలోకి వస్తుంది. "మాటలు తగునే" అంటే "పలుకన్" అనేది అన్వయం లేక వ్యర్థం అవుతుంది. "పలుకన్దగునే" అని అన్వయిస్తారా? అపుడు "పలుకులు" అనేది వ్యర్థం అవుతుంది. ఏకార్థము వస్తుంది. కనుక తమ అన్వయము. అర్థమూ తప్పు సరిగా పద్యం బోధపడక సాహిత్య మార్గం లేశం కూడా తెలియక ఇటువంటి రాత లేర్పడుతవి ఈ చోట రెండు వాక్యాలని వ్యక్తం చేయడానికి, పలుకులకు ప్రాధాన్యం ద్యోతన కావడానికి గానే రెండునంబోధనలు అచట వెనుకటి వాక్యంలో అన్వయించడానికి వాని అనాను టాప్యం

(మిగతా 6వ పేజీలో)

వ్యాధిగ్రస్తుడైన ఆంధ్ర అస్థానకవి కవిసార్వభౌమ శ్రీ శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రిని ఇటీవలనే తమ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటనలో పరామర్శిస్తున్న గవర్నర్ శ్రీ సచార్

ప్రణాళికాప్రగతి: కార్మికుల పాత్ర

ఏ దేశమయినా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే దేశీయోత్పత్తి కాదలేదే నిర్విలంబాంశం. అందుకే, ప్రపంచంలో అన్ని రంగాల్లోకి పరిశ్రమలకున్నంత ప్రాముఖ్యత మరొక దానికి లేదని చెప్పవచ్చు. అమెరికా, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సులవంటి పారిశ్రామిక దేశాలలో జీవితమంతా పరిశ్రమలపైనే ఆధారపడి ఉంది. నేడు భారతదేశ ప్రణాళికా నిర్మాతలుకూడా మన దేశాన్ని ప్రపంచ పారిశ్రామిక పటంలో తీర్చటానికి దృఢప్రతిజ్ఞతో కృషి చేస్తున్నారు.

ఎక్కడ ఏ ఒక పరిశ్రమ అంటూ వుంటే, అక్కడ మన అవసరాలకు తగు ఉత్పత్తిని తప్పక చేపట్టి నాడితిరే చేలాదికార్మికులు ఉంటారు. కార్మికులు అనేపదం సామాన్యంగా శారీరక శక్తినిగాని లేక మానసిక శక్తినిగాని ఉపయోగించి పనిచేసే శ్రామికులకు వర్తిస్తుంది. కనుకనే ఆర్థిక శాస్త్రంలో వర్కర్ల నముదాయాన్నంతా కలిపి కార్మికులు అన్నారు. కార్మికులలో తరగతులను విభజించటం కష్టసాధ్యం. ఎందుకంటే పనినంటలు, జీతాలు, పని చేసేందుకు అవసరమైన శారీరక మానసికశక్తి ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా ఉంటుంది. బాగే ఆధునిక కాలంలో, విశాల దృక్పథంతోచూస్తే, కార్మికులతో సంబంధాలు రెండు ముఖ్య ధోరణులలో కన్పిస్తాయి. గత నూరేండ్లలో ఒకప్రక్క కార్మికుల వేతనాలు క్రమేపీ పెరిగిపోతున్నై. మరో ప్రక్క పనిగంటలు తగ్గిపోతున్నై. పూర్వకాలంలో శ్రామికులకు ప్రత్యేకానుభవం అవశ్యకత ఉండేదిగాదు. తన స్వీయరక్షణకు, సంఘ సంపద నిమిత్తమై ఆహారం, వస్త్రం, గృహనిర్మాణం మొదలైన ఉత్పత్తి వ్యవహారాలలో ప్రతివ్యక్తికి బాధ్యత ఉండేది. మధ్యయుగంలో కార్మికులలో వ్యత్యాసాలు వచ్చాయి. తక్కువ తరగతులవారు తప్ప మిగతా అన్ని తరగతులవారు వృత్తినిబట్టి సంఘాలుగా ఏర్పాటై యుపకార్మికులను తర్ఫీదుకై తీసుకునేవారు. ఈ సంఘాలు కొన్ని ప్రమాణాలు నిలబెట్టాయి కూడా. పారిశ్రామిక విప్లవం మధ్యయుగం నాటి కార్మిక పద్ధతి మార్చివేసింది. నూతన పరిస్థితులు తలెత్తినవి. నీటి శక్తి అందుబాటులో వున్న చోటుమూల లో యంత్రాలతో కొత్తగా ఫ్యాక్టరీలు లేచి, శ్రామికుల గృహాలనుంచి యంత్రపరికరాలు రాని జాలురకు కూడ పనిలోకి వెళ్ళుకోవటం జరిగింది. ఫ్యాక్టరీలోటి లేక పనిపంపులోకో పనిచేస్తూ, పర్కర్లు పూర్తిగా యజమానుల అదుపులో ఉంటూ, ఒక్కొక్కసారి రోజుకు 18 - 19 గంటలపరకు పని చేసేవారు. ఈ మాతపు యంత్రాలాగానికి ఎక్కువగా ప్రాముఖ్యంతో పనిలేని కార్మికుల కావలసి ఉండటంవల్ల, వారికి ఒక వృత్తి చేర్చవలసిన అగత్యంగాని, తక్కువ ఎక్కువ వేతనాలు కోరే వయస్సు వచ్చేంతవరకు వారిని అట్టిపెట్టుకునే పనిగాని ఉండేదిగాదు. క్రమక్రమంగా గ్రామసీమలనుంచి పట్టణాలకు తరలిపోవటంతో కౌశలదినపానికంటి కార్మికులు అధికంగా అభ్యసించేవారు. ఇరవయ్యో శతాబ్దంలో ప్రవేశించగానే ఉత్పత్తి శాస్త్రీయపద్ధతిలో జరిగేట్టు ఉక్కు పూతన జరిగేట్టు ఉక్కు పూతన దృక్పథం పైలుదేరింది. పనిగంటలు తగ్గినందువల్ల, అధికోత్పత్తి సాధించకపోయినా, సామర్థ్యం పెరుగుతుందని అందరూ అంగీకరించారు. అధికదని అందరూ అంగీకరించారు. అధిక వేతనాలమూలంగా వర్కర్ల కొనుగోలుశక్తి వృద్ధిగాంచటం, మొత్తం మీద సంపద ఎక్కువవటం జరుగుతుందని కూడా అంగీకరించబడింది.

ముఖ్యమైన సాధనం

ఆర్థికాభ్యుదయంలోను, ఆర్థిక సుస్థిరతలోనూ కార్మికుని పాత్ర అమితంగా ఉండటంచేత, ఏ జాతీయాభివృద్ధి కార్యక్రమంలోనైనా కార్మికుని సంక్షేమానికి అధిక తర ప్రాధాన్యం ఉన్నదని ఇతర దేశాలలో మాదిరే మన దేశంలోనూ గుర్తించటం జరిగింది. వ్యవసాయిక లక్ష్యాలను సాధించటంలో కార్మికుడు ముఖ్యమైన సాధనం. కాబట్టి వర్కర్ల ఆరోగ్యం, సమర్థత కవసరమైన తిండి, బట్ట, నీడలనేగాక, ఆరోగ్య సేవాభివృద్ధి, సాంఘిక రక్షణకు, ఉన్నత విద్యావకాశాలకు, విహార, విజ్ఞానాలకు కల్పించే తోడ్పాట్ల రూపంలో వారి సాంఘిక, ఆర్థికాభ్యున్నతికి తగినంతగా ప్రణాళికా రూపొందించటం, పద్ధతిని, ప్రమాణాలను సమన్వయ పరచటం, అవసరమై నప్పుడు, సహాయాన్ని అందివ్వటం పరకు పరిమితమై ఉన్నాయి. ఉద్యోగ సాధక కేంద్రాలు చేస్తున్న సేవను ఇంకా అభివృద్ధి గావించేందుకై, 1. ఎంప్లాయిమెంటు మార్కెట్ సమాచారం సేకరించటం, 2. వృత్తి సంబంధమైన పరిశోధన, పరిగణనచేయటం, 3. శిక్షణా సౌకర్యాలపై కరపత్రాలు ప్రచురించటం, 4. వృత్తివిషయంలో సలహాలివ్వటం, 5. మౌఖిక పరీక్షా విధానంలో అభివృద్ధి-లాంటి పథకాలు అనేకం అమలు పరచబడుతున్నవి.

కార్మిక సంక్షేమ కేంద్రాలస్థాపన, కార్మికవిద్య, గ్రంథాలయాల స్థాపన కార్మికశాఖ పరిపాలనా యంత్రాంగం విస్తరణ, అధికార్లశిక్షణ, ఫ్యాక్టరీలు, బాయిలర్ల ఇన్స్పెక్టర్ కార్యాలయం పెంపుదల, పరిశ్రమలలో రక్షణ, ఉత్పత్తిని హెచ్చి ఒక ప్రత్యేక సంస్థ—యీ ఏడు పథకాలు కార్మికుల సంక్షేమానికి రు. 24.77లక్షల వ్యయంతో ద్వితీయ ప్రణాళికా కాలంలో అమలు పరచబడినాయి.

సంక్షేమ కేంద్రాల స్థాపనోద్దేశ్యం కార్మిక తరగతులకు చెందిన పురుషులకు, స్త్రీలకు, వారి పిల్లలకు వినోద, విద్యా, సాంస్కృతిక సౌకర్యాలను సమకూర్చటమే. ఈ కేంద్రాలు స్థాపించడానికి, ఇతర ఖర్చులకూ వినియోగించ బడుతుంది.

బిడ్డల సంరక్షణ

వర్కర్లకు, వారి కుటుంబీకులకూ సంక్షేమ కేంద్రాలలో వినోద, విద్యా సౌకర్యాలు సమకూరుతున్నాయి. ఇక్కడ తమకు కల్పించిన కార్యక్రమాలలో పాల్గొనడానికి వీలుగా, వారి బిడ్డల్ని వదలివెళ్ళి, ఆ బిడ్డలకోసమై ఉద్యోగులు అమర్చారు. ఆ సమయంలో బిడ్డల సంరక్షణ చూడటానికి ఒక సమస్యకూడా నియమించారు. రెండు ఐదు సంవత్సరాల మధ్య యీడుగల పిల్లలకు శిక్షణా పాఠశాలలకు చెందిన అధ్యాపకులు పర్యవేక్షణలో శిక్ష శిక్షణా పాఠశాలవిధానాన్ని ఏర్పరచారు. దీనికితోడు శ్రీ కార్మికులకు, కార్మికుల భార్యలకు కట్టు, అల్లిక, పంట మొదలైన జీవితపనులలోనూ శిక్షణ గల్పుతున్నారు. ఇంటా, బయటా అనుసరించే అనేక పనులు పాఠాలుగా నమకూర్చారు. సంగీతం, నాటకాలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతూ ఉంటుంటాయి. సినిమా ప్రొజెక్టర్లు, రేడియోలు అమర్చబడినవి. సినిమా ప్రదర్శనలు, మ్యాజిక్ లాంటర్న్ ఉపన్యాసాలు నిత్యం ఏర్పాటు చేయబడుతున్నవి. ప్రతిరోజూ పసిబాలలకూ, పురుషులకూ పరిజ్ఞాన విద్యా తరగతులుకూడా యీ కేంద్రాలలో నిర్వహించబడుతూ ప్రజలకు ఉత్సాహం, ఇంగ్లీషు నేర్పుకుంటున్నారు.

(మిగతా 8వ పేజీలో)

కార్మిక జన సర్వతోముఖాభివృద్ధికి తృతీయ ప్రణాళికా పథకాలు

శ్రీ

పిడతల రంగారెడ్డి

ప్రణాళికా శాఖామంత్రి



భారత దేశంలోని 18 కాస్టిక్-సోడా ఉత్పత్తి కర్మాగారాలలో ఇవి రెండు తృతీయ ప్రణాళికా కాలంలో ఇలాంటి కర్మాగారాలు మరో 12 నెలకొల్పబడనున్నాయి. ఇటీవల వరకు కేవలం విదేశీ దిగుమతులపై ఆధార పడుతున్న భారతదేశం కాస్టికోసోడా విషయంలో ఇప్పుడిప్పుడే స్వయం పోషక మౌతున్నది.

ఈవారం గ్రహబలం

1-1-1961 నుంచి 7-1-1961 వరకు

గ్రహస్థితి

మిథునంలో వక్రకుజుడు సింహంలో రాహువు. ధనుస్సులో రవి, బుధ, శని గురులు, కుంభంలో శుక్రకేతువులు, మిథున, కర్కాటక, సింహాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

మీరు ఏ పనైతే సందేహపడుతూ చేస్తారో అదే జయప్రదంగా కొనసాగుతుంది. అత్తల ప్రోత్సాహంతో కాదను కుంటూ నూతన ప్రయత్నాలకు దిగుతారు. దానివల్ల బంధువుల విమర్శకు గురికావలసి ఉంటుంది. ఆదాయానికి లోటుండదు పిల్లలకోసం డబ్బు ఖర్చుచేస్తారు. వస్త్రవాహనాలు కొంటారు. స్పెక్యులేషన్ వంటి పనులలో అనుకోని లాభాలు వచ్చే అవకాశాలున్నవి. బయట నిలబడిన పద్దులు చేతికందుతాయి. కుటుంబ వాతావరణ ఉత్సాహకరంగా ఉంటుంది. దూరబంధువులకు ఆహ్వానాలు పంపుతారు. శుభవార్తలు వచ్చును. మీరు కొన్ని విషయాలలో ఉత్సాహంతో ముందుకు పోదామనుకుంటే కొందరు అధైర్యపు అపశకునాలు కలుగచేస్తారు. దైవబలం ఉన్నందున దేనికి అడ్డురావు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగును. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. పశువులు కొనడం, అమ్మడం లాభిస్తుంది. సంఘ కార్యాలు తృప్తిగా జరుగుతాయి. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంగా ఉండును. ఉద్యోగంలో అధికారుల మన్ననలు పొందుతారు. 1, 2 తేదులలో కార్యజయం పొందుతారు.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2)

మీరు సమలయందు ఎంత తడుకుదనం ఉత్సాహం చూపుతారో అంత ఆలస్యం అవుతుంది. కొన్ని సందర్భాలలో విసుగుదల, వైరాగ్యం కల్గుతూ ఉంటుంది. అయితే మీరు అధైర్య పడవలసిన పని లేదు. ప్రస్తుత కృషి ఫలితాన్ని కొద్ది కాలంలో పొందుతారు. ఆదాయానికి మించిన ఖర్చులు సిదంగా ఉంటాయి. ఒకప్పుడు ఇతరుల వద్ద నుంచి ఋణం కూడా చేయవలసి ఉంటుంది. కుటుంబ విషయాలు మీ దేవుకున్నంత తృప్తిగా ఉండవు. పతి విషయంలోను అనుమానాలు రేగుతూ ఉంటాయి. విద్యావ్యాసంగాలకు, రచనలకూ ఆటంకాలు కల్గును. పెదలతో అభిప్రాయభేదాలు కల్గుగ అవకాశాలున్నవి. కోర్టు కచ్చేరీ పనులలో దండుగ ఖర్చులు పెరుగుతాయి. కాంట్రాక్టు పనులు కష్టంతో నెరవేర్చ కల్గుతారు. మనసు మెత్తతనం వల్ల మిత్రులకు వాగ్దానాలు ఇస్తారు కాని వాటిని జరుపలేక పోతారు. ఇరుగు పొరుగువారితో వివాదాలు రాకుండా జాగ్రత్తపడండి వ్యాపారంలో పెట్టుబడి లోపం కనపడుతుంది ఉద్యోగంలో ఉత్సాహం కనపడదు. 3,4,5 తేదీలు ప్రోత్సాహంగా ఉండును.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ప్రస్తుతంలో గ్రహబలం అనుకూలంగా లేదు. మనసులో ఉన్న ఉత్సాహాన్ని కార్యరూపంలో పెట్టలేకపోతారు. దీనికి తగినట్టు ఆరోగ్యాలు, అనుకోకుండా వచ్చే అవాంతరాలుకూడ మీ మార్గానికి అడ్డుతగులుతూ ఉంటాయి. సహజంగా ఇటువంటప్పుడు ఆప్తుల సహాయం కావలసి ఉంటుంది. వారు మీ అవసరాన్ని కనిపెట్టి మీకు సహాయం చేయడం మాట అటువుంచి వారి స్వప్రయోజనాలకు మిమ్మల్ని ఉపయోగించుకోచూస్తారు. వచ్చిన ఆదాయం లోగడ బిక్కులు పద్దుబాట్లకు చాలదు. కుటుంబంలో వారిని తృప్తి పరచడానికి శక్తివంచన లేకుండా శ్రమపడతారు. స్పెక్యులేషన్‌వంటి పనులకు దూరంగా ఉండండి కాంట్రాక్టు పనులు, కమీషన్ వ్యాపారాలు తృప్తిగా సాగవు. బంధువిరోధ సూచనలున్నవి. ఒకప్పుడు నష్టం కలుగవచ్చు. స్థిరాస్తివస్తు అనుకూలతలు తక్కువ. అగ్ని యంత్రములవల్ల ప్రమాదం కలుగకుండా జాగ్రత పడండి. వృత్తి వ్యాపారాలలో నష్టం రాదు. ఉద్యోగంలో అసంతృప్తి ఏర్పడుతుంది 6,7 తేదులలో శుభవార్తలు, మనోధైర్యం కల్గుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ప్రతి విషయాన్ని దూరదృష్టితో ఆలోచిస్తారు. ఇతరుల వ్యవహారాలలో సాధ్యమైనంతవరకు తప్పించుకుందామని ప్రయత్నిస్తున్నా. మీ యందుండే నమ్మకం గౌరవాన్నిబట్టి ఎవరో ఒకరు వారి సమస్యలకు మీ సహాయం కోరుతారు వారిని తోసివేయలేక దిగడం, చివరకు కొందరి వల్ల అసంతృప్తి కలగడం జరుగుతుంది. ఆదాయం మామూలుగా ఉంటుంది. ఖర్చులు ఎక్కువగా పెరుగుతాయి కుటుంబంలో బంధుమిత్రుల రాకపోకలు పెరుగును. వారికి తృప్తిగా చేసిపెట్టే వసతులు ఇంటిలో కుదరవు. ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. పిల్లలవల్ల సుఖసంతోషాలు పొందుతారు. గవర్నమెంటుతో సంబంధించిన పనులు సులభంగా నెరవేరుతవి. కాంట్రాక్టు పనులలో అధికారుల సహకారం లభిస్తుంది. నష్టకష్టాలను ఓర్పుతో భరిస్తారు. పాడిపంటలకు కాలమాన పరిస్థితులు అనుకూలంగా ఉండవు. పశువులకు అనారోగ్యం చేయవచ్చు. వృత్తివ్యాపారాలు సమర్థతతో నిర్వహించకల్గుతారు ఉద్యోగంలో అధిక ఆశలకు పోవడం మంచిది కాదు, వారం మొత్తంమీద 3, 4, 5 తేదులు ప్రోత్సాహంగా ఉండును.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీరు శ్రమపడడం, దాని ఫలితాన్ని ఇతరులు అనుభవించడం జరుగుతుంది. మీ చుట్టూచేరే అనవసరపు జనాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించే ప్రయత్నం చేయండి. భాగస్తులతో ముఖ్య విషయాలనుగురించి చర్చలు జరుపుతారు. పెట్టుబడులు పెంచడానికి సహాయం లభిస్తుంది. రేవు వచ్చే ఆదాయానికి యీవేళ ఖర్చులు సిద్ధంచేసి పెడతారు. పిల్లల వస్త్ర వాహనాలకు డబ్బు ఖర్చు అవుతుంది దూరదేశపు బంధువులనుంచి శుభవార్తలు వచ్చును. వైద్యులకు ఇంజనీరింగు సంబంధించినవారికి లాభదాయకంగా ఉండును. గౌరవం కాపాడుకోడానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తారు. కాంట్రాక్టు పనులు ఉత్సాహంగా సాగడంతోపాటు, కొత్త పనులు సంపాదించడంజరుగుతుంది. ప్రయాణాలు చేయడం మంచిదికాదు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును ఉద్యోగప్రయత్నాలు జయప్రదంగా సాగుతాయి. లలిత కళలయందు అభిరుచి పెరుగుతుంది. 1, 2 తేదులు అన్నివిధముల శుభప్రదంగా ఉండును.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2)

మీ ప్రయత్నాలు ఉత్సాహవంతంగా సాధించ కల్గుతారు. అధికారంలో ఉన్న ఒక అవ్యక్తుడు మీకు తోడ్పాటుగా ఉంటారు. ఇతరుల వనులకు సహాయ పడతారు. సంఘ రాజకీయాలలో పలుకుబడి గౌరవం వృద్ధి చెందుతుంది. భూములు గృహముల అభివృద్ధి కార్య క్రమాలు చురుకుగా సాగుతాయి. పాడిపంటలు లాభదాయకంగా ఉండును. ఆదాయం పెరిగే అవకాశ లేర్పడును. వస్త్రవాహనాలను, పుణ్యకార్యాలకు విరివిగా డబ్బు ఖర్చు చేస్తారు. కాంట్రాక్టు పనులు తృప్తిగా జర్పిస్తారు. రావలసిన పద్దులు వసూలగును. వ్యవహారాలలో జయం పొందుతారు. కుటుంబ విషయాలలో కొద్ది విభేదాలు కలిగే సూచనలున్నవి. ఎంత ప్రయత్నించినా అందరిని తృప్తి పరచలేక పోతారు. ఆరోగ్యం బాగుంటుంది. శక్తికి మించిన పరిశ్రమ వల్ల మీకు సుఖం తక్కువగా ఉంటుంది. బంధువృద్ధి కల్గుతుంది. పితృవర్గబంధువర్గనుంచి అసంతృప్తి కరమైనవార్తలువింటారు.వృత్తివ్యాపారాలు ఉత్సాహంగా ఉంటాయి. ఉద్యోగం మర్యాదగా గడిచిపోతుంది. ప్రయాణాలను అటంకాలు వచ్చును, 6, 7 లలో శ్రమ, అశాంతి కల్గుతుంది. నష్ట సూచనలున్నవి.

తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1, 2, 3)

మీకు మనోబలం, ఆత్మశక్తి ఎంత ఉన్నా, తగినంత కారణం లేకుండా అసంతృప్తి కలుగు సంఘటనలు కల్గును, సౌధ్యమైనంతవరకు ఆలోచనలు తగ్గించి విశ్రాంతిగా కాలం గడపడం అవసరం. లేకపోతే మీ ఆరోగ్యం దెబ్బతినవచ్చు. ఆదాయం మామూలుగా ఉంటుంది. పిల్లల ఖర్చులు పెరిగిపోవును. మీ కీర్తి ప్రతిష్ఠలకు లోటుండదు. సంఘ కార్యాలలో మీకు వ్యతిరేకులు కొందరున్నా చివరకు మీమాట గెలుస్తుంది. శుభ పుణ్య కార్యాలలో పాల్గొంటారు. కాంట్రాక్టుపనులలో కొంత ఆలస్యం జరుగుతుంది. అధికారులతో నర్దుబాటు చేసుకునే ప్రయత్నం చేయండి దూరదేశపు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతారు. ఎటువంటి సన్నిహితులకైనా హామీలుండడం తగదు. అడిటర్లకు, ఇన్స్యూరెన్సు ఏజంట్లకు తీరిక వుండదు. బంధు మిత్రుల సంఖ్య పెరుగుతుంది. ప్రయాణాలకు సమయం కాదు వృత్తివ్యాపారాలలో ఆశించినంత ప్రోత్సాహం కనపడకపోయినా మామూలు నడకకు లోటుండదు. ఉద్యోగంలో శ్రమ అధికంగా ఉంటుంది. పై అధికారుల మనసునుసరించి కాలక్షేపంచేయడం మంచిది. 8 నుంచి అన్నివిధాల ప్రోత్సాహం గావుంటుంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సందేహాలు తొలగి మనసు స్థిరత్వానికివస్తుంది.పనులుశక్తివంతంగా నడుప గలుగుతారు. స్నేహితుల ప్రోత్సాహంతో ముందుకు పోగల్గుతారు. ఇతరులకు సహాయపడి చివరకు నిష్ఠూరవడతారు. అన్ని విషయాలలోను ఆవేశం, తీవ్రత తగ్గించుకోవాలి. డబ్బు ఇబ్బందులుండవు. కొంతవరకు ఋణబాధలు నర్దుబాటు చేసుకుంటారు. స్పెక్యులేషన్ వంటి తొందరపాటు పనుల వల్ల నష్టం కల్గుతుంది. బంధువుల వద్ద నుంచి అశాంతికరమైన సందేశాలు రావచ్చు. వినోదాలకు డబ్బు ఖర్చు చేస్తారు. గృహములు మార్పు ప్రయత్నాలు ప్రస్తుతం విరమించండి. మిగుట్టుమట్టులు, ఇతరులకు వెలి పర్చడం వల్ల కొన్ని ఇబ్బందులు రాగల అవకాశాలున్నవి. కమీషన్, కాంట్రాక్టు వ్యాపారాలు ధైర్యంతో చేయ కల్గుతారు విద్యార్థి వృద్ధులకు గ్రహబలంఅనుకూలంగా ఉంది వృత్తి వ్యాపారాలు క్రమాభివృద్ధిగా ఉండును. ఉద్యోగ ప్రయత్నాలకు అధికారుల సహాయం లభిస్తుంది. కుటుంబ వాతావరణం ప్రశాంతతగా ఉంటుంది. 6,7 తేదులలో లాభ వార్తలు వింటారు. కార్యజయం కల్గుతుంది.

ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

ప్రస్తుతం గ్రహబలం మొత్తంమీద ప్రతికూలంగా ఉంది. మీరు ఎంత జాగ్రత్తగా కాలంగడుపుతున్నా మిమ్మల్ని అందరూ అపార్థం చేసుకుంటారు. మీ మంచితనాన్ని చేతకానితనం క్రింద భావించి వారి లాభాలను మీ వల్ల పొందచూస్తారు. అటువంటి వ్యక్తులను దూరంగా ఉంచడం మంచిది. మీ ఓర్పు నిదానం యొక్క ఫలితాన్ని కొద్ది కాలంలో అనుభవిస్తారు. డబ్బు రాబడికి లోటుండదు. ఖర్చులు పెరుగుతాయి కుటుంబ అవసరాలు నర్దుబాటు చేయడానికి డబ్బు చాలక చికాకు పడతారు. మీ ఇబ్బందులు ఒకరితో చెప్పుకోకుండా గుట్టుగా జరుపుకోవడం వల్ల మీదగ్గిర నిలువ ధనం ఉందని అందరూ భావిస్తారు. దైనందిన బాధ్యతలను శ్రద్ధగా నిర్వహిస్తారు. ఎక్కువ శ్రమ వల్ల స్వల్ప అనారోగ్యం చేయవచ్చు. వస్త్ర వాహనాలు కొంటారు. గౌరవ మర్యాదలకు లోటుండదు. స్థిరాస్తి నిర్ణయాలలో మార్పులు రావు. పాడి పంటలు సామాన్యంగా ఉండును. కాంట్రాక్టు పనులలో మాటపడకుండా తప్పించుకుంటారు. వృత్తి వ్యాపారాలు దర్పంగా నడుపుతారు. ఉద్యోగం సమర్థతతో నిర్వహించ కలుగుతారు. 6, 7 లలో జాగ్రత్త అవసరం

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీ జాగ్రత్త, సమర్థతవల్ల మీ లోపాలు ఇతరులు ఎంచడానికి వీలుండదు. కాని మిమ్మల్నిగురించి ఎవరేమనుకుంటారో అని, అనుకుంటూ మనసు స్థిమితం లేకుండా చేసుకుంటారు. ధన సంబంధమైన ఇచ్చిపుచ్చుకోడాలలో తృప్తిగా ఉంటుంది బంధువర్గానికి సహాయ పడతారు. పిల్లలమీద విసుగుదల చెందుతారు. దానితో కుటుంబంలో చిన్న తుఫాను చెలరేగే అవకాశాలున్నాయి ప్రయాణాలు చేస్తారు. కొన్ని అనుకోని పనులు పూర్తి అవుతాయి. బంధువులలో ఆరోగ్యం బాగుండదు. సంఘ రాజకీయాలలో గౌరవం కాపాడుకుంటారు. మిమ్మల్ని గురించి వచ్చే గాలివార్తలను నమ్మి ఆందోళనపడవద్దు లాయర్లకు,'ఫాన్సీ సామాను వర్తకులకు లాభదాయకంగా ఉంటుంది. కాంట్రాక్టు పనులు సక్రమంగా నెరవేరును. రావలసిన బిల్లులు చేతికందుతాయి. గుప్త దానాలు, బహుమతులు ఇస్తారు. వృత్తివ్యాపారాలలో చురుకుదనం కనపడుతుంది. ఉద్యోగంలో మార్పు ప్రయత్నాలు కొద్ది రోజులలో అనుకూలించును.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

కాలం బాగుందని అతిగా పోవడం మంచిదికాదు. మీ ఎదుట ఎవరు మమ్మల్ని, భయభక్తులతో ఏమీ అనలేక పోయినా మీ వెనకాల విమర్శలు చేస్తారు. వృధా సందేహాలతో అధికార్లను అనుమానిస్తారు. పనులకు ఏ విధమైన లోటూ రాకుండా నిరాటంకంగా జరిగిపోతాయి. కోర్టు వ్యవహారాలలో రాజీగా పోదామని ప్రయత్నించినా ప్రతికూలులు అందుకు అవకాశం ఇవ్వకుండా మొగంబాటు వేస్తారు. ఇందువల్ల శ్రమ, దండుగ ఖర్చులుతప్ప మీకు వచ్చే నష్టాలుండవు తలవని తలంపుగా ఒక పెద్ద పని చేతికందవచ్చు. కాంట్రాక్టు పనులు తృప్తిగా చేయకల్గుతారు. బంధువుల వద్దనుంచి అదుర్దా కల్గే వార్తలు వింటారు. ఆదాయం పెరిగే అవకాశాలు కన్పడును. వస్త్రవాహనాలకు డబ్బు ఖర్చు అవుతుంది. మిత్రుల పనులు చక్కచేసి పెట్టడానికి శ్రమపడతారు. వృత్తి వ్యాపారాలు నిదానంగా కాలాన్ని గమనించి నిర్వహిస్తారు. ఉద్యోగంలో అనుకూల వాతావరణ కల్గుతుంది. మంగళవారం నుంచి చురుకుదనం, ఉత్సాహం ఏర్పడుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి)

అప్పుడప్పుడు పరిస్థితులు ఇబ్బందిగా తోచినా చివరకు మీకు అనుకూలం కలిగే వాతావరణం ఏర్పడుతుంది మీతో నమ్మకంగా తిరిగే వ్యక్తులు మిమ్మల్ని వంచన చేయడానికి ప్రయత్నిస్తారు మీ బుద్ధిబలంతో ముందుగానే తెలుసుకుని తగిన జాగ్రత్తవడతారు. కోర్టు వివాదాలలో ఎదుటివారి బలాబలాల్ని గమనించి సమయోచితంగా తప్పించుకుంటారు. దైవ పుణ్య కార్యాలయందు ఆసక్తి పెరుగుతుంది ఆదాయం పెరుగుతుంది స్వంత ఖర్చులు ఎక్కువగా చేస్తారు హోదాగల పెద్దలతో విమర్శలకు దిగవద్దు. మాతృవర్గ బంధువులవల్ల అశాంతి కన్పుతుంది కాంట్రాక్టు పనులకు ఆరంభంలో కొంత శ్రమ కనపడినా చివరకు సంతృప్తి పొందుతారు. స్పెక్యులేషన్, కమీషన్ వ్యాపారాలకు పోవడం మంచిదికాదు. పాడి పంటలు నమ్మదిగా ఉండును వృత్తి వ్యాపారాలు లాభకరంగానడుస్తాయి ఉద్యోగంలో మెళకువగా ఉండాలి కొందరకు స్థానచలనం, క్యాంపులకు పోవలసిన అవసరాలు కల్గును. వారంతమందు శుభఫలితాలు పొందుతారు.

మీ ప్రశ్నకు జవాబులు

రా. శ్రీ. రావు (విజయనగరం) మీకు గవర్నమెంటు నౌకరీ దొరుకుతుంది.

రాజుబాబు (రాతులపూడి) రాజేంద్రకుమార్ పేరు మీనక్షత్రముకు సరిపోతుంది. దానినే ఉంచండి.

న. వ. రావు (మట్టివాడ) మీ ఇంగ్లీషు తేది 3-8-1941 మీకు ఇంకా విద్యాయోగమున్నది. మీకు వివాహానంతర రాజయోగము పట్టును. 20 వయసు నుంచి అభివృద్ధి కనపడుతుంది.

మే. ము (సిరిపిలా) మీరు నౌకరీ చేస్తారు. వ్యాపారము లాభించదు.

కె. జ. లక్ష్మి (విజయవాడ) మీకు గర్భకోశ అనారోగ్య సూచనలున్నవి. అది బాధించేది కాదు. 1961 లో సంతానప్రాప్తి యున్నది. 6 మంది సంతానముండును. 19 వయసు నుంచి ధనాభివృద్ధి కల్గుతుంది.

కా. లక్ష్మణ (సిద్ధిపేట) గ్రాడ్యుయేషన్ పూర్తి అగును. ఇంజనీరింగులో ప్రవేశించుట మంచిది.

అ. రా. శర్మ (విజయనగరం) తప్పక ఫిబ్రవరినుండి కలసివచ్చి తృప్తి కల్గించును.

సో. చి. సు. రావు (రాజాం) అప్పుడప్పుడు వక్రుడుకులుగా కనపడి నా జీవితం నగటున ఆనందదాయకంగా గడిచిపోతుంది.

సా. నా (కోటగిరి) వచ్చే తెలుగు సంవత్సరాది నాటికి ఉద్యోగ వృద్ధి కల్గుతుంది.

న. నా. రావు (తుని) ఇంజనీరింగు విద్య అరు సంవత్సరములలో పూర్తి అగును.

గ. రావు (రాజాం) రెండు మాసములలో వివాహ సూచనలున్నవి. అప్పటినుంచి అన్ని విధాల అనుకూలించును

శ్రీ నివాస్. చేచర్ (షర్జాఖాన్ పేట) మీ 28 వయసులో కుటుంబ ఇబ్బందులు తీరి సంతోషముకల్గును. సైవిద్య ప్రాప్తి ఉన్నది. యీ సంవత్సరము వివాహము జరుగును.

ఆర్, బాబయ్య (హైదరాబాద్) ఫిబ్రవరి నాటికి వచ్చే మార్పులు మీ అభివృద్ధికి తోడ్పడును. 52 వయసునుంచి యోగదాయకంగా ఉండును.

సం. స. శాస్త్రి (గుడివాడ) పరీక్షయందు జయము కల్గును. 29 వయసునుంచి అర్థికంగాను. ఇతర విదంగాను అభివృద్ధిగాపుండును.

ఇ. సాచ్ (వజ్రకరూరు) వ్యాపార సంస్థలలో గవర్నమెంటుకు సంబంధించిన ఉద్యోగము అరు మాసములలో దొరకును మీ జీవితములో అకస్మాద్ధనయోగప్రాప్తి ఉన్నది.

జపాన్ యువరాజు దంపతులకు భారత రాజధాని నగర వాల- సంఘం వారు జరిపిన పౌర సన్మాన సభలో ప్రసంగిస్తూన్న ప్రధాని నెహ్రూ. యువరాజ దంపతుల మధ్యన కూర్చున్నవారు ఢిల్లీమేయరు.

ఆంధ్ర వాణిజ్యపంటల అపరంజి గుంటూరు మిర్చి

రైతుల నెదుర్కొనే త్రివిధ సమస్యలు

గుంటూరు జిల్లాలో మిర్చిపండించు రైతులు యీ సంవత్సరము ఎరువుల కొరతతో బాధపడుతుంటే, గోరుచుట్టు పై రోకటి పోటన్నట్లు మిడతల దాడి పకటి తటస్థించింది. మిడతలు కొన్ని గ్రామాలలో మిరప పైరును నాశన మొనర్చినవి- ఇట్టి దాడులు యిక ముందు జరుగకుండా జరిగినను పైర్లకు నష్టము కలుగకుండా జేయుటకైనా తరుణోపాయములున్నవా ఇందును గురించి ప్రభుత్వము యేమి చర్యలు తీసుకుంటున్నది? ప్రజలు తెలుసుకొన గోరుచుండిరి దాడిచేసిన మిడతల వంటివి ఇదివరకెన్నడు యీ ప్రాంతపు ప్రజలు చూచియుడనివి. ఆఫ్రికా ఖండము నుంచి గుఱ్ఱపు వ్యాధి దిగుమతియైనట్లు ఇవి కూడా యితర దేశముల నుంచి ఉత్తర హిందూస్తానము నుంచి వచ్చినవట. అవి ఆంధ్ర ప్రాంతమునకు రానున్నవని వార్తా పత్రికలలో వెలువడినను ఏజిల్లాకు వచ్చునో ఏప్రాళ్ళు మీదుగా ఏపొలముల మీదుగా పోవునో ఎక్కడ వాలునో ఎవరికెరుక! ప్రభుత్వపు అధికారులు జీపులలో తప్పెట్లు తాళాలతో మిడతల దాడులను అరికట్టునట్లు ప్రచురించుట కొంత వింతగ నుండినది. అవిచేలో వాలబోతున్న సమయానికి అచ్చట జననూహ ముండి రణగుణ ధ్వని చేసినచో అచ్చట వాలక మరొకచోట వాలినవి. ఒక రైతుకు బదులు మరివక రైతుకు నష్టము వాటిల్లినది. అంతే తేడా, గనుక అవి రాకుండానే ఉండాలిగాని వచ్చిన తరువాత ఎక్కడోఅక్కడ వాలక తప్పవు. వాలినచో పైరు దెబ్బతినక తప్పదు. అవి రాకుండా చేయాలంటే ఇతర దేశాలునుంచి వచ్చే వాటిని మన ప్రభుత్వాలు ఏమి చేయగలవు? అది అంతర్జాతీయ సమస్య కాగలదు. అవి వచ్చినను పైర్లమీద వాలకుండా చేయుటగాని వాలినను పైర్లను నష్టవరచకుండా గాని ఏమైన ఉపాయము లున్నవా యని విచారించవలయును, మిరప చెట్లను పాడుచేయు క్రిమి కీటకముల వంపుటకుపయోగించు 'ఎండ్రిన్స్' గమాక్సైన్, అమోనియా మొదలైన రసాయనిక మందులు వాడిన చేలమీద మిడతలు వాలలేదట. వాలినను పైర్లను ఏమియు చేయలేదట, గనుక మిర్చి పంటకు కావలసిన క్రిమి సంహారక మందులు రసాయనక ఎరువులు సరఫరా జరిగినచో మిడతల దాడుల వలన పైర్లకు నష్టము వాటిల్లకుండా చేసుకోవచ్చును.

మిడుతలదాడి

మరివక సూచన. ఉత్తర ఆఫ్రికా నుంచి మధ్య ప్రాచ్యము మీదుగా పాకిస్తాను, ఇండియా వరకు ఎడారి మిడతల దండు పైర్లకు విపరీత నష్టము కలుగజేయు చున్నందు వలన ఆఫ్రికా అగ్నే యాసియాలలో ఎడారి మిడతల దండుల నిర్మూలనకు గాను ఐక్య రాజ్య సమితి ప్రత్యేక పథకం క్రింద మెరాక్కో రాజధాని రాబట్‌లో శిక్షణ తరగతులు నడుపు తున్నట్లున్నూ అపథకానికి 6 సంవత్సరాలలో 36 లక్షల డాలర్లు కేటాయించ బడినట్లున్నూ, ఈ శిక్షణను ప్రపంచ ఆహార సంస్థ ఏర్పాటు చేసినట్లున్నూ అందులో 36 గురు పాల్గొంటున్నట్లును వారు మిడతల నివారణ అదుపు విషయాలపై పరిశోధనలు జరుపుదు రనియు ప్రచురించ బడినది. ఈ పథకముతో భారత దేశము కూడా పాల్గొని అచ్చట జరుగు పరిశోధన ఫలితము ఎప్పటి కప్పుడు సేకరించి ప్రజల కంద జేయుటెంతయో అవసరము.

మిడతల దాడులవలన కలిగిన నష్టము ఆంధ్ర రాష్ట్రమునకు సంబంధించి సంతవరకు వ్యవసాయ మంత్రి తెలియ జేసినను ఆ రైతులకు ప్రభుత్వము చేయదలచిన సహాయమును గురించి ఆలోచనలో ఉన్నదని ప్రకటించిరి. కొన్ని గ్రామాలలో నష్టము అపారము. గుంటూరుతాలూకాలో మల్లాయపాలెం గ్రామములో సుమారు ఒక లక్ష రూపాయల విలువ చేయు మిర్చి పైరును మిడతలు వాటి పొట్టను పెట్టుకున్నవి. ఆకలగుచున్నవుడే భిన్నము రుచించును. గనుక ప్రభుత్వము చేయదలచుకొన్న సహాయము వెంటనే చేయుట న్యాయము. అదిన్నిగాక ఏరైతు కెంత యివ్వదల

శ్రీ

తమ్మారంగారెడ్డి

చినది తేల్చి ఆ సొమ్మును మనియార్డరు ద్వారా ఆ రైతుకు పంపిన ఆ రైతుకు ముట్టును. లేనియడల అందు కొరకుతగలేకరైతులకు తలప్రాణము తోకకు వస్తుంది.

వ్యాపార నిబంధనలు

ఇది యట్లుండ ఆంధ్ర ప్రభుత్వమువారు యిటీవల ఒక ఉత్తర్వును జారీచేసిరి, ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్ని యితర జిల్లాలలో వలె గుంటూరు జిల్లాలో మిర్చిక్రయ విక్రయములు నిర్ణీత ప్రదేశములలో బహిరంగ వేలము ద్వారాజరుపవలయునని నిర్ణయింపబడినది. ఈవధకము15-2-60 తేదీన అమలులోకి వచ్చింది. ఈ పద్ధతి ననుసరించి అందరు కమిషను దార్లు వ్యాపారస్తులు మార్కెటు కమిటి ఏర్పాటుచేసిన నిర్ణీత ప్రదేశములకు వచ్చి వేలములో కొనుగోలు చేయవలయును. రైతులు మిర్చి అట్టి ప్రదేశములో మాత్రమే బహిరంగ వేలము వద్దతిన అమ్మవలయును. రైతులు తమ సరుకును వ్యాపారస్తుల కొట్ల వద్దకు తీసుకొని పోయినచో వ్యాపారస్థులు తమ యిష్టము వచ్చిన ధర కిమ్మందురు. ఇష్టి ఇచ్చినట్లు.లేనియడల తన సరుకును వచ్చిన దారినితిరిగి యింటికి తీసుకు వెళ్లాలి. లేనిచో అదే యిచ్చి వ్యాపారస్తుల గిడ్డంగులవద్ద నిల్వ ఉంచవలయును. వ్యాపారస్తులు తరుగులని తారమని దిగకోసి దిగకోసి ఎంతో కొంత ముట్టచెపుతారు. మార్కెటింగు యార్డులలో అట్టి చేతల కవకాశముండదు. రైతుల కందరికి యీపద్ధతి బాల అనుకూలముగ నున్నదనుట నిస్సందేహము. ఆ నోటిఫికేషను చేసినప్పుడు కమిషను వ్యాపారులు ఆ సంవత్సరము సీజను అఖరు వరకు అనగా జూలై వరకు అవుదల చేయమని కోరిరి. రైతులనేక మంది మహజరులు ద్వారా యితరత్రాను తమ కేదిమేలో ప్రభుత్వమునకు నివేదించు కొనిరి. ప్రభుత్వము మరల వర్తకుల యొక్కయు రైతుల యొక్కయు విన్నవములు పరిశీలించి మార్కెట్టు యార్డు పద్ధతి ఉండవలసినదేనని తీర్మానించినది. ఎప్పుడది మంత్రివర్గములో మార్పులు జరిగిన దర్మిలానే. ది. 18-5-1960 న అందులకు రైతులు మిక్కిలి సంతోషించిరి తమ కృతజ్ఞతను దెలుపుకొని ఉత్సాహముతో మార్కెటింగు యార్డులలోనే మిర్చిని అమ్ముకొనుచుండిరి

కాంగ్రెసు ముఠాల మహిమ

ఇట్టి పరిస్థితులలో దురదృష్ట వశాత్తు ఆంధ్ర కాంగ్రెసు వాదులలో రెండు వర్గములు బయలు దేరుట రాష్ట్ర కాంగ్రెసు ఎన్నిక సంఘము ఎన్నికలు రద్దగుట తిరిగి ఎన్నికలు జరుగుట తథస్థించినవి. అదిమొదలు మిర్చి కమిషను వ్యాపారస్తులు తమ ప్రయత్నముల మరల సాగించిరి. అంతట ప్రభుత్వము మిర్చి నోటిఫికేషనును అమలును నిలుపుచు స్టే అర్డరు ది 20-9-60న జారిచేసిరి. స్టే అర్డరు అమలులో ఉన్నందున సూదైటింగు యార్డులలో క్రయ విక్రయములు ఆగిపోయినవి. ది 15-2-60 తేదీన అమలు చేయబడి 18 5-60 తేదీన తిరిగి ప్రభుత్వముచే బాధపరచబడిననోటిఫికేషను ది 20-9-60 తేదీన నిలుపుదల చేయబడినది. అందువలన రైతులు వ్యాపారస్తుల కోట్లవద్దకు తమ సరుకును తీసుకొని వెళ్లవలసివచ్చినది మిర్చిధరపడిపోయినది రైతులు పని'అమ్ముదామంటే అడవి కొందామంటే కొరివి' అన్నట్లున్నది. రైతులు కొనవలసిన ఎరువులు వ్యవసాయపు పని ముట్లు ధరలు చుక్కలంటు తున్నవి. అమ్మే మిర్చి ధర తగ్గినది.

మిర్చిపండించు ప్రాంతపు ప్రజాప్రతినిధులు ఈ సమస్యను గురించి తమ అభిప్రాయములు ఇదమిద్దమని తెలిపి యుండనందున ప్రభుత్వము యీ నూతన ఉత్తరువు జారీచేసి యుండునని కొందరియభిప్రాయము. ఎందుకనగా నిర్ణీత స్థలములలో విక్రయపద్ధతి పద్దనువారు, కావలయునువారు రైతులమేనని చెప్పుకొనుటచే ప్రజాప్రతినిధులు యీ సమస్యను గురించి తమ అభిప్రాయమును వెలిబుచ్చి రైతులకు బహుజనులకు ఏదిమేలో ప్రభుత్వమునకు నచ్చజెప్పుట సమంజసము, కాంగ్రెసు వాదులలో భేదాభిప్రాయము కలుగుట వలన యీ ఉత్తరువులో జారీ బహనని కొందరిఅభిప్రాయము. ఏది ఎట్లున్నను ఏవిధానము రైతులకు మేలు అని నిర్ధారణచేసి ఏదో ఒక మార్గము అవలంభించుట ఉచితము గాని రైతులకు తికమకలు కలగించుట అన్యాయముగాదు. యార్డు సిస్టము రైతులకు మేలుకాదు అని ప్రభుత్వము యొక్క అభిప్రాయమైనయడల అది అలా జెప్పు అవిధానము రద్దుజేయుటయో లేక రైతులకు ఆ విధానము వల్ల మేలు కలుగునని అభిప్రాయమైన యొస్టే అర్డరును వెంటనే రద్దు చేయవలసియున్నది. అంతేగాని యీ ప్రస్తుతపు అస్థిమిత వ్యవస్థ మాత్రము పనికిరాదు. రైతులకు ఈ స్టే అర్డరువలన కొన్నిలక్షలు నష్టము కలుగుచున్నది. యీఅర్డరు వచ్చిన తరువాత ప్రభుత్వోద్యోగివచ్చి మరల విచారణ జరిపియుండెను. ఇదివరకు అన్ని హంశముల గురించి విచారణ జరిగిన మీదటనే నోటిఫికేషను ఖాయ పరచబడినది. గనుక యార్డు సిస్టము అని పునర్విచారణ చేయుట వలన రైతులకు విచారము పాహుకార్లకు హుషారు తప్ప మరేమియు లేదు. స్టే అర్డరుయిస్తూ అర్జంటుగా రిపోర్టు పంపమన్నారు. ప్రభుత్వము వారు వ్యవసాయ డైరక్టరుగారు తెలిపిన రిపోర్ట

పదిలక్షల మందికి జీవనోపాధి కలిగించే పల్లెకారి పరిశ్రమ



చేపలుపట్టటంలో బెస్తకారులు ఉపయోగించి యాంత్రిక నావ.

కూటా (చిన్న చేప)లను నిల్వ వుంచుతున్న బెస్తాంగనలు.

కలకత్తావద్ద చేపల పరిశోధనాకేంద్రంలో చేపల శరీరశాస్త్రంలో పరిశోధనలు జరుపుతున్న ఇద్దరు శాస్త్రజ్ఞులు.

అజంత

మూలం
కె. ఎ. అబ్బాస్

అనువాదం
శశాంక

"అజంతా! భారత చిత్ర కళా చరిత్రలో మహోన్నతంగా శాశ్వతంగా వెలిగే భావనా జ్యోతి అజంతా. పదునైదు శతాబ్దాల ప్రపంచ చరిత్రలో ఇంత ఉత్తమ కళా సమన్వితమైనది మరి లేదు. ఇంగ్లీషు అమెరికన్ దేశీయుల్ని సహితం నోరు కట్టించి నిస్తబ్దుల్ని చేసింది అజంతా! .... కొండల్ని త్రవ్వి, వేలకొలదీ ప్రతిమా శిల్పాల్ని చిత్రించి, సృజించేందుకు యెనిమిది వందల సంవత్సరాలు పట్టింది....

ఈ బుద్ధవిగ్రహాన్ని చూడండి...."

ప్రదర్శకుడు చెబుతున్నాడు. గుహలోని నిశ్శబ్దాన్ని బద్దలుకొని ప్రతిధ్వనిస్తున్నాయి. అతని మాటలు ఇరవై యెనిమిది రూపాయల నౌఖరికి ఏభాది పొడుగునా ప్రతీక్షణం జరిగే వ్యాఖ్యానాల్ని జపిస్తూ వుంటాడు. అలవటగాని, మార్పుకాని, నీమీ లేకుండా యాంత్రికంగా పదే పదే వ్యాఖ్యానిస్తూ వుంటాడు. ఒకే రకమైన అభిప్రాయాలని, —పలుకవేల్చిన చిలుకలాగా, గ్రామఫోను లాగా తిరిగితిరిగి వల్లివేస్తూ వుంటాడు. నిర్మల్‌కి తెగూతెంపూలేని అతని గొంతు, కిర్రు కిర్రు మనే పత్తి రాట్నం లాగా, అర్థంలేని తేనె టీగల రొదలాగా వినిపిస్తూంది.

భారతి మాత్రం కళాపిపాసతో చెవులు అప్పచెప్పి వింటూనే వుంది. పురాతనమైన ఆ పవిత్ర కళాగర్భంలో లయమవుదామనే కుతూహలం కాబోలు. వ్యక్తి చిత్తరువు, వ్యక్తి ప్రతిమా, వ్యక్తిదే, ఆమెను ఉద్వేగపరుస్తూనే వుంది. సంతోషం. ఆశ్చర్యం ఆమెని ముంచి వేస్తున్నాయి. "నిర్మల్! ఇలా చూడు. దివ్యమైన శాంతం ప్రస్ఫుట మవుతూంది ఆ బుద్ధుని మొహంలో.... అలా చూడు! ఆ అవ్యక్త తలకట్టు ఎంతబావుంది! ....ఎంత అందంగావుంది!.... అబ్బ! నిర్మల్! ఇలాచూడు....!

నిర్మల్ మాట్లాడ్డం లేదు. అతను వినడమేలేదు. ప్రదర్శకుడి యంత్ర ధ్వని, భారతి సంతోషధ్వని కూడా అతనికి స్మృతి కలిగించలేక పోతున్నాయి. కళ్ళు చిత్రాలకు అప్పగించి రెప్ప వాల్చకుండా అలాగే చూస్తున్నాడు కనిపించేవి మాత్రం ఏవో అర్థంలేని రంగులు, ఏ గుహలో వున్నాడో తనకే తెలీదు. ఏచిత్రం అతన్ని ఆకర్షిస్తూందో అసలే యెరుగడు.

ప్రదర్శకుని అర్థంలేని వ్యాఖ్యానం మాత్రం అనంతంగా సాగుతూనే వుంది.... "ఈ చిత్రాన్ని చూడండి! బుద్ధ మహాముద్రుడు తన తొలిరోజుల్లో శిష్యులని ప్రబోధిస్తున్న దృశ్యమిది. .... అదిగో! నర్తకి! లోక వంద్యుడైన బుద్ధ భగవానుణ్ణి ఎలా చూస్తోందో చూడండి! రాజభవనంలో నాట్యం చేసేందుకు ఆలస్యమైపోయింది. నర్తకి ద్వారా ఈ మహాపురుషుణ్ణి గురించి తెలుసుకున్న మహారాజు స్వయంగా పరీక్ష చేయాలని బయలు దేరాడు.... "ఎవరు మీరు? ఏంబోధించదలచుకున్నారు?" మహారాజు అడిగాడు....తను ఎవరూ కాదు. శాంతిని గురించీ సత్యాన్ని గురించీ ప్రబోధిస్తున్నాడు.

వినగానే మహారాజుకి చెప్పలేనంత కోపం వచ్చింది. తలారిని పిలిచాడు "బౌద్ధ సన్యాసి కాళ్లూ చేతులు నరికేయ్" ఆజ్ఞజారీ చేశాడు.... కాని,.... ఎన్ని సారులు ప్రయత్నించినా తలారికత్తి గురి తప్పిపోయేది.... "శాంతి, సత్యాలు కాళ్లల్లోనూ చేతుల్లోనూ లేవు. హృదయాంతరాళాల్లో వున్నాయి." ప్రశాంతంగా జవాబిచ్చాడు బుద్ధుడు.... అబ్బ! అతని గాయాలు చూడండి—రక్తం ఎలా....

రక్తం....!

అనంతంగా సాగే అతని అర్థంలేని మోతలోంచి ఈ ఒక్క మాటా నిర్మల్‌కి స్మృతి కలిగించింది.

రక్తం....!

ఈ ఒక్కమాటా నిర్మల్ అంతర్బుద్ధికి సమ్మెట ప్రేటులా తగిలింది.

రక్తం....!

అజంతా గుహలన్నీ ఒక్కసారి శూన్యంగా మారిపోయాయి శిల్పమూ లేదు—భారతిలేదు.... ప్రదర్శకుడూ లేడు. పచ్చని ఆ కొండలూ లేవు,.... రమణీయమైన ఆ కొండ వాగూ సురక్షితమైన ప్రదేశానికి పోతున్నాలేదు.... చరిత్రా, కళా— మతమూ, దులావుంది.

నీతి—బుద్ధుడూ, మహారాజు, క్రూరత్వం— అన్నీ ఒక్కసారి శూన్యంలో కరిగిపోయాయి.

రక్తం....!!

కాల్వలుగా, నదులుగా, మహా సముద్రాలుగా,.... రక్తం! ఎర్రటి నెత్తుటి కెరటాలపై బొంబాయిరేవుకి కొట్టుకు పోయాడు. నిర్మల్ రక్తంతో మరకలు పడ్డ బొంబాయి! అక్కడ నించి పదిహేను శతాబ్దాల గతానికి, మూడువందల మైళ్ళ దూరానికి.... ఈ అజంతా గుహలకి పారిపోయి వచ్చాడు తను.

సెప్టెంబరు మొదటి రోజు. దినచర్య పూర్తి అవగానే వానంత్ ఆఫీసుకి గిర్గాం వెళ్లేడు, నిర్మల్. ఇద్దరూ కలిసి ఇంటికి దాదరు వెళ్లాలి. కాని పట్టణంలో మత కలహాలు చెలరేగాయి. ఊరినిండా ఉబ్బెత్తుగా ప్రాకిపోయింది వార్త! పెన్నులూ, పెన్సిళ్లూ బైపు రైటర్లూ ఎక్కడి వక్కడ వాదిలేసి ఈ విషమ పరిస్థితుల్ని గురించి వాదోపవాదాలు ప్రారంభమయాయి. ఆఫీసంతా చర్చలతో నిండిపోయింది.

"భయపడాల్సిన పనిలేదు. కాస్సేపటిలో ఈ పద్దంతా చల్లారిపోతుంది...అసలుఇలాంటి హింతత్వం ఘటనలకి ప్రభుత్వం సిద్ధంగానే వుంది."

"కాని ఈ గొడవంతా ఇవాళ ఎందుకు వచ్చింది? ముస్లిం లీగు బ్లాక్ నల్ల జండా డిమాన్‌స్ట్రేషన్ రేపుగా!"

"అఁ!.... ఇదంతా కలకత్తా మత కలహాల వార్తా ఫలితం."

"పోలీసులు ఎక్కడోకాన్నిశత్రులు బాకులూ వట్టుకుని వశపరచుకొన్నారుట...."

"అబ్బే! నే నింతోలా విన్నాను. ఒక ముస్లిం గోల్ ఏకా దగ్గర జవహర్‌లాల్ విగ్రహానికి చెప్పుల దండ వేయడానికి ప్రయత్నించాడట...."

"ఏం భయంలేదు. ఈసారి హిందువులేం దద్దమ్మల్లా కూర్చోరు."

సరిగా అప్పుడే శతగాత్రుల్ని మోసుకు పోతున్న అంబ్యులెన్సు గంట వినపడింది. అందరూ కిటికీల దగ్గరకి పరిగెత్తారు. గాయపడ్డవాళ్ల నందరినీ హరికిషన్‌దాస్ హాస్పిటల్‌కు చేరుస్తున్నారు. మరాటీవాడు కాబోలు లావుగా, బొద్దుగా వున్నాడు. చారల చొక్కా మురికి పంచీ కట్టుకొని మరాటీ టోపీతో పొట్టిగా అసహ్యంగా వున్నాడు. అన్నత్రిగేటుదగ్గిర నించుని పహరాజవాన్ని అడుగుతున్నాడు "వాళ్ళు హిందువులా, ముస్లిములా?" అని. గేటులోంచి మెల్లగా పోతూన్న మోటారు ఎక్కుతూ జవాను చెప్పేడు "ఒక ముస్లిమూ, ఇద్దరు హిందువులూను."..... కొన్ని ఉద్రిక్తకంఠాలు "హిందూ హొటల్"కి ఎదురుగా గుసగుసలాడుతున్నాయి. చార్నీరోడ్డు మీద పాపులన్నీ మూసి వున్నాయి. "హిందూ హొటల్" సహితం మూసే వుంది. కాని ముందరి కటకటాల తలుపులు మాత్రం ఓర వాకిలిగా వున్నాయి. ఓ గంట క్రితమే ఖాళీగా పోయింది అఖరి సారిగా ట్రాం. కార్లుగాని, టాక్సీలుగాని, బస్సులు గాని ఏమీ లేవు. రోడ్డు నిర్మానుష్యంగా ఎడారిలా వుంది. కాని మేడలమీదమనుష్యులు గుంపులు గుంపులుగా నించుని దేని కోసమో ఎదురు చూస్తున్నట్టు నిశ్శబ్దంగా వేచి వున్నారు. బాగా బిగించిన పిరణం ధ్వనించు తుందా అన్నట్టు వింతగా భయానకంగా వుంది వాతావరణం.

శాండర్స్ రోడ్డు వేపునించి ఎవరో వస్తునట్టయింది ఒక్కసారినిశ్శబ్దంగా అన్నిజతల కన్నులూ యాంత్రికంగా శాండర్స్‌రోడ్డు వేపుతిరిగేయి. లావీ, పైజమా వేసుకుని వస్తున్నాడతను. పట్టణం లోని అల్లకల్లోలం నించి నిర్మల్‌ని గాఢంగా ప్రేమించింది. ఒక్కక్షణమైనా అతని విభాగాన్ని సహించ లేదామె. బొంబాయిలో అల్లరులు ఆరంభ మయిన రోజులు. కరుణార్ద్ర హృదయుడు నిర్మల్! ఆ దారుణ హింసా కృత్యానికి తట్టుకోలేడని ఆమెకు తెలుసు. చార్నీ రోడ్డు దగ్గిర జరిగిన దుర్భరమైన ఘోర హత్య సంఘటించి, నప్పటి నించీ మూడు రోజుల వరకూ తిండి తిన లేదు,అతను.కన్నులపై రెప్పలయినా వాల్చకుండా మూడు రాత్రిళ్లు గడిపాడు. పిచ్చివాడయి పోయాడు. నిశ్శబ్దం అతని గుండెల్లో గూడు కట్టుకుంది. మూగ తనం అతనిలో మూర్తీభవించింది నిశ్శబ్దం అతని హృదయాన్ని, మెదడునీ భారంగా అణచి పెట్టింది. తన మనోగత భావాల్ని. భావోద్రేకాల్ని యితరులకి తెలిపితే విచక్షణా రహితుడైన సెంటి మెంటలిస్టుగా జమ కడతారని భయపడే వాడు.

కాని భారతి దగ్గిర మాత్రం అతని బాధా హృదయం భారం తగ్గేది తన కళ్ళారా చూసిన మాతుక కృత్యాన్ని భారతికి చెప్పే వాడు." మృత్యువు నించి తప్పించుకునే అఖరి ప్రయత్నంతో ఆ నల్లటి నన్నని మనిషి చేతులు పైకి ఎత్తుతూన్న దృశ్యం ఇంకా కనిపిస్తూనే వుంది.నిరుపయోగమైన అతని అఖరి మూలుగు, నిస్సహాయంగా భయంకరంగా నా చెవుల్లో యింకా గింగురు మంటూనే వుంది. తన అశక్తత నిరూపించే నీరసమైన ఆ చూపులు నన్ను దయ్యాలా తరుముతూనే వున్నాయి. నాకు నిద్దరే పట్టదు – పట్టినా అతని గురించే కలలు....రక్త సముద్రంలో అతను మునిగిపోతున్నట్టు....కలలు....లెక్కలేనన్ని పీడకలలు!"....

"నా పిచ్చి నిర్మల్!" అని అతని నిగ్గుతేరిన జుట్టు వొంకుల్ని తన మెత్తటి మునివేళ్లతో నిమురుతుంది భారతి గతానుభూతుల పీడకలల బరువుతో క్రుంగిపోతున్న నిర్మల్‌ని మార్చడానికి ఎంత ప్రయత్నించేదని!—సినిమా....రేడియో....సంగీతం,—చివరికి తన ప్రియతమమైన సంభాషణలు సైతం అతన్ని మార్చలేకపోయాయి. సహజమైన అతని ఉత్సాహం, చమత్కృతి, జీవితంలో విలువైన అభిరుచులూ,-అన్నీపూర్తిగా నశించిపోయాయి భారతిని చూడ్డానికి ప్రతిరోజూ వస్తాడు గంటల తరబడి మాటా మంతీ లేకుండా కూచుంటాడు. అతని నేత్రాలు భయంగా, అందోళనగా ఏవో అదృశ్యమైన దృశ్యాలమీద నిర్దిష్టమై వుంటాయి

"నిర్మల్! నున్నితమైన నీ హృదయం గాయపడిందని నాకు తెలుసు కానీ, నీ అంతట నువ్వే అలా వ్యథలకి దిగజారితే ఎలా? ఆ చార్నీ రోడ్డు ఉదంతం నిజంగా భయంకరమైనదే! ఎవరూ కాదనలేరు. కాని, కనీసం నాకోసమైనా మరచిపోవడానికిప్రయత్నించాలి. తప్పదు...." అని అంటుంది భారతి.

"నిజమే మరచి పోవాల్సిందే"- అని వెల్లడిస్తాడు." కాని మరచి పోవడం ఎలా?" అని అనుకుంటాడు.

నిర్మల్ కుమార్ హృదయం దయార్ద్రమైనది, భావుకమైనది. తోటి రచయితల్లో ఉత్తమ స్థానాన్ని అందుకున్నాడు నిర్మల్. చక్కని పద్యాలూ అవి రాస్తాడు దేశంలో ప్రఖ్యాతి చెందిన అన్ని పత్రికల్లోనూ అతని పద్యాలూ, గేయాలూ. వ్యాసాలూ, కథానికలూ ఎన్నో అచ్చవుతుంటాయి. భారతి లజాదికారి ముద్దులతనయ. కళాభిమాని నిర్మల్ సాహిత్యం అంటే చెవికోసుకొనేది. అల్లకల్లోలానికి, జీవితంలోని కష్టాలకి దూరంగా కొండల్లో బంగళా కట్టుకుని జీవించాలనేది' ప్రశాంతమైన ప్రకృతిలో లీనమైపోదామనేది. బ్రతుకంతా కళా కైంకర్యం చేయాలని ఆమె ఆశ. నిర్మల్‌కి ఇదేం వద్దు అతను ఒక దినపత్రికకి విలేకరి. ఉన్నత స్థాయికిచెందిన తనవంటి కవితాశీలి, మేధావి విలేకరిగా గడపడం కుక్షదండగ అనేది భారతి.

వేతనం తక్కువే అయినప్పటికి జర్నలిజం ఒక ప్రముఖమైన వృత్తి. అదీకాక విలేకరిగా తను ప్రజల్ని అర్థంచేసికొన్నాడు. కోర్టుల్లో, పోలీసు స్టేషనుల్లో, ఊరేగింపుల్లో, బహిరంగ సభల్లో.....మానవ జీవిత వ్యవహం ఒడిదుడుకుల్ని సమాజపుపాటు పోటుల్ని విలేకరిగానే అర్థం చేసుకోగలిగేడు....కాని ప్రస్తుత విషమ పరిస్థితుల్లో కవిత్వం, తత్సంబంధమైన సృజనా సాహిత్య సంపద ఒక విలాస భోగం అయిపోయింది. తన కవితా శక్తి మాత్రం వ్యాసాలుగా, గేయాలుగా, కథలుగా సూరి జీవితంలోని సత్యాల్ని చాటుతూంది.

కర్ఫ్యూ వున్నప్పుడు సైతం విలేకరిగా వట్టం అంతా అడ్డంలేకుండా తిరిగేవాడు

శాండర్స్ రోడ్డు.
బెండీ బజారు.
పైధోనీ.
బైకులా.
పరేల్.
దాదర్....

బొంబాయి అంతా ఆయుధాగారం అయిపోయింది. హింసా, అసహనమూ, క్రూరత్వం-బొంబాయి నిండా నిండిపోయాయి. ప్రతిచోటాకత్తిపోట్లు....దారుణ హత్యలు! రొట్టెలమ్ముకునే ముస్లింని ఘోరంగా చంపేశారు!.... పాలు అమ్ముకునే హిందువుని క్రూరంగా పొడిచి చంపారు!.... ఇంకోచోట పళాను ప్రాణాలుతీసారు ....మరోచోట "మునలి ముస్లిం స్త్రీని హత్యచేశారు....ఒకడు పదేళ్ళ కుర్రాడిని పీక నరికి చంపారు!....మరోపద కొండేళ్లకుర్రాడు ప్రక్కనే నడచిపోతోన్న మరోవ్యక్తిని నరికేశాడు!....

తుపాకి మందు కొట్టులా బొంబాయి పేలిపోయింది, ఒక్కసారిగా పౌరవ్యవస్థలో కవిత్వంలో, శిల్పంలో ఎప్పటికీ చెరగని ఉత్తమ శిల్పం అజంతా!" ఉత్సాహంగా అంది భారతి.

ఆ చీకటి గుహలో ఆ ఆడియోమ యంలో ప్రదర్శకుడు లైటు వేసి చూపించిన చోటల్లా ఏవో అర్థంలేని రంగులు .... మరకలు .... అంతకి తప్పించి మరేమీ కనిపించలేదు నిర్మల్ కుమార్‌కి. అతని హృదయం అవమానంతో కోపంతో నిండిపోయింది గట్టిగా అరవాలనుకున్నాడు.

"ఎందుకు ఇవన్నీ—ఈ గుహలూ, ...యీ శిల్పాలూ,.... యీ చిత్రకళా, ప్రబోధించే దేముంది? ఎందుకు ఇదంతా ....? దేనికోసం? ఈమానవ ప్రయత్నమంతా శుష్క దండగ....!! మానవ పరిణామచరిత్రలో అర్థంలేని పిట్టకథ! మానవులు కష్టపడి రాళ్ళు చెక్కి చక్కని యీ శిల్పాలు తయారు చేసేకంటె ఇప్పటిలా ఒకళ్ళని మరొకళ్ళు చంపి అడవి మృగాల్లాగా రక్తదాహాన్ని తీర్చుకుంటేబాగుండేదేమో!! వాస్తవ జగత్తు నించి దూరంగా పారిపోవడం సత్యం నుంచి వేరుపడి దూరదూరాలకి పారిపోవడం..... జీవితం నుంచే భీరువులా పారిపోవడం.... ...పారిపోవడం! పారిపోవడం! పారిపోవడం విచా భారత దేశం ఏమీ నేర్చుకోలేదు అజంతా వల్ల. అజంతా నిరర్థకమైనదేకాదు—పట్టిదగ్గా! దొంగ సృష్టి! పచ్చి అబద్ధం!.....

నిర్మల్ మానసిక పరిస్థితితో ప్రదర్శకునికేం పని? కనుకనే అతను స్వాఖ్యానాన్ని సాగిస్తూనే వున్నాడు యాంత్రికంగా: "ఈ చిత్తరువు చూడండి!... బుద్ధుడు తెల్ల గుర్రాన్ని ఎక్కాడు. రాజ వీధిని వెడుతున్నాడు. ఎంత ప్రశాంతంగా వున్నాయో అతని చూపులు! అస్పృశ్యజనం చూడండి. బుద్ధ భగవానుని కోసం ఆత్రంగా యెదురు చూస్తున్నారు!"

భారతి ఉద్రేకంతో మొదలు పెట్టింది. "నిర్మల్ అస్పృశ్య శిల్పాలను చూడు....ఎంత ప్రదీప్తంగావున్నయో! భారత నారీమణుల సహజ స్వభావం, శాంతికోసం పరితపించే వారి హృదయాలు, వారి భావ సౌకుమార్యం, వారి పవిత్ర మాతృత్వం,—అరాధించి అర్థం చేసుకున్న ఒక్క అజంతా కళాకారులకి తప్పితే ఆ రచన మరెవరికి సాధ్యం?"

భారత నారీమణుల సహజ స్వభావం!

శాంతి కోసం పరితపించే వారి హృదయాలు!!

వారిభావ సౌకుమార్యం!!!

వారి పవిత్ర మాతృత్వం!!!!

కొండగుహలు పణికి దద్దరిల్లేట్లుగా నిర్మల్ పరిహాసం చెయ్యాలనుకున్నాడు.

భారత నారీమణుల సహజ స్వభావం? శాంతి కోసం పరితపించే వారి హృదయాలు? వారి భావ సౌకుమార్యం? వారి పవిత్ర మాతృత్వం? అబద్ధం! దగా!! మోసం!!! ఘోరమైన ఆత్మ వంచన!!!!

నిర్మల్ కమ్యూనిస్టు కాదు. పార్టీ సానుభూతి పరుడు కూడా కాదు. కాని ఆవేళ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్ళాడు. కార్యదర్శి పి. సి. జోషీని కలుసు కోవాలి. బయట ఏదో గడబిడ అవుతోంది. ఆఫీసు వాళ్ళంతా కిటికీల దగ్గరకు చేరారు ముస్లిం ఒకడు. పాపం చాలా మునలివాడు. ట్రాములు పరిగెట్టే పట్టాలకు అడ్డంగా పడి వున్నాడు. తెల్లగా నెరసిపోయిన శిరోజాలు స్పష్టంగా కనిపిస్తోంది. వీపు కింద రక్తం మడుగు కట్టింది. అందులోనే పొర్లాడుతున్నాడు. జివరో దారుణంగా వీపులో పొడిచారు. ఎదుటి డాబా మీది స్త్రీలు యీచిద్దూరాన్ని వింతగా పరికిస్తున్నారు. ఆ మరాటీ హిందూ స్త్రీ నమూనా ఆ దృశ్యాన్ని సాంతం పరికిలిస్తున్నారు. మరణ బాధతో గిలగిల తన్నుకుంటున్నాడు మునలాడు. ఎముకలు విరిగిన చప్పుడు— ఆ "మనోహర" దృశ్యాన్ని చూస్తూ కేరింతాలు కొడుతున్నారు ఆ హిందూ స్త్రీలు.

"అదిగో-కమలా - ఇస్తూహి - అలా చూడు అమునలాడి తెల్లటి గెడ్డం ఎర్రగా మారి పోతోందేవ్".

అందరూ పెద్దగా నవ్వుకున్నారు.

భారత నారీమణుల సహజ స్వభావం! శాంతికోసం పరితపించే వారి హృదయాలు!! వారి భావ సౌకుమార్యం!!! వారి పవిత్ర మాతృత్వం!!!!

రెడ్‌క్రాస్ అంబులెన్సు వెంటనే వచ్చింది. మునలాణ్ణి తీసుకొని వెళ్ళిపోయింది. అప్పుడు ఒకామె నిర్దాక్ష్యంగా బాల్చీదు నీళ్ళోసి కడిగేసింది రక్తపు మరకల్ని.

ఆ అడవాళ్ళ నవ్వులు నిర్మల్ చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి! ఆ నవ్వులు భయంకరంగా చాలా రోజులు అలాగే వుండిపోయాయి. దెబ్బతిన్న తెల్ల పావురం లాంటి ఆ తెల్ల గడ్డం రక్తంతో తడిసి - ముడుచుకు పోయింది. ఆ దృశ్యం యిప్పటికి నిర్మల్‌ని కలవర పరుస్తూనే వుంది.తనకు తెలియని ఏవిచిత్రాన్నో చూసి ఆ భారతస్త్రీ లందరూ విరగబడి నవుతూన్నట్లని పించింది నిర్మల్‌కి.

భారత నారీమణుల సహజ స్వభావం!

శాంతికోసం పరితపించే వారి హృదయాలు!

వారి భావసౌకుమార్యం!

వారి పవిత్ర మాతృత్వం!

నిర్మల్ సహచరుల్లో బాలామంది ముస్లిములే. కాని వాళ్ళందరినీ కలుసుకొనేందుకు అవకాశం లేదిప్పుడు. తనతోటి ప్రతిభా విలేకరి హనీఫ్‌కు మలేరియా వచ్చింది. హనీఫ్ ఒంటిగాడు. అతని యోగక్షేమాలు కనుక్కొనే అవసరా లేదు. పాపం!- అతన్ని చూడ్డానికి బయలుదేరాడు బెండీ బజారుకి.

క్రాఫర్డు మార్కెట్టు వొచ్చేసింది. హిందువులంతా ఐస్సు దిగిపోయాడు. నిర్మల్ నూటు వేసుకొన్నాడు. హిందువో ముస్లిమో క్రిస్టియనో అని పాలుపట్టడం కష్టం. అందంగా పాడ్డీ వాడిలా కనిపిస్తున్నాడు. పాకిస్తాన్ భూభాగంలోంచి ఐస్సుపోతోంది. అతని గుండెలు భయంతో కంపించిపోయాయి. ప్రక్కని కూర్చున్న ముస్లిం తన హృదయావేదన గ్రహిస్తాడేమో నిర్మల్‌కి భయంవేసింది. తమ పవిత్ర భూభాగంలో నిర్భయంగా ప్రవేశిస్తూన్నట్లు తెలిసింది కాబోలు. గూండాలా చూస్తున్నాడు. కత్తితీసి పొడవకుడదా!.....ఏదో ఊహా జనితమైన కత్తి అతని వెన్నులో దించుకుపోతూనే వుంది.

జె. జె. హాస్పిటల్ దగ్గర ఐస్సు దిగిపోయాడు ప్రతీవైపు నించీ ఎవళ్ళో ఒకళ్ళు అతన్ని పొడవటానికి వొస్తూన్నట్టే అనిపించింది. ఎదురుగా కూరల దుకాణంలో ఒక ముహమ్మదీయుడు కాలీఫ్లవర్లు కోస్తున్నాడు. ఆ కత్తితోటి తనని చంపడుకదా? పళాను వొస్తున్నాడు. ఒక్కొక్క కాపరునీ చంపి ఒక్కొక్క స్వర్గసోపాన్నే ఎక్కుతూన్నట్లున్నాడు. ఏదో అడుగుల చప్పుడు....వెనక్కి తిరిగి చూశాడు.....ఏదో మనుగు అడమనిషిలా వుంది....ఏమో.... మునుగు అయితే ఆ సాయుధ గూండాలకి మరీ సులభం....ఒళ్ళంతా చెమటలు పోసేయి ఆపాదమస్తకం గజగజా వొణికిపోతోంది. భయంతో గబగబా వరిగెత్తి హనీఫ్ గది గుమ్మం మెట్లులెక్కేడు.

హనీఫ్ స్మృతి తప్పి మగతగా వున్నాడు. ఆ రోజు అంతా నిర్మల్ అక్కడే వుండిపోవలసి వచ్చింది. హనీఫ్ జ్వరంకాస్త తగ్గింది. కొంచెం పాలుకూడా తీసుకొంటున్నాడు. ఈ మాటు యింటికి వెళ్ళిపోవాలనుకున్నాడు కాని, అప్పుడే పోలీసు మెగఫోన్‌లో చెప్పాడు: సాయంత్రం ఐదు గంటలనించి ఇరువైనాలుగు గంటలూ కర్ఫ్యూ జారీ చేశారనీ, కర్ఫ్యూ సమయంలో ఎవరూ బయట కనిపించకూడదనీ, కనిపిస్తే కాల్చి చంపుతారనీ....వేళ అయిపోతూంది పదినిముషాలువుంది అంతే తరవాత కదలడానికి వీలువుండదు. ఆ రాత్రికి కూడా హనీఫ్ దగ్గర వుండిపోయాడు. భవనానికి ఒక ప్రక్కగా వుంది హనీఫ్ గది కిటికీలోంచి రోడ్డూ, వచ్చేపోయేవాళ్ళు స్పష్టంగా కనిపిస్తారు. (సశేషం)

మద్రాసు తీరంలో పల్లెకారులు చేపలు పట్టే నావను సముద్రంలో వదులుతున్న చిత్రం.

ప్రణాళికా ప్రగతి

[3వ పేజీ తరువాయి]

గ్రంథాలయము, పఠనాలయం ఏర్పరచారు. వీటినుంచి పుస్తకాలు, వార్తాపత్రికలు, వారపత్రికలు వర్కర్లు చదువుకోవచ్చు.

విద్యవల్ల వర్కర్లకు విజ్ఞానం పెరుగటమే గాకుండా, వారి సామర్థ్యాన్ని కూడా పెంచుకోవచ్చు. ఫ్యాక్టరీల ఆవరణల్లో నడుపుతున్న విద్యా తరగతులకు వర్కర్లు పనిసమయం ముగిసిన తర్వాత హాజరై ప్రారంభంలో వ్రాయుట, చదవటం, లెక్కలూ నేర్చుకుంటున్నారు. ద్వితీయ ప్రణాళిక కాలంలో తెరువదలచిన 16 తరగతులకుగాను తెలంగాణా ప్రాంతంలోని కొన్ని నిర్దిష్ట ఫ్యాక్టరీలలో 14 తరగతులు తెరిచారు. ఒక్కొక్క ఫ్యాక్టరీకి ఒక ఉపాధ్యాయుణ్ని నియమించారు.

నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం, పుష్కాల కొనుగోలుపై ఒక్కొక్క దానికి రు. 200 ల కేటాయింపు చొప్పున ద్వితీయ ప్రణాళికలో 37 ఫ్యాక్టరీలలో గ్రంథాలయాలు నెలకొల్పాలని ఆశించాం. అదే రు. 5,000 వ్యయంతో 22 గ్రంథాలయాలు మాత్రమే స్థాపించగలిగాం. గ్రంథాలయాలు తెరిచేందుకు కావలసిన సదుపాయాలను సమకూర్చడానికి కొన్ని ఫ్యాక్టరీలు ముందుకు రానందువల్లనే యీ పథకం పూర్తిగా అమలుపరచటం సాధ్యంగాలేదు.

మారు, అంతకంటె ఎక్కువ కార్మికులతో నడుపుతున్న వ్యాపార సంస్థలు అనుసరించేందుకై 1946 పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తర్వులు)చట్టంక్రింద కేంద్రప్రభుత్వం ఆదర్శమైన నిబంధనలను రూపొందించింది. 1948 ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం విద్యుచ్ఛక్తివాడడంతో 20 అంతకుమించి కార్మికులు పని చేస్తున్న ఫ్యాక్టరీలన్నిటికి, రు. 400 ల వరకు నెలసరి ఆదాయంగల కార్మికులకూ, గుమాస్తాలకూ వర్తిస్తుంది. దేశంలో మొదట అతి పెద్ద పరిశ్రమలకే వర్తించిన 1952 ఉద్యోగుల ప్రావిడెంటు ఫండుచట్టం ఇప్పుడు తోటలు, గనులు, వార్తాపత్రికలు, అగ్గిపుల్లల ఫ్యాక్టరీలు, రోడ్డు మోటారు రవాణా సంస్థలు, చిన్నట్లు తయారుచేసే పరిశ్రమలతో సహా మొత్తం 88 ఇతర పరిశ్రమలకు విస్తరింపజేయబడింది. ఈ చట్టం, మూడు న వత్సరాలుగా పనిచేస్తూ 50 మంది అంతకంటె ఎక్కువమంది గల ఫ్యాక్టరీలు, సంస్థలకు వర్తిస్తుంది. కరువుభత్యం, ఆహారభత్యానికిచ్చే డబ్బుతో సహా నెలకు రు. 500 లకు మించకుండా జీతం పొందుతూ, ఏడాది పొడువునాగాని లేక ఏడాదిలో 240 రోజులకు తగ్గకుండా పనిచేసిన కార్మికులు వారి అనుమతితో నూటికి 6 1/4చొప్పున ప్రావిడెంట్ ఫండుకు చెల్లించవలసి ఉంటుంది. అలాంటి వర్కర్ల విషయంలో యజమానులుకూడా అంత మొత్తాన్ని చెల్లించవలసిందిగా ఆజ్ఞాపించటం జరిగింది. బొగ్గు గనుల ప్రావిడెంటు ఫండ్ పథకాల క్రింద కూడ ఇదేరకమైన నియమంఉన్నది. ఈ పథకం రాష్ట్రంలోని బొగ్గు గనులలో అమలులో ఉంది. 1923 కార్మికుల నష్ట పరిహార చట్టం ఉద్యోగంలో ఉండగా ప్రమాదానికి గురైతే గాని, అలాంటి ప్రమాదాల మూలంగా మరణించటం, దుర్బలుడవటం గాని జరిగితే నష్ట పరిహారం చెల్లించాలని నిర్దేశిస్తున్నది. నెలకు రు. 400 ల వరకు గడిస్తున్న ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. పతినిధి, అవరజావకాశాల్ని పెంచుతూ ఈ చట్టం 1959 లో సవరించ బడింది.

1948 ఫ్యాక్టరీల చట్టం, 1952 గనుల చట్టం వర్తించే పరిశ్రమలలో క్యాంటీన్లు, ఉయ్యాలలూ, విశ్రాంతి మందిరాలు, వైద్య సహాయం, సంక్షేమాధికార్ల నియామకం వంటి సౌకర్యాలు కల్పించవ బద్ధాయి మైకా గని కార్మికుల సంక్షేమ నిధి మూలంగా వారికి వైద్యం, విద్య, వినోద సదుపాయాలు సమకూరుతాయి. ప్రమాతిశిశు సంక్షేమ కేంద్రాలు గల అనేక వికిత్సాలయాలలో కాగనిస్తే కార్మికుల వైద్యావసరాలు తీరుస్తున్నారు. 1936 వేతనాల చెల్లింపు చట్టం. 1948 కనీస వేతనాలచట్టం సవరించి వేతనాలు క్రమబద్ధం చేస్తుంటారు. 1936 చట్టం జమ్ము కాశ్మీరం తప్ప భారతదేశమంతటా అమలులో ఉన్నది ఇది ఫ్యాక్టరీలో గాని రైల్వేలోగాని నెలకు రు 400 ల లోపు జీతం పొందుతున్న ఉద్యోగులకు వర్తిస్తుంది. కనీస వేతనాలచట్టం ప్రకారం షెడ్యూలులో పేర్కొన్న పరిశ్రమల ఉద్యోగులకు చెల్లించవలసిన కనీస వేతనాలను ప్రభుత్వం నిర్ణయించాలి అటువంటి నిర్ణయం చాలా పరిశ్రమల విషయంలో జరిగింది

పారిశ్రామిక గృహనిర్మాణ పథకంక్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు, చట్టబద్ధమైన గృహ నిర్మాణ బోర్డులకు పారిశ్రామిక యజమానులకు, రిజిష్టరైన పారిశ్రామిక కార్మికుల సహకార సంఘాలకు కేంద్రప్రభుత్వం సబ్సిడీలు ఇప్పులు ఇస్తుంది.

పారిశ్రామిక రక్షణ ఆరోగ్యం సంక్షేమ మార్గాలలో వర్కర్లకు విద్య గరిపేందుకై హైద్రాబాదులో ఒక క్రొత్త సంస్థను నెలకొల్పాలని నిశ్చయించారు. ప్రమాదాలను వీలైనంత వరకు నివారించటానికి రక్షణ పథకాలను కనుగొనేందుకై యీ సంస్థలో పరిశోధనలు జరుగుతాయి. అంతేగాకుండా ప్రాజెక్టరుతో సహా ఒక వ్యాసును కొని యీ సంస్థవరం చేసి వైజ్ఞానిక విలువగల చిత్రాలను రాష్ట్రంలో వివిధ పారిశ్రామిక కేంద్రాలలో ప్రదర్శించాలని సంకల్పం. చిన్న మోదలు యంత్రాలు కూడా యీ సంస్థలో ఏర్పరచటం జరుగుతుంది. సంస్థను నెలకొల్పటానికి భవన నిర్మాణ స్థలం యీ.మధ్యనే కొనటం కూడా అయిపోయింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కార్మిక రంగంలో చెప్పుకోదగిన ఫలితాలు సాధించినా ఇంకా చేయవలసింది ఎంతో వుంది. రు. 45. 87 లక్షల వ్యయంతో 'బి' తరహా కార్మిక సంక్షేమ కేంద్రాలు ఇరవై స్థాపించాలని ప్రతిపాదించాం. తృతీయ ప్రణాళికా కాలంలో పదివర్కర్ల విద్యాతర గతులు ప్రారంభించాలనీ గూడా సంకల్పం. కార్మిక తరగతుల వారికి వినోద సౌకర్యాలు సమకూర్చేందుకై రెండు అరుబయలు రంగస్థలాలు గూడా నిర్మింపబడుతవి.

గుంటూరు మిర్చి

(3వ పేజీ తరువాయి)

వడ్డీకి అప్పయిచ్చుటకు గుంటూరులో కేంద్ర వేర్ హౌసింగు కార్పొరేషను వారు మార్కెటింగు కమిటీ గిడ్డంగులలో నిల్వచేసుకున్న సరుకు మీద రైతులకు సుమారు రు. 31,450 విలువగల సరుకు రూ కు ఆక్టు, పెట్టుకువి సుమారు 163 రైతులకు అప్పులిచ్చిరి. సరుకు నిల్వకు కూడా సాంకేతిక సహాయము చేయుచున్నారు. కమీషను ఏజెంట్లు చేతులలో క్రయ విక్రయఘలున్నప్పుడు పలుకుబడి కలిగిన ఏ కొద్దిమందికో మాత్రము హెచ్చువడ్డీకి అప్పిచ్చుదురు. వారివద్ద అప్పు పుచ్చుకున్న రైతు ఏదో విధముగా సరుకు వారికమ్మవలసినదే.

నిర్దిష్ట ప్రదేశములలో మాత్రమే మిర్చి వేలము జరిగేయడల కొనుగోలు. దార్లందరు. అచ్చటికి రారని సరైన ధర రాదని యొకవాదన. సరుకు కొనదలచుకొన్న వారందరు అచ్చటికి వచ్చి తీరుదురు. రైతులకు యార్డు సిష్టము వలన పుట్టిక నీనఘు రు. 25 లుభము. ది. 15—2—60 మొదలు 20-9-60 మార్కెటింగు యార్డులలో జరిగే క్రయ విక్రయములు గమనించినట్లయితే ఆ వాదన అర్థ రహితమని తెలుసు. యీ అరు మాసములలో సుమారు 7500 మంది రైతులుసరుకు నిర్దిష్ట స్థలములలో రు 58.60 లక్షల విలువగల 11568 పుట్ల మిర్చి విక్రయించబడినది. ఏరైతైనను నిర్దిష్ట స్థలములలో క్రయ విక్రయ పనితనలన తమకు సక్షమని భావించు చేకియురతెనా" లేదు. మిర్చిమొదలగు కమర్షియలు పంటలు నిర్బంధ వేలములో నిర్దిష్ట ప్రదేశములలో క్రయవిక్రయములు జరుపుట మంచిదా కాదా యను సమస్య రైతుల కందరికి అన్ని ప్రాంతములకు సంబంధించినదే గాని గుంటూరు సీమకు మాత్రమే కాదు.

ఆంధ్రప్రదేశములో 1959-60లో సుమారు 3,84,200 యకరాలలో మిర్చిచేయబడి సుమారు 97,000 టన్నులమిర్చి పంటపండినది.ఆంధ్ర జిల్లాలలో మిర్చికి గుంటూరుజిల్లా ముఖ్యముగనుక హెచ్చుమందిరైతుల మేలుకొరకు నిర్దిష్ట స్థలములలో క్రయ విక్రయములు జరుగుపద్ధతి అమలులో పెట్టబడినది. రైతులకది మూడునాళ్లముచ్చటయేగాక శాశ్వత ముగానుండులాగున ప్రభుత్వము స్టేఅర్డరు రద్దుచేసి తిరిగినిర్దిష్ట స్థలములలో వేలము ద్వారా మిర్చి క్రయ విక్రయములు జరుపబడునని మిర్చి రైతులు ఆశించు చున్నారు. లేనిచో ఆర్థికి నాలి తోడైనట్లు యెరువుల కొరకు మిడతల దాడికి ప్రభుత్వవు నిలువుదల ఉత్తర్వు తోడైమిర్చి రైతులకు మిక్కిలి నష్టము వాటిల్లును

తుంగభద్రకాల్వపై పడవలు

కర్నూలు, డిసెంబరు 30

కర్నూలు సమీపంలోని తుంగభద్రకాల్వపై పడవలను నడపటానికి ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసిందని కర్నూలు కలెక్టరు ప్రతికా విలేకరులతో అన్నారు. ఈ పథకానికి రు. 22 వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు. తుంగభద్రకాల్వ ఇతర ప్రాంతాలలో, ముఖ్యంగా ఇక్కడికి 55 మైళ్ళ దూరంలో ఉన్న యాత్రాస్థలమైన మంత్రాలయంవద్ద కూడా పడవలనడిపే విషయం ప్రభుత్వపరిశీలనలో వున్నట్లు వారు చెప్పారు.

శ్రీశైలంవద్ద కృష్ణానదిపై పడవలు నడిపే విషయాన్ని గురించి, శ్రీశైల దేవస్థానం సలహాసంఘం ఆలోచిస్తుందనికూడా వారన్నారు.

[3వ పేజీ తరువాయి]

ధ్వనించడానికి "తరుణీ!" అని ఏక సంబోధన. పలుక దగకుండుటలోని యుక్తతను బోధించడానికి లేదా, ముందు వాక్యంలో అన్వయించేటట్లుగా "గురుపుత్రీ!" అనేది రెండో సంబోధన కూర్చబడ్డవి. ఇట్లా రెండు సంబోధనలను కూర్చడంలో భట్టారకుని విశిష్ట భావాన్ని బోధపరచుకోగలడంసామాన్యులకుఅలవికానిపని. ఇక్కడ ఈ సంబోధనల చిక్కు తీరిపోయింది కదా మీకు శాస్త్రిగారూ! ఆ జ్ఞాపకం వచ్చింది ఇక్కడ ఈ "పలుకుల"కు ఇంతటి కనువిప్పు ప్రాధాన్యం వుందా? అని ఆశ్చర్యపడుతారు మీరు. దీనికి కొంచెం వెనుకవున్న యీ పద్యం చదువుకోండి.

లోకనిందయగు నిర్థము :

"అకచు డత్యన్త విషాదాకులుడై లోకనిందయగునర్థము నీ వాకునకు దెచ్చు టుచితమే? నాకు పసౌదరివి నీవు నా చిత్తమునన్."

ఇక్కడ కచుడంటున్నాడు. "ఓదేవయానీ, నీవు నన్ను వివాహమాడుమనెదవు. ఇది లోకనిందయగు. ఏమీ? నీవు నాకు సహోదరివి. అంటే ముందు పద్యంలో చెప్పబోయేటట్లుగా "గురులకు శిష్యులు పుత్రులు" అనే ధర్మాన్నిబట్టి చెప్పకొంటున్నాడనుకొంటారు సామాన్యంగా భాషా సేవకులు. అట్లా అయితే, రెండో పద్యం (గురులకు శిష్యులు పుత్రులు అనేది) మొదట చెప్పి, ఈ పద్యం (అకచుడత్యన్తం"అనేది) అర్థం తరువాత చెప్పవలె. అట్లావుందా ఇక్కడ? లేదుకనుక బాషాసేవకుల అర్థం తప్పు. అసలేమంటే "సహోదరివి" అనే పదస్వారస్యాన్నిబట్టి—"నీ చెవని కరుపునుండి వచ్చితివో నేనూ అతని కరుపులోనుండే వచ్చినాను (కచుడు శుక్రునికరుపు జీల్చుకొని వచ్చినాడనుకథ యిక్కడ గుర్తుండాలి) కనుక ఒక కరుపునుండి వచ్చిన సహోదరులకు వివాహం "నీ మాటకు రావచ్చువా?" అని ఆ మాటకే యెక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. అదే అమె ఇంకొకసారి "శుక్రు దయ చూడుము" అనడం (ఇక్కడ విశిష్టార్థం వుంది) పల్లకిరిగి యిక్కడ "ఆ పలుకులు!—ఆ మాటలా?" అని వాని అనౌచిత్యంపు ప్రాధాన్యంతో వాక్యార్థం ముగించాడు కనుక. ఇక్కడ "వాకునకు" అనే పదాన్నిగూర్చి శతఘంటల వెంకట రంగయ్యగారి వివరణం చూడండి శాస్త్రిగారూ! మీకు బోధపడుతుంది, ఇక్కడి తత్త్వం.

ఇంకొకటి— మీ వాక్యమధ్యం సంబోధనల్లో నాల్గోది. పద్యం మొత్తం చాస్తాం"నన్ను వివాహమై సహపుసంసదన! యీలలితాంగిదొట్టి యీకన్నియ లందరున్ దివిజకన్నెలతో నెనయైనవారు నీటుసేయుగ నృపతీ! నీవు నా పోత్తమ! వాసవు బోలి లీలతో నిన్నరలోక భోగము లనేకము లందుము నీవు నాపుడున్."

దీంట్లో "సృపోత్తమ" అనే సంబోధన, హక్కు మధ్యంలో వుందని రాశాను మీరు. "ఎనయైనవారు" అనే విధేయవిశేషణం, విశేష్యానికి తరువాతే కనిపిస్తుంటాయి అది వాక్యపదానాం అనిసహజంగానే గుర్తిస్తారు ప్రతివారూ కూడా. భాషాసేవకుల పనుకొంటున్నవి మీకుందుకు తెలియలేదో? ఇంకొకటికూడా మీరు గుర్తించలేదు. నన్ను వివాహమై సహపుసంసదన! యీలలితాంగిదొట్టి" అనేచోట మొట్టమొదటివున్న "సహపుసంసదన!" అనే సంబోధన మీకు తెలియలేదు తెలిస్తే దాన్నే మొదట అడుగవలసింది. అది తెలియలేదు. కనుకనే అడుగలేదు. అడిగినపుడు దానిసంగతిని విచారిస్తాం. ప్రకృతం.

"నీకున్నతిన్ - గొప్పగా." ప్రేమిసేయుటకు, తులలితాంగిదొట్టి - ఈ కర్మిష్ట మొదలుకొని యీ కన్నెలంతా దివిజకన్యలతోఎనయైనవారు. సరినమానమైనవారు" ఇక్కడికి వాక్యం ముగిసింది. ఈ సందర్భం విశదంగాచెప్పందేమీకుబోధపడదు. దేవయాన -శుక్రుని కూతురు యయాతితో అంటున్నది. అతడు క్షత్రియుడు. తాను బ్రాహ్మణకన్య కనక వివాహమాడ దానికి సంకోచిస్తున్నారు. అందుకు సమాధానంగా ఈ మాటంటున్నది. ఈ కర్మిష్ఠాదికమంతా దేవకన్యా సమూహం వంటిది. నీవు రాజులలో శ్రేష్ఠుడైన ఇంద్రుడి వలె భోగాలను అనుభవింపవలసింది. అయితే బ్రాహ్మణ క్షత్రియ విభేదం అనలు ప్రతిబంధం యెట్లా తొలగుతుందీ అంటే దానికే అమె మొట్టమొదట సహుసనందన! అని సమాధానం చెప్పింది అంటే నీవు దేవాధీశుడై ఇంద్రుడైన సహుసుని కుమారుడవు (సహుసపదం ఇక్కడ అజహల్లక్షణామూలకమైన అర్థాంతర సంక్రమిత వాచ్య ధ్వనిపలన పై విశిష్టార్థాన్ని వ్యక్త పరచస్తుంది) నీకు దేవతల వరుసయే కాని యీ లోకపు వరుసల ప్రసంగంలేదు. (ఈ విషయంలో అరణ్య పర్వంలోని అర్జున నోర్వశీసంవాదంగమనించాలి)కనుక నన్ను వివాహము అతవయ్యారూ! ఈ కర్మిష్ఠాది కన్యాజనం అంతా దేవకన్యాజనం వంటిది. నీకు చాల (ఉన్నతిన్) గొప్పగా హర్షమును గల్గిస్తుందిరాజోత్తమునుడగునిందుడుదివిజకన్యలతో భోగమొందినట్లుగా నీవు కూడా భోగం పొందుతావు" అన్నది.

రాజుకు.యయాతికి దేవేంద్ర భోగం కల్గడానికి ఈ కన్నెలు ప్రధానం కనక వారికి దివిజకన్నెలతో సాటి దెల్పి దాన్ని ప్రధానంగా వాక్యార్థం (విధేయం) చేయడంలో వారి ప్రాధాన్యం వ్యక్త పరిచాడు భట్టారకుడు. ఇది సరిగా ఉద్దేశ్య విధేయ భావంలో తెలుసుకొంటే లేక బోధపరచుకొంటే ఇక్కడి సంబోధన చిక్కు తీరుతుంది.

మరొకటి—

"ఏను గడుందనువాడ మహానియమ సమన్వితుడ బృహస్పతి సుతుడన్ మానుగ వచ్చితి నీకును భాసునిభా! శిష్య వృత్తిపని సేయంగన్"

ఇక్కడ "నీకు శిష్యవృత్తితో పని జేయడానికి ఓకుక్కాబార్యా! నేను వచ్చాను"అని అర్థం. అనుకొని వాక్య మధ్యంలో సంబోధన అన్నారు శాస్త్రిగారు. ఒక భ్రమ మరొకభ్రమను కల్పించింది. ఇక్కడ పద్యం సరిగా అర్థంకాక తప్పుదోవన పడ్డారు. వారనుకొన్న అర్థం తప్పు. ఏమంటే అపుడు "మానుగ", "నీకును,"పనిన్ ఈ మూడు మాటలు కూడా వ్యర్థాలవుతవి. చచ్చుపుచ్చు కవిత్వాల్లో వలె వ్యర్థపదాలు నన్నయ కవిత్వంలో వుండవు. అర్థము తాత్పర్యము బోధపరచుకొంటే ప్రతిదానికీచక్కనీ స్వారస్యం వుంటుంది. వ్యర్థంగా, మానుగ, "జని, ఇలను, లలిన్" ఇత్యాదులు కదమకవితలలో కన్పడుతుంటవి కనుకను తాను తరుచుగా వాడుతుంటారు కనుకను అల్పులైన కవులు ఇక్కడి పదాలుకూడా అట్లానే ననుకొంటారు. అట్లాకాదు. ఇక్కడి తాత్పర్యం ఇది: "నేను బృహస్పతి కొడుకును, నీవు బృహస్పతి వారాధించేవాడవు. కనుక నీకుమానుగ అదరింపనసరి నట్టుగా వచ్చితిని. అయితే నేను నీకు పూజ జేయుమంటూనా? అనే ఆశంక కల్గుతుంటేచేసిన పని "భానునిభా" యనే సంబోధించినాడు. అనగా ప్రాతః పూజ్యపాదుడా! బ్రాహ్మణ మాత్రునకు భానుడట్టివాడే కనుకను కచుడు శుక్రుడుకూడ బ్రాహ్మణులే కనుకను ఇచ్చటి స్వారస్యం (గ్రహించుకోవాలి) "నాకిక్కడ చేయుటకు పని, శిష్యవృత్తి" నేనిక్కడ కర్తవ్యమును శిష్యవృత్తిగా నేర్పరచుకొని వచ్చితిని" అన్నాడు. ఇచట "భానునిభా!" యను సంబోధనమూ "పని సేయంగన్" అనుచోట "పని" అనే ప్రథమాన్త పదమున్నూ యీ అర్థాన్ని సమర్థిస్తవి. ప్రథమాంతార్థం ప్రధానం కదా! అందువల్ల శిష్యవృత్తి, పని" అనియే తేలుతుంది. అంతేగాని "శిష్యవృత్తితో పనిచేయుటకు వచ్చినాను" అనే అర్థంరాదు. అపుడు 'శిష్యవృత్తి పని జేయంగన్' అని వుండాలే అప్పటికి "వృత్తి" అని పదం వ్యర్థం అవుతుంది. "భానునిభా! అనేది ప్రాతః పూజోపాదుడు అర్థాన్ని అజహల్లక్షణతో అర్థాన్తర సంక్రమిత వాచ్యధ్వనియై వ్యంగ్యం చేస్తుంది. "మానుగన్" అనేది 'బృహస్పతి సుతుడన్' అనేదాని సన్నిధిలో వుంటే పై అనే అర్థాన్ని బోధిస్తుంది. ఇందుకు తరువాత శ్రీ అక్షయ ముఖ్య సాధకం అదెట్లాగంటే- "వినీనయాజిం చిన బృహస్పతిం బూజించినయట్లు" యని పుత్రుడు తలంచితాడు. ఇట్లా అర్థం కానిచాడు 'మానుగన్' 'సేయంగన్' ఈ రెండు క్రియావిశేషణాలకూ గూడా అన్వయం సార్థకంగా సరిగా పొసగుపోటుకాదు. బాగా ఆలోచించాలె. ఇక్కడమూలం ఇలావుంది.

అనురేన్ద్రవురేశుక్రం దృష్ట్వా వాక్యము వాచహా! ఋషేరంగిరసః పౌత్రం పుత్రం సాక్షాద్బృహస్పతేః నామ్నాకచ మితి భ్యాతంశిష్యంగృహ్ణాతుమాంభవాన్!బ్రహ్మాచర్యంచరిష్యామిత్వయ్యహం నవరమంగురో అనుమన్యస్వమాం బ్రహ్మన్ సహస్రం పరివత్సరాన్"

ఇక్కడి "అనుమన్యస్వ" అనేదే "మానుగ" అయింది. సరి ఇక్కడ సంబోధన చిక్కుతీరిందా శాస్త్రిగారూ వాక్యమధ్యంలోలేదుకదా ఇది ?

ఇక'నన్నేలిన దేవయానకునరేశ్వర భర్తవుగాన' అనెదాని విషయం ఆలోచిద్దాం. ఇక్కడకూడా పద్యం పూర్తిగా రాయందే సరిగా బోధపడదు. అట్లా రాస్తాం.

"నీల గళోపమాన! కమనీయ గుణోన్నతి నెప్పజాలు,నన్నేలిన దేవయానకు నరేశ్వర భర్తవు గాన నాకు సుంబోలగ భర్తవీవ! యిది భూసుత ధర్మ పథంబు, నిక్కువంబు.అలును, దాసియున్, సుతుడునన్నవివాయని ధర్మముల్ మహాన్"

ఇక్కడ "నరేశ్వర" అనేది సంబోధన అనుకోవడం పద్యం సరిగా అర్థం గాకనే. "నరేశ్వర భర్త" అనే ఏక పదం అది: 'రాజవైన మగడవు- (భరించు వాడవు) అని దాని యర్థం ఇది"కానవాకునుం బోలగ భర్తవీవ" అనితరువాతసుండినాల్గవ చరణంలో చెప్పబోయే దాన్ని పరకున్న అర్థానికి ఉపపాదకంగా తెల్పబడింది. ఈ విషయం వెంటనే వున్న గద్య" అక్షే పయానిం బరిగ్రహించి నన్నవత తద్దనం బగుట నేనును భవత్పరిగ్రహంబ కావున" అని యింకను వ్యక్తంగా " పరిగ్రహ " శబ్దంలో బోధ పరుచ బడినది. ఈ పద్యంలో ఇంకను జాల మంచి స్వారస్యం వుంది. దానిని సాహిత్యవేత్తలు మాత్రమే గమనించగలరు. మాసి భాషా మాత్ర సేవకులకు తెలియరాదు.

ఇక మిగిలిన వాని విషయంలో గూడా సంస్కృతం మూలంతో సమన్వయించుకొని భట్టారకుని కవితా సామాన్య లక్షణాన్ని జాగ్రత్తగాగమనించుకొని బోధపరచుకోవాలె.తీరికలేక నేను అన్నింటికనీ సమన్వయం వ్రాయలేదు. అపుడు భాషా సేవకులకు పండలలో కన్పడ్డ వాటికి వేలల్లో సమాధానం జెప్తాం. భాషా సేవకులకు కొంతైనా సాహిత్య సేవలో అభిరుచి కల్గవలదని యింకొంచెమైనా నిరూపించాం.

ఇక అయిదవ దాని విషయం.-

ఈ నిరూపణవల్ల నన్నయ కవిత సామాన్యలక్షణం వాక్యమధ్యసంబోధనకాదనే తేలింది. కాగా రాజ్యంబు కంటెను రాణిన్దా అనేది సన్నివేశ కవితకాదనటం అప్రకరణం కాగా అన్న రంగసౌష్ఠవం నిష్ప్రతిబంధం అని స్పష్టం. ఈ అంతరంగ సాక్ష్యపు విలువ వైయాకరణులకుమాత్రమే సరిగా తెలియ నొచ్చుంది కాని తదితరులకు గాదు. అట్టి దానిని 'రయతువిచలత్తరంగము' అనే పద్యాన్ని మం. నిరూపించాం. అక్కడేమో మెడలలేక పోయారేం? ఏంతంటాలు పడ్డా ఇక్కడ నన్నయ యొక్క నిజ కవిత్వం బెరసిపుండనడాన్ని విరాకరించి గలిత కవా మీరు? కవితా గానపు జేత అతని పద్యాన్నిటికు తీసుకొన్నారనే ఏవా ప్రకరణం చేరినదగిం పరకు నన్నయ కవిత్వం తమ వాత ఎట్టన్న కవిత్వం కలిసేవున్న పని మారే పొప్పాకో తప్పదు కదా. ఇంకను మిగిలిన అరణ్య పర్వశేషభాగంలో నన్నయ కవితను అనాఘాతాన లక్షణాలతోను ఎట్టన కవితను సుస్పష్టంగా విడమరచి చూపితిమి. ఇంత మిశ్రితముగానున్న దీని కాధారమున "గజం మిథ్య, పలాయనం మిథ్య" అనే ప్రత్యక్షాపలాపమే కదా! ఈ మాత్రంగా పదాల మొదలైన వాటిని ఆదరకం వల్లనే "ప్రబంధ పరమేశ్వరుడు అంటారా? అని ఒక అనాలోచిత ప్రసంగానికి ఎట్టన్నవారే స్వయంగా ఎన్నికయై ప్రబంధ పరమేశుడనంగ నరణ్య పర్వ శేషాన్నియమాచరించితా"అనే, "తద్రచనయకా నారణ్య పర్వశేషము పూరించి" అనీ సమాధానం చెప్పినారు. ఇక్కడ ఎన్నికతో "అన్నియము, పూరణము" శ్లాఘనీయితి నన్నాడే కాని "రచించితిన"ని ఎట్టన్నవా రనలేదు. ఈ పదాల కర్థం తెలిసినా, ఇటువంటి అప్రసంగం పుట్టనేపుట్టదు. మరొక విధంగా "ప్రబంధ పరమేశ్వర" బిరుదం ఎట్టన్నకు రాలేదనే ఇక్కడనే వచ్చిందనీ అయన స్వయంగా ఎన్నికయై ప్రబంధ పరమేశ్వరుడనంగ నరణ్య పర్వశేషాన్నియమాచరించి అని రాసుకొన్నారు. ఈ విషయంలో ప్రతి పదులు మరి వారు కథపుడానికి పిలు లేకుండా ఎట్టన కవితారూపు ప్రభావంతో గూడా మా "ఎట్టన్న"వ్యాసంతోనే సువిశదంగా అప్రకరణ్యంగా నిరూపించాం. పదాల అర్థం సరిగాతెలియలేక అసలు గ్రంథాలనే సరిగా చూడకు చూచినా సరిగా సమన్వయం చేసుకో లేక నోటికి వచ్చినట్లెల్లా అనడం చేతికిచ్చిన జెల్లా రాయడం ఇదే పనిగా పెట్టుకొన్న వాళ్ళకు గూర్చి ఇంతే సమాధానం బ్రర్తృహరి "జ్ఞానల వదుర్విదగ్ధం బ్రహ్మపురుషం నరాజయతి" అని చెప్పాడు.

ఇక శాస్త్రిగారి పరిశీలక సమగ్రత కుదూపారజాలను పరిశీలిద్దాం. "కొని నాగపురమున కొనరంగజని రమ్య హర్మ్యాంబునందునెయ్యమునను నిదె ఇక్కడ నన్నయ కవితలో శాస్త్రిగారు పూర్వ ఖండంలో కేవలి యతివ్యత్యయాన్ని గమనించారు. ఇక్కడైన వారి పరిశీలన ఎంత తప్పా ఎంతటి అసమగ్రమో నిరూపిస్తాం.

కొని నాగపురమునకునుజని నిజ రమ్యహర్మ్యాంబునందు నెయ్యమునను నిచి (అది. వఅ. 128. అని 190 కనం॥ పేమూరి వెంకటకృష్ణమ్మ సెట్టిగారు ముద్రించిన భారతంపాఠం ఇపుడు యతిభ్రంశం ఏదీ? దీంతో శాస్త్రిగారి పరిశీలన ఎంతటి సమగ్రమో, ఎంతటి సరైనదో తేలింది కదా! భట్టారకుని కవితలో వ్యర్థపదము ఉండబోదని"ఉనరంగ"అనే శాస్త్రిగారి ఇంకొకటి పాఠంవ్యర్థపదం తోడిది. నన్నయ భట్టారకునిది కాదని స్పష్టమేకదా!

వహ్నియు భయమును వఱవును గఱవును నాదిగాగలయెగ్గులతకై (సభా.అ 272. ఇది కూడా హ్రస్వ యతివ్యత్యయానికి (పూర్వఖండంలో) ఉదాహరించారు శాస్త్రిగారు.

ఇక్కడ హ్రస్వచినపాఠంయిది.

పగయును, భయమును, సగయును గఱవును నాదిగాగల యెగ్గులతకై బుడమి"

వెనుకటిది నన్నయ పాఠంకాదు. ఏమంటే పెమకటినుంచి గుణవాచకపదమునే ఇక్కడ వాడబడినవి చూడండి.

ఘరుణి వ్యాజకల్ల పథివ్యక్తి యుద్యోగెయ్యంబు, తోడ,

రాజపంచపలయు రాజ వల్లభులయు దస్యులయు జాఠ పణిగెరుపు భయబగయును భయమును పగయును గఱవును నాది గాగల యెగ్గులవగఁబుడమి.

అదిగాగల యెగ్గులలో కవచపు ఎచ్చటు సుణదాచకములు పరిచయతవి. కాని పమ్పు పరిపతవె ఇకలతు నాటెప్ప పలె "వమ్పుచాద్ధ" అని అధిదానికి క్రమంలోలాక్ష్మణకంబాదవం క్రమభంగం వ్యతిరేకాధంగం కూడా కాగా సమతయను సుణము చెడుతుంది కనక దాన్ని నన్నయ భట్టారకుడు వాడదనుటేసరియగును. అతని శయ్యను పాకమును పలగా గుర్తించవలె. కాగా యీ గెంతు శాస్త్రిగారి పరిశీలనా సమగ్రతకు యుక్తికు నిపుణులే కదా!

ఇకవారి వ్యతిరిక్తపాహరిస్తాం.

యువనంబులోగన్న బొలతులిద్దరు దాతయును విధాతయు వారి యసు పయింపు (అది-1-ఆ-119 ప.)

ఇక్కడయతి వ్యత్యయం అన్నారు శాస్త్రిగారు." దాతయను విధాతయు వారి యనువయంచుటి అంటే అతచు లు కనగా యతి భ్రంశం పొయిందాలేదా?అదికాదయ్యా! అసు విధాత మూలంలో లేదు దాత. విధాత లిద్దరే మూలంలోవున్నారు? అంటారా? అట్లా అయితే, "అసువు యించడం" మాత్రం మూలవిరోధం కాదా? కనుక అపాతం తప్పే. ఇక మూలంతో సమన్వయించిన "పాకం" ధాతయను విధాతయు వారియసువు యింపు" అని "వారియసు" అనుసన్నిధి. మాది సమన్వయము. శ్రేయస్సు సుచింపుగా (అది. 4. ఆ. 29.) ఇత్యాది పదాలను బట్టి నన్నయ గారి శైలి. అదిగాక ఈ పాకమే మూలానుసారంగా వుంది. ఇక్కడి మూలం- యిది పటునయజ్ఞాత్మీయ ధాతా విధాతా యోచితక్రియాన్నిత నిత్తడ్డపః" అని అక్కడి సమన్వయమే "వారియసు" అనుచోటి సమన్వయం గ్రహించుకోవాలి.

ఇట్లా అతిసులువుగా మూలానుసారం నన్నయ కవితా సామాన్య లక్షణాన్ని గమనింపజాలక యతిభ్రంశాని కుదాహరించే ప్రతిభ ఎంత గొప్పదో విజ్ఞులే నిర్ణయిస్తారు. ఇంకొకటి.

అతిఘను లజ్ఞావనతయను సక్కన్యపైబడి లజ్జయు బావగడను (అది 3—38) "ప్రతిభితాంత తపస్వినిం" అని మూలం. నిగ్గుతో, దీనురాలు కాలువే యాడకయున్నదని భావం కదా తెల్పాలె. అపుడు పాఠం యెట్లా వుండాలె. "అతిఘను లజ్ఞా నిహతయగు"నని యుండాలె. ఇట్లాని మరొకచోట"దేపయాన యయాతిచేత వంచితురాలై తండ్రివద్దకు బోయు సందర్భంలో.

"పతి విహితాను రాగముసు" అని వుంది. అది తప్పు ఏల ?

"పతివి హితానురాగముసు దార్గవ పుత్రి యయాతి చేత వంచితయయి వాడు దానవికిచేసిన నెయ్యమెరింగి" ఇది పద్యం. ఇక్కడ పతివి హితాను రాగం శబ్దిష్ట మాఅనురాగమే కాని జీవయాని మీది అనురాగం కాదు కదా? వాడు దానవికిచేసిన నెయ్యం" చేత అదిపున రుక్తం అవుతుంది. కనక విహితానురాగం అనివుండ

కటాంగా రాష్ట్రంపై లుముంబా సేన దాడి

బలూబా తెగతో కలసి పోంబే ప్రభుత్వాన్ని కూలదోయడానికి కివూ నుంచి పయనం

లియొపాల్డ్‌విల్లి, డిసెంబరు 30

శ్రీ లుముంబా అనుచరులు స్టాన్లీవిల్లి ప్రభుత్వ సేనలో 200 మంది కాకలు తీరిన యోధులు నిన్న కివూ నుంచి బయలు దేరి, 150 మైళ్ళ దూరంలో వున్న కటాంగాపై దాడి చేయడానికి వెళుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ లుముంబా ప్రధానిగా వుండగా రేగిన కల్లోలాల సందర్భంలో కటాంగా రాష్ట్రం సర్వస్వతంత్రతను ప్రకటించుకుంది అయితే ఈ రాష్ట్రాధ్యక్షుడు శ్రీ మోసే పోంబే ఇటీవల లియొపాల్డ్‌విల్లి ప్రభుత్వాన్ని బలవరుస్తున్నారు. కటాంగాలోని బలూబా కొండ జాతులవారు పోంబేకు మనశాంతి లేకుండా నిరంతరం గెరిల్లా యుద్ధం జరుపుతున్నారు. ఆ బలూబా తెగతో ఈ లుముంబా సేనలు కలసి పోంబేను పతనం చేయగలవని అభిజ్ఞులంటున్నారు,

ఇటీవల స్టాన్లీవిల్లిలో బలూబాతెగ ప్రతినిధులు సమావేశమై "శాశ్వతంగా బలూబా ప్రభుత్వాన్ని" ఏర్పరచుకున్నట్లు ప్రకటించారు. ఈ ప్రభుత్వ సభ్యులు. అనుయాయులు కూడా స్వరాష్ట్రం మీదికి దండెత్తి వెళుతున్నారు. కటాంగాలో బలూబా ప్రభుత్వం నెలకొల్పి, జాతీయ కాంగోలో భాగంగా చేయడమే వీరి ఆశయమని తెలుస్తున్నది.

ప్రయాణీకుల రైలుపై బలూబా తెగ దాడి

ఐక్యరాజ్య సమితి, డిసెంబరు 30

పొరుగాలలకు వెళ్ళే విద్యార్థులతో సహా 800 మంది ప్రయాణీకులు సమితి ప్రతినిధుల రక్షణతో రైలులో వెళుతుండగా ఉత్తర కటాంగాలోని బుకావా సమీపంలో బలూబా తెగవారు దాడిచేసి భీభత్సం సృష్టించి పట్టు ఆక్కడికి వార్తలు చేరాయి.

ఈ దుర్ఘటనలో జరిగిన నష్ట వివరాలను తెలియజేయ వలసిందిగా సమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి శ్రీ పి. ఎస్. రూ ఉన్నత కార్యదర్శిని కోరారు, శ్రీ డాగ్ హామర్షెల్డు ఈ సంఘటన వివరాలు ఇంకా తెలియలేదని చెప్పారు.

కాంగో వ్యవహారాలపై సలహా లివ్వడానికి ఏర్పాటైన సమితి ఉపసంఘం నిన్న సమావేశమై నప్పుడు ఈ విషయాలు వెల్లడయ్యాయి.

ఈ సమావేశంలో శ్రీ రూ కాంగోలో శ్రీ లుముంబాను, రాజకీయ ఖైదీల నందరినీ విడుదల చేసి, ప్రజా ప్రతినిధి సభను సమావేశపర్చాలి, లేక పోతే మధ్యవర్తి సంఘం వల్ల, సంప్రదింపుల వల్ల లాభం వుండదు. అన్ని రాజకీయ పక్షాలు, అందరు నాయకులు కలసి సంప్రదించుకుంటేనే ఈ సమస్య పరిష్కారం కాగలదని మాటాడారు.

ఇతర తట్టస్థ రాజ్యాల దృక్పథం కూడా ఇలాగే నున్నదని శ్రీ రూ వివరించారట. శ్రీ డాగ్‌హామర్ షెల్డు ఈ సూచనలతో ఏకీభవించి, తగు కృషి చేయగలనని హామీ యిచ్చారని తెలుస్తున్నది

కార్యదర్శి, మధ్యవర్తులు జనవరి 3 న ఆగమనం

సమితి ఉన్నత కార్యదర్శి, మధ్యవర్తి సంఘం జనవరి 3 న ఇక్కడికి రాగలదని అధికార పూర్వకంగా ప్రకటన వెలువడింది

విరుద్ధ వార్తలు

ఎలిజబెత్ విల్లీ, డిసెంబరు 30

కాంగోలోని కటాంగా రాష్ట్రంలో రైలు ప్రయాణీకులను బలూబా జాతులవారు చిత్రవధ చేశారని వెలువడిన వార్తలు సత్య దూరమైనవని సమితి నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించింది

సమితి బిరిష్ సేనాని అయిన లల్లో హెన్రిబైరన్ యీ విషయమై ఆక్కడి కక్కడ పరిశోధించిన మిమ్మట యీ ప్రకటన జారీచేశారు

అయితే కటాంగా ప్రభుత్వం మాత్రం తన మామూలు కథనే వినిపించింది. ఎలిజబెత్ విల్లి నుంచి, 250 మైళ్ళ దూరంలో వున్న కామినాకు వెళ్ళుతున్న రైలుపై, బలూబా తెగలవారు బకుమా, నుకులాపులు, లూనా ప్రాంతాలలో దాడి చేశారని ఆ కథ.

ఆ రైలులోని 800 మంది ప్రయాణీకులకు 40 మంది మాత్రమే సురక్షితంగా చేరినట్లు, 20 మందికి పైగా చంపేసినట్లు, అనేకులు గాయపడ్డట్లు, ఇంకా అనేకులు పారిపోయినట్లు కటాంగా అధికారు లన్నారు.

బకుమా వద్దకు ఆ రైలు చేరినప్పుడు, ఆ రైలుకు కావలాగా వస్తున్న బిరిష్ సైనికులు, దాని రక్షణకై తగిన జాగ్రత్తలు వహించినట్లు నిన్న రాత్రి సమితి ప్రకటనలో అన్నారు.

ఔషధాల ధరలు తగ్గిపోవాలి

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కర్మార్కర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 30

ఔషధాల విశిష్ట లక్షణాలను, ప్రమాణాలను తగ్గించకుండా, ధరలను తగ్గించ వలసిన అవసరం వున్నదని కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడిక్కడ ఉద్ఘాటించారు

భారత ఔషధ నిర్మాతల సంఘం 18 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రి ఈ విధంగా అన్నారు "ఔషధ నిర్మాతలు తమ లాభాలను తగుమేరకు పరిమితం చేసుకోవాలి లేకపోతే ప్రజలు ఈ పరిక్రమను జాతీయం చేయాలని యోచించగలరు"

ప్రకటనలు, ప్రచారాని కయ్యే ఖర్చులను తగ్గించడం ద్వారా మందుల ధరలను తగ్గించ వచ్చునని శ్రీ కర్మార్కర్ సూచించారు.

"భారత ప్రభుత్వం ఇటీవల ఒక జాతీయ ఔషధ పట్టికను ప్రచురించింది దాన్ని ప్రజలలో ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నాము అందులో అత్యవసర ఔషధాలే కొన్నా ము మీరు కూడా ఆ మందులను అదే పేరులతో తయారు చేసి స్వేచ్ఛా వ్యాపారం కొనసాగనియండి" దని శ్రీ కర్మార్కర్ కోరారు.

నిజాంపట్నం

గత సోమవారం కుటుంబ నియంత్రణ దినోత్సవం జరిగింది శ్రీ శిష్టా రాజశేఖరం పిడేలు కచేరికూడ ఆ సందర్భంలో జరిగింది పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

తప్పుడు తూనికల రాళ్ల జప్తు: 25 గురిపై అభియోగం

కరీంనగర్, డిసెంబరు 30

తూనికల కొలతల ఇనస్పెక్టరు శ్రీ కె శంకరయ్య క్రిస్మస్ పండుగ వాడు కరీంనగరం పాతబజారు గంజ్ లలోఉన్న మిరపకాయలు ధాన్యం దుకాణాల మీద దాడి చేసి అనేకమైన తప్పుడు తూనికళ్ళను కొలతలను జప్తు చేశారు.

తూనికల కొలతల నిబంధనలను ధిక్కరించారనే నేరానికి దాదాపు 25 మంది వర్తకుల మీద స్థానిక మేజిస్ట్రేటు నేరారోపణ చేశారు.

మెథడిస్టు చర్చిల మహాసభ

హైదరాబాదు, డిసెంబరు 30

భారత పాకిస్థాన్ మెథడిస్టు చర్చిల కేంద్ర మహాసభ ఇక్కడ 31 డిసెంబరు నుండి జనవరి 7 వరకు జరుగుతుంది.

భారతదేశంలోని నలుగురు ప్రధాన బిషప్పులు ఈ మహాసభల వివిధ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు ఇలాంటి సభ నాలుగేళ్ళకో సారి జరుగుతుంది.

బిషప్ ఎస్ కే మండల్ ఈ మహాసభలకు ప్రారంభోత్సవం చేస్తారు

140 మంది ఎన్నికైన ప్రతినిధులు 100 మంది ప్రముఖ పరిశీలకులు ఇందులో పాల్గొంటారు

మెదకు జిల్లాలో పశు ప్రదర్శనం

మెదక్, డిసెంబరు 30

మెదక్‌జిల్లా పశుప్రదర్శనలో బలమైన పశువుల యజమానులకు కలెక్టరు శ్రీ టి ఎన్ కపూర్ బహుమతి ప్రదానం చేస్తూ వ్యవసాయక దేశంలో పశుగణం ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పారు

సమావేశానికి జోగిపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతవహించారు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా వ్యవసాయదారులకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని విరివిగా వినియోగించుకోవాలని ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో ప్రజలను కోరారు

జిల్లా పశుగణాభివృద్ధి శాఖాధికారి శ్రీ పురుషోత్తమరావు కలెక్టరుకు, సభికులకు స్వాగతం చెప్పారు.

నభూతోనభవం చలనచిత్ర ప్రదర్శనం జరిగింది.

కావు సారాయి బట్టీలపై దాడి

మధిర గ్రామాలలో 21 మంది అరెస్టు

మధిర, డిసెంబరు 30

మధిర సర్కిల్ ఇన్‌స్పెక్టరు నాయకత్వాన 24,25 తేదీలలో మడిపల్లి మొలుగు మాడు గ్రామాలపై పోలీసులు దాడి చేసి కావు సారాయి తయారు చేస్తున్న 21 మందిని అరెస్టు చేసి జామీనుపై విడుదల చేశారు వందల గ్యాలన్ల సారాయి ఊట, కొంత సారాయి కూడా దొరికింది.

సర్దార్ అజిత్‌సింగ్ నిర్బంధం

అంబాలా, డిసెంబరు 30

సిరోమణి గురుద్వార పారభాండక్ అధ్యక్షుడు సర్దార్ అజిత్‌సింగ్ బాలను అంబాల జిల్లాలోని రూపార వద్ద అరెస్టు చేశారు అకాలీ ఉద్యమంలో ప్రజలను రెచ్చకొట్టుతున్నాడనే నేరానికి ఇతనిని క్రిమినల్ లా సవరణ చట్టం క్రింద నిర్బంధించారు

ఇతనిని గత మే లో అరెస్టు చేసి యీమధ్యనే విడుదల చేశారు

బోనసు సంఘం అవధిపై పారిశ్రామికుల సూచనలు

అహ్మదాబాదు, డిసెంబరు 31

"కేంద్ర ప్రభుత్వం నియమించిన బోనసు సంఘంలో సభ్యుల పేర్లు పారిశ్రామికులకు అందోళన కరంగావున్నాయి లోగడ బోనసు సమస్యపై ఒక తీర్పు నిచ్చిన (అతీర్పును సుప్రీం కోర్టు తోసివేసింది) ఒక న్యాయ మూర్తిని ఈ సంఘాధ్యక్షులుగా నియమించడం మరింత విచారకరం

"ఈ సంఘ చేయవలసిన పనిని ప్రతి పత్తిని, అవధిని నిర్ణయించే ముందు పారిశ్రామిక ప్రతినిధులు ప్రభుత్వంతో చర్చించి, తమ దృక్పథాన్ని వెల్లడించే అవకాశం కల్పించడం న్యాయం, ధర్మం" అని అఖిల భారత పారిశ్రామిక యజమానుల సంఘాధ్యక్షులు శ్రీ సురోత్తం హాతీసింగ్ నిన్న కేంద్ర ప్రభుత్వానికి కాకతంతి పంపించారు.

నదీజలాల మలిన నిరోధక సంఘం

ప్రజారోగ్య సంఘం గోష్ఠిలో చర్చలు

పాట్నా, డిసెంబరు 29

నదీజలాలను మలినపరచకుండా చేసేందుకు దేశవ్యాప్తంగా ఒక సమగ్రపథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన నదీజలాల మలిన నిరోధక సంఘం ఒకదానిని నెలకొల్పే అవసరం చాలా ఉందని కలకత్తా భారత వైద్య పరిశోధనా మండలి ప్రజారోగ్యఇంజనీరింగ్ పరిశోధక విభాగం సమన్వయాధికారు శ్రీటి ఆర్. భాస్కరన్‌నేడిక్కడ అన్నారు.

ఇక్కడ జరుగుతున్న భారత ప్రజారోగ్య సంఘం వార్షిక సమావేశాలలోని శాస్త్రీయ గోష్ఠిలో వదీజలాలమలిన నిరోధనపరాన్ని గురించి మాట్లాడుతు పై విధంగా అన్నారు.

ఈ సమస్య ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా ఉందని, ఆయన అన్నారు.

ప్రత్యేకంగా నెలకొల్పే ఆ సంస్థ రాష్ట్రాలకు సాంకేతిక సహాయాన్ని శాస్త్రీయ సమాచారాన్ని అందచేయాలని ఆయన సూచించారు

మలిన జలాన్ని పరిశుద్ధి చేయడంలో నదుల శక్తిని గమనించి అంతవరకు మాత్రమే మలినజలాన్ని వాటిల్లోకి వదలడం వల్ల ఈ సమస్య చాలా వరకు పరిష్కార మౌతుందని ఆయన సూచించారు. దిన్ని గమనించే నదుల ఒడ్డున పరిశ్రమలను నెలకొల్పడం, పట్టణాల అభివృద్ధిని సాగించడం జరగాలని కూడా ఆయన అన్నారు

కర్మార్కర్ ప్రసంగం

ఆరోగ్యసమస్యా పరిష్కారానికి ప్రజల సహకారం అవసరమని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి కర్మార్కర్ నిన్న ఇక్కడ భారత ప్రజారోగ్య సంఘం అయిదవ వార్షిక సభకు ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్బోధించారు

గ్రామప్రాంతాలలో అనేక ప్రాథమికారోగ్య కేంద్రాలనూ, ఉప కేంద్రాలనూ నెలకొల్పాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోందని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అఖరయ్యే నాటికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు 2500 ప్రాథమికారోగ్య కేంద్రాలు నెలకొల్పుతాయని శ్రీ కర్మార్కర్ చెప్పారు

ఆరోగ్య సిబ్బంది కొరతగా వుందనీ, ఆ కొరతను తీర్చేందుకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు అమలు జరిపేందుకు కృషిజరగాలనీ ఆయన ఉద్బోధించారు

మంచి ఆహారాన్ని గురించి విస్తృతంగా జరుగుతున్న పరిశోధనా ఫలితాలను పూర్తిగా వినియోగించుకోవడం జరగటంలేదని ఆయన విచారం వ్యక్తపరిచారు.

పాఠశాలా విద్యార్థుల ఆరోగ్య రక్షణకు సమగ్ర పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విషయాన్ని పరిశీలించేందుకు శ్రీమతి రేణుకాదేవి అధ్యక్షతన నియమించిన సంఘం ప్రాథమిక నివేదికను సమర్పించిందనీ,తుదినివేదిక వచ్చే సంవత్సరారంభంలో అందజేయగలదనీ, శ్రీ కర్మార్కర్ అన్నారు.

సింహళం అధికార భాష

ప్రజాప్రతినిధి సభ ఆమోదం

కొలంబో, డిసెంబరు 30

సింహళభాషను అధికార భాషగా గుర్తిస్తూ, శ్రీలంక ప్రాతినిధ్య సభ నేడు అధికార తీర్మానాన్ని ఆమోదించింది సింహళ భాషను అర్థం చేసుకోలేని వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

దీర్ఘంగా చర్చలు జరిగిన తరువాత యీ బిల్లు పై ఓటు తీసుకోగా 88 మంది అనుకూలంగాను, ఇద్దరు వ్యతిరేకంగాను ఓటుచేశారు ఇద్దరు తటస్థంగా ఉన్నారు అంతకుపూర్వం తమిళ సభ్యులకు తమిళ తర్జుమాలు అందచేస్తే తప్ప, పార్లమెంటులో చర్చలు అర్థంచేసుకోడానికి వీలుండదని ఫెడరల్ పార్టీ సభ్యులు అన్నారు

ప్రభుత్వ ధనాపహరణకు ఎక్సైజు ఇనస్పెక్టరుకు శిక్ష

సికిందరాబాదు, డిసెంబరు 30

అచ్చంపేట రేంజి కేంద్ర ఎక్సైజు ఇనస్పెక్టరు ఎడ్విన్ జోసెఫ్‌ను ప్రభుత్వ ధనాన్ని అపహరించినందుకుగాను ఒక సంవత్సరం కఠిన కారాగార పత్యేశిక్షను 100 జమానా విధిస్తూ న్యాయమూర్తి శ్రీ ఎమ్ బి ఏ మూర్తి ఈ వేళ తీర్పు చెప్పారు

భారత సమైక్యతకు భాషాసమస్య పరిష్కారమే ఏకైక మార్గం

అల్పసంఖ్యాక వర్గాలకు సాంఘిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమాన హక్కులు

అఖిలభారత ప్రజా సోషలిస్టుపార్టీ సర్వసభ్య సభ చర్చించనున్న నివేదిక

భువనేశ్వర్, డిసెంబరు 30

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, పౌర బాధ్యతలు, అల్పసంఖ్యాక వర్గ సమస్యలు, లిపి, ఉద్యోగాల కేటాయింపు మొదలుగాగల అనేక అంశాలపై, అఖిల భారత ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, చర్చించి ఒక నివేదికను తయారు చేసింది.

దేశ సమైక్యతను సాధించడానికి, భాషా ప్రాతిపదికపై దేశాన్ని పునర్విభజించే కార్యక్రమాన్ని, తక్షణమే వాయిదా వేసి రాష్ట్రాలు విలీనంత కలసి కట్టుగా వ్యవహరించేట్లు చేయాలి. అని వారా నివేదికలో పేర్కొన్నారు.

ఇవాళిటినుంచీ మూడు రోజుల పాటు యీ పార్టీ సాధారణ సమావేశం జరుగుతుంది ఈ సమావేశంలో యీ నివేదికను చర్చిస్తారు

భాషా అల్పసంఖ్యాక వర్గాలు ఉన్న సరిహద్దు ప్రాంతాలనుగురించి ప్రస్తావించి, యీ వర్గాలు తమ హక్కుల రక్షణకై పోరుగున వున్న రాష్ట్రాలమీద ఆధారపడి ఉండటం జరిగితే, అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నదని యీ నివేదిక హెచ్చరించింది ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రజాభిప్రాయాన్ని సేకరించి, అవసరమైన ప్రాంతాలలో సరిహద్దులను పునర్నిర్మాణం చేయటం అవసరమన్నారు. ఆందోళనకు దిగేవర్గాలను అరికట్టేందుకు తగిన ఏర్పాట్లు చేయాలనీ కూడా ఇందులో పేర్కొన్నారు

"భాషా ప్రయుక్త రాష్ట్రాలు, భాషా అల్పసంఖ్యాక వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడేవి కాదు ఈ అల్పసంఖ్యాక వర్గాలు అన్ని ప్రాంతాలలోను ఉన్నాయి దేశాభివృద్ధితోపాటు వీరు అభివృద్ధి చెందుతుంటారు సమైక్య రాష్ట్రాల నిర్మాణంతోపాటు, అల్పసంఖ్యాక భాషా వర్గాల విధులను, హక్కులను దృష్టిలో ఉంచుకోవటం అవసరం" అని నివేదికలో ఇంకా అలా అన్నారు

వృద్ధిపొందుటకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల రక్షణకు హామీ ఇచ్చారు. దీనితోబాటు ఎవరి అభిమతం ప్రకారం వారు తమ సంస్కృతిని పెంపొందించుకోడానికి కూడా అవకాశముండాలి. భారతదేశ బలమంతా "భిన్నత్వంలో ఏకత్వం" మీదఆధారపడిఉన్నది అనగా, తమ తమ భాషలను, సంస్కృతిని నేర్చుకోటానికి, అభివృద్ధి పరచుకోటానికి అవకాశాలుండాలి స్వశక్తిపై ఆధారపడి వీటిని అభివృద్ధి చేసుకోటానికి అవకాశాలు లేనిపోట్ల, ప్రభుత్వం తోడ్పడాలి. అంటే అల్పసంఖ్యాక భాష మాట్లాడే పోరులు అధికంగా ఉండి, వారిభౌగోళికపరిస్థితిప్రభుత్వ సహాయాన్ని తప్పనిసరిగావాంఛిస్తే, ఇది లభించాలి. అంటే యీ అల్పసంఖ్యాక వర్గాలకు సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలన్నిటిలోను సమాన అవకాశాలుండాలి ఈ హక్కులను విస్పష్టంగా నిర్దుష్టంగా నిర్వచించాలి వీటిని అవరణలో సమర్థతతో కాపాడాలి

పౌర బాధ్యతలు

ప్రభుత్వంపట్ల వ్యక్తులకుండ వలసిన బాధ్యతలనుకూడా యీ నివేదికలో స్పష్టీకరించారు. ఒక రాష్ట్రంలో నివశించేవ్యక్తి, ఆ రాష్ట్ర ప్రజల ఆశయాలలోను, ఆశలతోను లీనమైపోతేనే తప్ప, లేకపోతే భౌగోళిక హద్దులకు అర్థమేలేదు. ఒక పరాయి భాష మాట్లాడేవ్యక్తి మరో రాష్ట్రంలో ఉన్నప్పుడు, తను నివశిస్తున్న రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోకుండా, తన మాతృభాష మాట్లాడే రాష్ట్రాన్నే దృష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తే, తనునివశిస్తూన్న రాష్ట్రానికి తోడ్పడలేక పోతాడు అలాంటి పరిస్థితుల్లో కానన సంబంధమైన రక్షణలపల్ల అతనికి ప్రయోజనమే లేదు

భారతదేశంలోని అల్పసంఖ్యాక వర్గాలకన్నిటికి ప్రజాసోషలిస్టు పార్టీ మాత్రమే సకల రక్షణలు కల్పించగలదు కనుగ, అధిక-అల్పసంఖ్యాకుల మధ్య సామరస్యాన్ని నెలకొల్పగలదు.

కమిషనర్ అధికారాలు

ఇప్పటి కప్పుడే అల్పసంఖ్యాక వర్గాల హక్కుల రక్షణకై, భాషా అల్పసంఖ్యాక కమిషనర్ ఉన్నారు.

అయితే ఆ కమిషనరు ప్రచురించిన నివేదికల ప్రకారం, ఆయన బాధ్యతలు, హక్కులు పరిమితమైనట్లు తోస్తుంది. అల్పసంఖ్యాక వర్గాల హక్కులకు ఎక్కడైనా భంగం కలిగి, ఆయన దృష్టికి ఆ విషయం వచ్చినప్పుడు, ఉన్నతాధికారులకు ఆయన ఆ విషయాన్ని నివేదిస్తారు అని ఆతీర్మానంలోఅన్నారు కాబట్టి కమిషనరు అధికారాలను పునః పరిశీలన చేయటం అవసరమని ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం పేర్కొన్నది

భాషలు - లిపి

భారతదేశంలోని ప్రతి విద్యార్థి మాధ్యమిక విద్యాదశలో 4 భాషలు నేర్చుకోవాలని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఒకటి మాతృభాష, రెండవది హిందీ, మూడవది ఆంగ్లం, నాల్గవది పొరుగురాష్ట్రం భాష. దీని వల్ల వివిధ భాషలు మాట్లాడేవారి మధ్య సామరస్యం సాధించడానికి వీలవుతుందనీ వీరు అభిప్రాయపడ్డారు. దేశానికంతటికి ఒకే లిపిని తక్షణమే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదన్నారు.

వివిధ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో అసమానత్వం ఉండటంవల్ల రకరకాలుగా మాట్లాడే ధోరణి ఏర్పడింది ఆర్థిక సంపద పంపిణీ సమానంగా లేకపోవటంవల్ల, రాజకీయాలు గుడ్డులాటలవల్ల యీ ధోరణి ఏర్పడిందన్నారు.

కేంద్రప్రభుత్వము, ప్రజాశాస్త్రీయ సంఘము, జాతీయాభివృద్ధి మండలి మొదలైన వాటివల్ల ప్రాంతీయ వివాదాలు కొంతవరకు తేలికయినవన్నారు.

ఒకప్రాంతం అభివృద్ధికి, మరో ప్రాంతంవారి అభిప్రాయాన్ని కూడా సేకరించవలసిన అవసరం ఉన్నందువల్ల, ఇతరుల అభిప్రాయాన్ని గురించి ఆలోచించేందుకు అవకాశం కలిగింది

ఉద్యోగాల కేటాయింపు

ఐ యం యస్, ఐ. ఇ యస్ ఉద్యోగాలలో ప్రధాన పదవులలో మూడోవంతుమందిని ఇతర రాష్ట్రాల నుంచి నిర్ణయించాలనీ, వివిధ అఖిల భారత ఉద్యోగ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సూచించింది కాని యీ సూచనను వివిధ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి చిత్ర మేమిటంటే, హైకోర్టు న్యాయమూర్తులు కూడా దీనికి ఆటంకాలు కల్పించడం అని అనివేదికలో అన్నారు.

ఈ నివేదిక ప్రారంభంలో, కాంగ్రెసు ప్రభుత్వాల వ్యవహారాలను ప్రస్తావించి, స్వాతంత్ర్యం రాకమునుపే రాష్ట్రాలను భాషా ప్రాతిపదికపై పునర్నిర్మాణం చేయాలన్నారనీ, కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యీ విషయంలో ప్రజల ఒత్తిడివల్ల ప్రభుత్వంలో, కదలిక వచ్చిందనీ, దీనిలో వున్న ప్రధాన శక్తులను ప్రభుత్వం గుర్తించలేదని విమర్శించారు.

కుల మత వర్గవిచక్షణకు అధికార వైఖరి వ్యతిరేకంగా ఉన్నా, ఆచరణలో మాత్రం యీ ధోరణి కావ సాగుతున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

బారత పాకిస్థాన్ కాలవనీటి ఒప్పందం

అధ్యక్షుల సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 30

భారత పాకిస్థానేల మధ్య జరిగిన కాలవనీటి ఒప్పందంపై సంతకాలు జరిగాయని నేడిక్కడ తెలియవచ్చింది.

ఆ ఒప్పందంపై పాకిస్థాన్ అధ్యక్షులు శ్రీ అయూబ్ ఖాన్ మంగళవారంనాడు భారత రాష్ట్రపతి బుధవారంనాడు సంతకాలు చేశారని తెలుస్తోంది.

ఉభయ దేశాలు ఆ పత్రాలను మార్చుకోడానికి త్వరలోనే న్యూఢిల్లీలో సమావేశ మౌతారు.

నిజాంపట్నంలో ఉన్నత పాఠశాల ఆరోగ్య కేంద్రం

మంత్రి శ్రీ పి. రంగారెడ్డిచే శంకుస్థాపన

నిడుబ్రోలు, డిసెంబరు 29

ఆంధ్రప్రదేశ్ ప్రజాశాస్త్రీయ శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇక్కడకు 15 మైళ్ళ దూరంలో వున్న నిజాంపట్నం గ్రామంలో గత మంగళవారం ఉన్నత పాఠశాలా భవనానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో శ్రీ మంతెన వెంకటాజాగారు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

మంత్రిగారికి పంచాయితీ, శ్రీ వాణీనికేతనం, విద్యార్థి బృందముల తరపున స్వాగత, వినతి పత్రాలు సమర్పించారు నిజాంపట్నం తూర్పు వర్ర భూమిని భూమిలేని పేదలకు పంచుటకు తగు చర్య తీసుకోబడుతుందని మంత్రి సభలో తెలియజేశారు (స్వ.వి)

అమ్మకము

మీ స్థిరాస్తులను ముళ్ళ తీగలతో కంచె వేసుకొని భద్రపరచుకొనండి వివరాలకు వ్రాయండి

South India Wire Industries
1/11C Errabalu Chetty Street,
Madras-1

గ్రామ సౌభాగ్యసాధనకు శ్రమదానం, ధనదానం

చర్లగుడి పాడుసమితి ప్రారంభోత్సవంలో నాయకుల ప్రబోధం

గురజాల తాలూకా-చర్లగుడిపాడు గ్రామంలో "గురజాల-పూర్వవికాస కేంద్రానికి" గత 17 వతేది ప్రారంభోత్సవము జరిగింది,

మధ్యాహ్నము 2 గంటలకు శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి, (ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు (జిల్లా పరిషత్ అధ్యక్షులు) శ్రీ తిలక్కమారెడ్డి (జాయింటు కలెక్టరు) గారలను పూరగింపుగాతీసుకొచ్చారు శ్రీ కపిలవాయి కాశీరామారావు జాతీయజండా ఎగుర వేశారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బొడ్డు లక్ష్మీనారాయణ స్వాగతముచెప్పి పువ్వు మాలాంకృతులను చేశారు.

శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి బ్లాకు వలన ప్రజలకు కలుగు ప్రయోజనాలను వివరించారు. ప్రతి గ్రామం ముందంజవేసి పంచాయతీలతోసహకరించి పనులు చేసుకోవాలని కోరారు శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవజాతి అభివృద్ధి చెందుతున్నదనియు దానికి తగినట్లు అధిక ఆహారోత్పత్తికి తగిన కృషి జరపాలనీ ప్రతివారు కష్టపడి పనిచేయాలనీ, చెప్పారు. ప్రజలంతా శ్రమదాన సహాయం రూపేణ ధన సహాయ రూపేణ పంచాయతీలతో సహకరించి ప్రజాసౌకర్యములు ఏర్పరచుకుని గ్రామ సౌభాగ్యమునకు తోడ్పడాలని కోరారు

బ్లాక్ ప్రారంభోత్సవ చిహ్నంగా శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి జ్యోతి వెలిగించారు

అదిలో పంచాయితీ అధ్యక్షులు స్వాగతంచెబుతూ మాచ్‌కండ్ విద్యుచ్ఛక్తి గురజాలనుండి చర్లగుడిపాడు వరకు సరఫరా చేయాలని కోరారు.

కర్నూలు మురికి పేటలు

బాగుచేయడానికి పథకం

కర్నూలు, డిసెంబరు 30

కర్నూలు నగరానికి మురుగు పేటల నిర్మూలన పథకం తయారవుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ జి నారాయణ్ చెట్టి ఇవాళ పత్రికా విలేకరులతో అన్నారు

చాలా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలలో సుమారు 5 వేలమంది ప్రజలు పూరిపాకలలో నివసిస్తున్నారని వారన్నారు. నగరంలోని 18 మురికిపేటలకు ఇండ్లుకట్టుకోడానికి మూడింటికి మాత్రమే పురపాలక సంఘం అనుమతిచ్చింది. మురికిపేటల నిర్మూలన పథకం యీ ప్రాంతాల అభివృద్ధికై కృషి చేస్తుందనీ కలెక్టరు చెప్పారు. ఈ ప్రాంతాలను క్రమేణ సాధారణ ధరకు ప్రజలకు అమ్మకం చేస్తారు. ఇప్పుడు ఆ ప్రాంతాలలో వున్నవారైనా వాటిని కొనుగోలు చేయవచ్చు.

ట్రాంబేలో మరో ఎరువుల ఫ్యాక్టరీ

అమెరికా అభివృద్ధి ఋణాల నిధినుండి 30 మిలియన్ డాలర్ల అప్పు

వాషింగ్టన్, డిసెంబరు 30

బొంబాయిదగ్గర రసాయనిక ఎరువుల కర్మాగారం నెలకొల్పడానికి అవసరమైన విదేశీద్రవ్యం 30 మిలియన్‌డాలర్లను ఒక భారతీయసంస్థకు అప్పుగాయిచ్చే ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు అభివృద్ధి ఋణాల నిధి నిన్న యిక్కడ ప్రకటించింది

భారత ప్రభుత్వం నెలకొల్పిన "హిందుస్థాన్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్" సంస్థకు ఆ అప్పు లభించింది ఆ ధనం మొత్తాన్ని అమెరికాలోనే, యంత్ర సామగ్రిని కొనడానికి వినియోగిస్తారు దీన్ని ట్రాంబేలో నెలకొల్పుతారు

దేశంలో మరికొన్ని ఎరువుల కర్మాగారాలను నెలకొల్పడానికి ప్రయివేటురంగం సహాయాన్ని అంగీకరిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది ఇందుకోసం ఇప్పటికి 5 స్థలాలు నిర్దేశించినట్లు మరికొన్ని స్థలాల పరిశీలన జరుగుతోంది వీటి నిర్మాణం కోసం కొన్ని అమెరికా సంస్థలు కొన్ని సూచనలను చేశాయి

"హాలీ" స్మారక ఉత్సవాలు

హైదరాబాదు, డిసెంబరు 30

ప్రఖ్యాత ఉర్దూకవి మౌలానాహాలీ సంస్మరణార్థం డిసెంబరు, 31 నుండి జనవరి 2 వరకూ బజమె అదబ్, ఉర్దూ కళాశాల ఆధ్వర్యాన హిమాయత్ నగర్‌లోని ఉర్దూ హాలులో ఉత్సవాలు జరుగుతాయి

డిసెంబరు 31 న సాయంత్రం 5 గంటలకు ప్రారంభ సభకు శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్

కాంగ్రెసు సభలలో సేవాదళ్ సమావేశం

ప్రధాని నెహ్రూ పర్యవేక్షణ

సర్దార్‌నగర్, డిసెంబరు 31

జనవరి 3వ తేది ఉదయం ప్రధాని నెహ్రూ ఇచట జరిగే అఖిల భారత సేవా దళ సమావేశాన్ని పరిశీలిస్తారు ఈ సభకు ముఖ్యం సంచాలక్ డాక్టర్ ఎస్ ఎస్ హారికర్ అధ్యక్షత వహిస్తాడు ఈ సభలో సేవా దళ ధర్మాలు లక్ష్యాలు, నూతన సంవత్సర కార్యక్రమం ప్రకటిస్తారు

డిసెంబరు 23 న ఇక్కడికి చేరిన సేవాదళ సభ్యులు స్థానిక సాంఘిక సంక్షేమ కార్యాలలో పాల్గొని శ్రమదానం చేస్తున్నారు రేపటికి రెండు ఫర్లాంగుల రోడ్డు ఒకటి పూర్తవుతుంది ఇది "తారా మియా" గ్రామాన్ని పెద్దరహదారితో కలుపుతుంది

కాంగ్రెసు సభలలో సేవకుగాను 2500 మంది సేవాదళ సభ్యులు వచ్చారు మొదటి సారిగా ఈ సభ్యులలో కొందరు విదేశీ యువకులు పుండడం గమనించ దగిన విశేషం

మెక్సికో అల్లర్లలో 7 గురి మరణం

మెక్సికోనగరం, డిసెంబరు 31

మెక్సికో రాజధాని చిల్పాన్‌సింగోలో 1,000 మంది ప్రదర్శకులకు, సైనికులకు జరిగిన సంఘర్షణలో కనీసం 6 గురు పౌరులయినా మరణించి ఉంటారని, ఒక సైనికుడు కూడా మరణించాడని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది

15 మంది మరణించినట్లు అనధికార వర్గాలలో అన్నారు

గవర్నరు రావుల్ కాబెల్లెరో అబ్జర్వేకు వ్యతిరేకంగా విద్యార్థులు పోస్టర్లు వేయడంతో అల్లర్లు ప్రారంభమైనవి

సహకార వ్యవసాయం రాజకీయ అతీతమైన జాతీయసమస్య

—:(o):—

ముక్కచెక్కలైన భూవసతిని, బక్క రైతులను సమీకరించి అధికోత్పత్తిని సాధించడమే దానిలక్ష్యం

—(o)—

అయితే స్వార్థపరులెవరూ ఈ సంఘాలలో చేరకుండా జాగ్రత్తపడాలని శ్రీ శ్రీమన్‌నారాయణ్ హెచ్చరిక

"సహకార వ్యవసాయ సమస్య రాజకీయాల రచ్చకెక్కడం దురదృష్టకరం నాదృష్టిలో ఇది రాజకీయ పక్షాలకు, నాయకుల అభిమాన దురభిమానాలకు అతీతమైన సమస్య దేశంలో నూటికి 70 వంతుల సేద్యపుభూమి రైతు ప్రయోజనానికి అనువుకాకుండా - ఐదెకరాలకు తక్కువ వుండే శకలాలుగా అయిపోయింది. ఇలాంటి శకలాలను పెద్ద భూఖండంగా మార్చి, ఆ చిన్నరైతుల పశువులను, ఇతర వనరులనుసమష్టిగాచేసి-అధికోత్పత్తిని సాధించడం జాతీయ సమస్య ఇదే సహకార వ్యవసాయోద్దేశం। అని ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ ఈవేళ ఇక్కడ ఉద్ఘాటించారు

ఇచటి రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్రంలో 15 రోజుల నుంచి జరిగిన సహకార వ్యవసాయ గోష్ఠిని ముగిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ ఈ విధంగా ప్రసంగించారు.

"దేశంలో సహకార వ్యవసాయాన్ని వ్యాపింపజేయడం ప్రభుత్వం విధానమనేగాక, ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలి. రైతులు స్వచ్ఛందంగా సహకార వ్యవసాయ సంఘాలలో చేరాలంటే ఇప్పుడు అమలు జరుగుతున్న నమూనా పథకాలను జయప్రదం చెయ్యాలి. నమూనా పథకాలలో ఏ ఒక్కటి విశేష విజయం పొందినా, దాని ఫలితాలను, అధికోత్పత్తిని రైతులకు లభించిన అధిక రాబడిని దేశానికంతటికి ఆదర్శప్రాయంగా చూపి, రైతులనందరినీ ఆకర్షించవచ్చు" నని శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

ఆయన సహకార వ్యవసాయ శాఖాధికారులు, పైవిషయాన్ని గుర్తించి, నమూనా పథకాలను జయప్రదం చేయవలసిన గురుతర బాధ్యతను నిర్వర్తించాలని హెచ్చరించారు. ఈ పథకాలు విఫలమైతే మొత్తం సహకార వ్యవసాయోద్యమానికే దెబ్బ తగులుతుందని మరొకసారి గుర్తు చేశారు అయితే ఏ విషయంలోను ఉన్నత ప్రమాణాలను మరచిపోరాదని అధికారులను కోరారు.

శ్రీ శ్రీమన్నారాయణ్ తమ ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికా కాలంలో 320 నమూనా పథకాలను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వాలు తగు నూతన పథకాలను ప్రతిపాదిస్తే ఇంకా అదనంగా గూడా పథకాలను ఆమోదిస్తుందని చెప్పారు.

ప్రతి రాష్ట్రం కొన్ని నిర్దేశ పథకాలను అమలు జరపాలనే తాపత్రయంతో హడావుడిగా సహకార వ్యవసాయ సంఘాలు స్థాపించరాదని, అనువైన చోట్ల రైతుల సహకారం పూర్తిగా లభించేటట్లు, వనరులు చూచి మరీ ఇలాంటివి ప్రారంభించాలని శ్రీ శ్రీమన్నారాయణ్ కోరారు.

గ్రామ దాన భూదాన క్షేత్రాలతో యీ సహకార వ్యవసాయ పథకాలను ప్రారంభించడం మంచిదని కూడా ఆయన సూచించారు.

విదేశీ సైన్యాలకు కాంగ్లీ హెచ్చరిక

ఆఫ్రేషియా దేశాల సహాయాన్ని కోరతానని బెదిరింపు

మాస్కో, డిసెంబరు 31

దక్షిణ వియత్నాం, తాయిలాండ్ సైన్యాలు ఉపసంహరించుకోకపోతే, విదేశీ సైన్యాలతో పోరాడెందుకు, ఆఫ్రేషియా దేశాల సహాయాన్ని అభ్యర్థించవలసి వస్తుందని లావోస్‌లోని తిరుగుబాటు నాయకుడు, విమాన గాలిగుమ్మట దళాల కెప్టెన్ కాంగ్లీ తన సైన్యాలతో చెప్పినట్లు హానోయ్ నుంచి వచ్చిన టాస్‌వార్తా సంస్థ తెలుపుతున్నది.

అమెరికా, తాయిలాండ్, దక్షిణ వియత్నాంల దురాక్రమణకు, అనవసర జోక్యానికి కాంగ్లీ తీవ్రంగా అధిక్షేపణ తెలియచేసినట్లు టాస్ ప్రకటించింది.

విదేశీటియేస్ సమావేశంలో, అమెరికా ఫిలిప్పైన్ల అధిపత్యంలో, తాయిలాండ్, దక్షిణ వియత్నాం దళాలు సైనిక చర్యలు సాగిస్తున్నట్లు తన వద్ద ఆధారాలున్నవని కాంగ్లీ అన్నారు. ఈ సైన్యాలు తమ యూనిఫారాలు మార్చుకొని, పలంటిర్ల మాదిరిగా లావోస్‌కు పచ్చారని ఆయనన్నారు.

అమెరికా, తాయిలాండ్, దక్షిణ వియత్నాం సైన్యాలు ఉపసంహరించుకోకపోతే, దానివల్ల ఏర్పడే పరిణామాల కన్నిటికి వారే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

వ్యాపార సరళి

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

(ఫోన్ : 4255)

100 కిలోగ్రాముల మూటలలో

శనివారం 31-12-1960

వన్నబియ్యం	68-00	73-00
వన్నబియ్యం కొ॥	52-00	55-00
ముతక బి॥	49-50	49-00
19 నెంబరు బి॥	52-00	54-00
24 నెం. బి॥	66-00	67-00
యస్.కె.కె. బి॥	62-50	65-00
కుసుమ బి॥	59-00	59-50
డి. బి॥	60-00	61-00
కె. 12 బి॥	58-00	59-00
తెల్ల జొన్నలు	41-00	46-00
దట్టి జొన్నలు	34-75	36-00
పచ్చ జొ॥	34-00	35-00
పసుపు	95 00	108-00
కందులు	44-50	47-00
ఎర్ర కందులు	35 00	39-00
పెసలు	47-25	51-50
మినుములు	47-00	49 00
పెసరగలు	49-00	51-50
బెల్లం	34-00	44-00
మిర్చి	100-00	170-00
చింతపండు	45-00	95-00
ఉలిగడ్డ	19-00	27-00
గోధుమ	62-50	67-00
ఎర్ర గోధుమలు	46-00	48-00
మక్కా గో॥	68-00	—
కుసుమలు	61-00	64-00
నువ్వులు	125-00	145 00
ఆముదాలు	64-00	68-00
పత్తిగింజలు	37-00	38-00
నూనె 10 కి.గ్రా	19-12	
పెద్ద కందిపప్పు	64-00	71-00
చిన్నకందిపప్పు	53-00	58-00
మినప పప్పు	62-00	65-50
పెసరపప్పు	60-00	62-50
సెనగ పప్పు	56-00	57-00
శిరిశెనగ పప్పు	43-00	45-00
లంకపప్పు	37-00	39-00
ధనియాలు	75-00	85-00
ఇలాతికాయ	65-00	68-00

దెబ్బడ భూమయ్య నారాయణ

(ఫోన్ : 5260)

వెండి బంగారం నగలవర్తకులు

సిద్దంబర్ బజార్

తేజావు బంగారం	133-50
కిసాన్ మార్కు బిళ్ళ	133-75
వెండి పింద తులాలకు	227-50
,, తు 1 కి	2-31
పవరను	90-00

బొంబాయి మార్కెట్టు

ముగింపు ధరలు

బొంబాయి, డిసెంబరు 31

వెండి రెడి	195-10
వాయిదా	196-10
బంగారం రెడి	114-05
వాయిదా	115-05
నవత్తు	90-00

ప్రతి రెడి (క్వింటల్‌ధర)

బెంగాల్ దేశీ రు.	188-00- 210-00
ఊత్రా	191-00 208-70
దాల్లరా	219-00 231-70
జరిల్లా	231-00 272-90
విజయాబ్రోత	245-00 301-00

విదేశీ

కార్పాక్	1820-00 2075-00
అమెరికా	1220-00 1280-00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1260-00 1270-00

నూనెగింజలు; (వాయిదా)

ఆముదాలు (మే)	175-25
వేరుసెనగ (ఫిబ్రవరి)	217-50
ప్రతి గింజ (ఫిబ్రవరి)	94-75
అవిశె (మే)	95-81

జాతీయ క్రీడల ఫలితాలు

తిరువేంద్రం, డిసెంబరు 31

ఇక్కడ జరిగిన అంతరాష్ట్రీయ క్రీడల పోటీల తుది ఫలితాలు నేడు ప్రకటించారు: దిగువ వరుసగా ఒకటి,రెండు, మూడుస్థానాలలో గెలిచిన వారిపేరును యిస్తున్నాము 110 మీటర్ల హర్డిల్స్ (బాలురు) ఎస్ కె అవర్కేర్ (మహారాష్ట్ర) హర్నాసింగ్ (పంజాబు) ఫిరోజ్ పూనావాలా (మహారాష్ట్ర), 1500 మీటర్లు పరుగు (బాలురు) యోగీంద్రసింగ్ (మధ్యప్రదేశ్), హర్నాసింగ్ (పంజాబు), థొరాట్ (మహారాష్ట్ర), హామర్‌త్రో (బాలురు) హర్నాసింగ్ (పంజాబు) దేవేన్‌సింగ్ (పంజాబు), నివమావసింగ్ (మణిపూర్), 80 మీటర్ల హర్డిల్స్ (బాలికలు) జైస్సిస్పింక్ (కేరళ), సందేష్ సోర్డ్ (ఢిల్లీ), తిలమ్మా మాత్యూస్ (కేరళ)

గుంటూరు క్రికెట్‌కు వర్షం ఆటంకం

గుంటూరు, డిసెంబరు 31

వర్షం పడినందువల్ల ఈ వేళ ఇక్కడ ప్రారంభం కావలసిన రంజీ ట్రాఫీక్రికెట్ ఆట జరగలేదు మధ్యాహ్నంనుంచి ఎండ కాస్తున్నది. క్రీడాస్థలి ఎండిపోతే సాయంకాలం 3 గంటలనుంచి ఆట ప్రారంభ మవుతుందని తెలుస్తున్నది.

ఈ పోటీలు ఆంధ్ర, మద్రాసు జట్టులమధ్య జరుగ వలసివుంది

భారత్ 2 వికెట్లకు 83 పరుగులు

కలకత్తా, డిసెంబరు 31

నేటి సాయంత్రం ఆట ముగియు వరికి భారత జట్టు రెండు వికెట్లు నష్టానికి 83 పరుగులు చేసింది. జయసింహ 28 పరుగులుచేసి యింకా ఆడుతున్నారు.

అంతకుముందు పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్స్ 301 పరుగులకు అంతా ఔట్ అవటంతో ముగిసినవి

నూనె గింజలు (రెడి)	
వేరుసెనగ (నిజాం)	43-50
,, పెదవి	45-00
కోర మాండల్	47-00
అవిశె (పెదవి)	38-50
(చిన్నవి)	37-25
ఆముదాలు (మద్రాసు)	34-50
(పెదవి)	33-50
వేరుశనగ నూనె,, (రెడి)	19-25
వేరుసెనగనూనె (డిశంబరు)	19-25
(జనవరి)	19-25
(ఫిబ్రవరి)	19-50
అవిసినూనె (రెడి)	18-15
ఆముదం మొదటి పట్టు	15-45
రెండవ రకం	15-05
కొబ్బరి నూనె	26-65
కర్పూరం (రెడి)	20-00
లవంగాలు (,,)	242-00
మిరియాలు (,,)	205-00
పాదరసం (,,)	2425-00
ఖనిజాలు (రెడి)	
రాగి (తుక్కు)	198-00
సీసం	68-50
తుత్తునాగం	165-00
తగరం	114-50
(డిసెంబరు)	—
జనవరి	—
అర్జనిల్స్ (రెడి)	
150 డి ఇటలీ	13-50
120 ,,	13-28
150 డి జపాను	13-48
120 ,,	13-23

హైదరాబాదు, డిసెంబరు 31

జనవరి 2, ఉదయం 8-30 గం॥ లకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాధాకృష్ణ హోటల్, బాల నివాస్ మొదలగు హోటల్ సహాయ సంస్థ వారు నిర్వహిస్తున్న కేంద్రాలను సందర్శిస్తారు

డిసెంబరు 31, జనవరి 1, 13, 14, 15 తేదీలలో 10-30 గంటలకు ప్రత్యేక ఉదయం ఆటలు

బాలరాజు

అంజలి, నాగేశ్వరరావు, శివరావు, ఎస్ వరలక్ష్మి

ప్యారడైజ్ సికిందరాబాద్

సూతన సంవత్సరం సందర్భంగా అందరకు మాశుభాభినందనలు

ఈగిల్ ఫిల్మ్స్‌వారి

సింగపూర్

తారాగణం షమ్మీకపూర్, ఎస్వీని, మేరీయామెనాడో, కె ఎస్. సింగ్ హెలెన్, ఆగా

దర్శకత్వం శక్తిసామంత్ సంగీతం శంకర్ జైకిషన్

8 వ సంయుక్తవారం నడుస్తోంది

రాయల్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

ఆటల సమయాలు 3-30, 6-30, 9 30

"సింగపూర్ ఉచిత ప్రయాణంపోటీ" కూపన్లను థియేటరువద్ద పొందండి

-,మహేశ్వరి పిక్చర్స్ విడుదల -

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

నేడేచూడండి! నేడేచూడండి!!

నిగారిస్తాన్ సమర్పించు

ఢిల్లీ జంక్షన్

అజిత్ షకీలా, ప్రాణ్, నిశి, చూరుతి మనోరమ, తివారి. మురాద్

దర్శకత్వం మహమద్‌హుస్సేన్

సంగీతం కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

లిబర్టీ బషీర్‌బాగ్ ప్రకాశ్ మంగల్‌హాట్

ఆటల సమయాలు 3-30, 6-30, 9-30

మీ సీటును ముందుగా రిజర్వు చేసుకోండి

-: శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్ -

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

9 వ దిగ్విజయ సంయుక్త వారం!

రాహత్ - ముషీరాబాద్ చిత్ర - సికిందరాబాద్

విరల్ ప్రొడక్షన్స్ వారి

కనకదుర్గ

(పూజామహిమ)

కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.

ఆటల సమయాలు 2-30, 6-00, 9-30

రాహత్‌లో నేటి నుంచి కొత్త రేట్లు:

రు. 2-25, 1-50, 1-20, 1-00, 0-70, 0-40.

తీరందాజ్ తర్వాత చిత్రం ప్రభాత్

కరీంనగర్ — పూర్ణా రిలీజ్ — నిజామాబాద్

ప్రేక్షక లోకానికి, మిత్రులకు ఇవే మా నూతన సంవత్సర శుభాకాంక్షలు!

అడవేషం వేసుకున్న ఒక అబ్బాయితో ప్రణయ కలాపాలు సాగించే ఇద్దరు వృద్ధులు మీకు కడుపుబ్బ నవ్వుపుట్టిస్తారు . నేడేచూడండి....

సంగీతవారి

మామకు తగ్గ అల్లుడు

సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ, పద్మవల్లి, రమణాచలం, పి. ఎస్. ఆర్, బాలకృష్ణ, సరోజ.

సంగీతం ఎమ్. ఎస్. ప్రకాశ్ దర్శకత్వం వేదాంతం రాఘవయ్య

సాగర్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్ లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు 3-00, 6-15, 9-30

—విజయరిలీజ్—

సూతన సంవత్సర సందర్భంగా మా అభినందనలు!

4 వ దిగ్విజయ సంయుక్తవారం!

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి

* మాబాబు *

నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, కన్నాంబ, ఎమ్ ఎస్. రాజం, ఎమ్. సరోజ, కుటుంబరావు, హనీఫరాణి, లైలా లతీఫ్, రాగిణి.

ప్రభాత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ రామా వరంగల్

నేడు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

—శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్—

ది కర్ణాటక ఫిల్మ్స్ లిమిటెడ్, సికిందరాబాద్

సూతన సంవత్సర శుభాకాంక్షలను

మా పోషకులకు, శ్రేయోభిలాషులకు అందజేస్తూ

త్వరలో మేము సమర్పించనున్న సాంఘిక చిత్రాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నాము

ఎ. వి. ఎమ్. వారి

* బిందియా *

(హిందీ)

తేదీకై నిరీక్షించండి:

ప్రభాత్ హైదరాబాద్. అలంకార్ సికిందరాబాద్.

AVM PRODUCTIONS

ఎవరు గొప్ప!

మానవుడా లేక దేవతలా?

మునాస్ మూవిటోన్ వారి

శేషసుందరి

త్వరలో విడుదల!

పూర్ణా రిలీజ్



అభిమానులకు ప్రేక్షకులకు మా నూతన సంవత్సర శుభాకాంక్షలు!

జీవిత సముద్రపు ఆటుపోటులే వెలుగునీడల దాగుడుమూతలు.... నిత్యజీవితంలోని వెలుగునీడలను నిరుపమానంగా నిరూపించే అన్నపూర్ణావారి అత్యుత్తమ చిత్రం ....

వెలుగు నీడలు

సావిత్రి, నాగేశ్వరరావు, జగ్గయ్య, రంగారావు, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, రాజసులోచన

నిర్మాత డి. మధుసూదనరావు దర్శకత్వం ఆదుర్తి సంగీతం పెండ్యాల

త్వరలో

దీపక్ హైదరాబాదు ప్యారడైజ్ సికిందరాబాదు శ్రీనివాస్ వరంగల్

--- నవయుగ

Printed by K. R. Pattabhiram, B. A., at the "Deccan Chronicle" Press 36 Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal L.M.P. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.